విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

VISALAANDHRA Phone No 75301 **** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన

కలంకారీ వస్త్రములు

విజయవాడ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో నెం 130 స్టాలుకు దయచేయండి.

కలంకారీ బెడ్‌షీట్లు, చీరలు, లుంగీలు. టేబుల్ కవర్లు. లెనిన్ బొమ్మలు. ప్రాచీన డిజైన్లు, నవీనమైన డిజైన్సులో స్టాకు వచ్చినది.

మచిలీపట్నం వెజిటబుల్ కలంకారీ ఆర్ట్సు
ప్రొడక్షన్ సెంటర్, పోలవరం కృష్ణాజిల్లా.

7e3591

సంపుటి 26 సంచిక 309 | విజయవాడ 6—3—1977 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

ఇదీలోకం

మోహన్



"చూడు భిక్షాలూ! మనవాడు పైపైకి పోవాల్సినవాడుగనకా."
"ఓటిస్తేమరికందిక దిగిరాడండీ!"

ముఖ్యమంత్రులకు సాయపడేందుకే రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం

ప్రత్యర్థుల విమర్శలకు హైదరాబాద్ పత్రికా గోష్టిలో ప్రధాని జవాబు

హైదరాబాద్, మార్చి 5

సమస్యలు ఇబ్బందులు వచ్చినపుడు అవసరమైన సందర్భాలలో ముఖ్యమంత్రులకు సలహాలిచ్చి సాయపడేందుకు మాత్రమే రాష్ట్రాల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నట్లు, ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ చెప్పారు.

ముఖ్యమంత్రులను "త్రపాపీలుగా" చూస్తున్నారన్న విమర్శను ఖండించారు.

రాష్ట్రంలో ఎన్నికల పర్యటన ముగింపు తర్వాత ఆమె రాజ్‌భవన్‌లో విలేకరులతో మాట్లాడారు.

"ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పెద్ద నాయకులు కొందరు గతంలో ముఖ్యమంత్రులుగా ఉన్నారు. ఏమాత్రం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రవర్తించారో తెలియదా?" అని అన్నారు.

కర్నాటక పర్యటనకు బయల్దేరేముందు ఆమె ఈ పత్రికా గోష్టిలో పాల్గొన్నారు.

కాంగ్రెసు దేశానికి పటిష్టమైన పునాది వేసిందనీ బలహీన వర్గాలకు సాయం అందుతున్నందువల్ల తమ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని కొందరు భావించవచ్చు కానీ ఏ ఒక్కరి ప్రత్యేక హక్కులనూ మేం కాపాడటం లేదు. దేశ ప్రగతి కాంగ్రెసుకు ముఖ్యం" అన్నారు.

జోస్యం చెప్పబోను

ఎన్నికలలో కాంగ్రెసు అవకాశాలను గురించి ప్రశ్నించగా "ఎన్నికల గురించి జోస్యం చెప్పబోను. ముందు లెక్కలు కట్టుకుని తర్వాత పొరపాటు అయిందనే వారుండవచ్చు" అన్నారు.

రాష్ట్రంలో నిన్న తాను వెళ్ళిన ప్రతిచోటా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావడంపట్ల ఆమె ఆనందం వెలిబుచ్చారు. ముఖ్యంగా గన్నవరంనుండి గుంటూరు వరకు 45 కిలోమీటరు పొడుగునా ప్రజలు బారులుతీరి నిలిచిన తీరును ఆమె పేర్కొన్నారు.

ముఖ్యమంత్రులను "త్రపాపీ"ల మాదిరిగా చూస్తున్నారన్న మాజీ ముఖ్యమంత్రి విమర్శను విలేకరులు ప్రస్తావించగా ప్రక్కనేవున్న శ్రీవెంగళరావువంకచూపుతూ యిది ముఖ్యమంత్రులకూ రాష్ట్రాలకూ అవమానమన్నారు. "పెద్దలు చెప్పేదేమోగానీ వారు మరింత ప్రజాతంత్రవాదులూ, దయామయులా?" అని ప్రశ్నించారు.

బ్రిటన్‌వంటి దేశాలలో మంత్రివర్గాల సభ్యులను గురించి చాలా చదివానన్నారు. "మేం జోక్యమనేది ఎప్పుడన్నా చేసుంటే అది ముఖ్యమంత్రికి ఇబ్బందులు వచ్చినపుడూ అది కూడా ఆయనకు సలహా ఇచ్చి సాయపడేందుకే"నన్నారు.

కనిపించే దానికంటె బలంగలదాన్ని

"నేను కనిపించే దానికంటె బలమైన దాన్ని" అని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

"మీరు బలంగా కనిపిస్తున్నారు" అనిఒక విలేకరి అన్నపుడు ఆమెపై సమాధానమిచ్చారు. ఎన్నికల ప్రచార ప్రయాసను తట్టుకోగలిగారా? అని ప్రశ్నించగా "కాంగ్రెసుకు నేను క్రమశిక్షణాయుతమైన సైనికురాలివంటి దాన్ని. దేశమంతటా పర్యటించాలని ఎ ఐ సి సి నాకిచ్చిన కార్యక్రమం ప్రతి చోటికీ తీసుకు వెళ్తున్నా" అన్నారు.

గుల్బర్గా సభలో

గుల్బర్గా మార్చి 5

దేశంలో దారిద్ర్యం నిరుద్యోగం వంటి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు బలమైన సుస్థిరమైన కేంద్రం అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు.

భారత్ ఒక బలమైన దేశంగా రూపొందడాన్ని వ్యతిరేకించే శక్తులు దేశంలోనూ, దేశం వెలుపల యింకా చురుకుగా పని చేస్తున్నాయని యిక్కడ ఒక కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ హెచ్చరించారు.

గత ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసును గెలిపించినందువల్లనే దేశ ఆర్థిక స్థిరత్వానికి పునాదులు వేయడం సాధ్యపడిందన్నారు.

పార్లమెంటరీ విధానాలు కార్యక్రమాలపట్ల విశ్వాసమున్న వ్యక్తులను నూతన లోక్‌సభకు ఎన్నుకోవడం అవసరమని ఆమె అన్నారు.

కర్నాటకలో రెండు రోజుల పర్యటనకై హైదరాబాద్ నుండి నేటి ఉదయం హెలికాప్టర్‌లో వచ్చినపుడు పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం చెప్పారు.

"తమకు తమ పిల్లలకు ఎలాంటిసమాజం కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలి. మన భవిష్యత్ తరాల వారికి ఎలాంటి తరహా సమాజాన్ని నిర్మించాలన్నదే ప్రస్తుతం మనముందున్న సవాలు యిటీవలి సంవత్సరాలలో మనం తీసుకున్న చర్యలు దేశం పారిశ్రామికవంతం కావడానికి ఉత్పత్తి పెరగటానికి ఉపాధి అవకాశాలు పెరగడానికి తోడ్పడ్డాయి" అని ఆమె చెప్పారు.

దేశంలో బలమైన ప్రజాస్వామిక పునాది కోసమే కాంగ్రెస్ మొదటినుండి కృషి చేస్తోంది. దేశంలో ప్రజాస్వామ్యం లేదనడం నిరాధారం, ప్రజాస్వామ్యం లేనట్లయితే ప్రస్తుతం ఎన్నికలు జరిగేవి కావు అని ఆమె అన్నారు.

హైదరాబాద్‌నుండి రాగానే యిక్కడకు రెండు కి.మీ. దూరంలోని జగత్ సర్కిల్‌కు వెళ్ళి డాక్టర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శ్రీమతి గాంధీ ఆవిష్కరించారు.

ఇడిక్కిలో స్టీఫెన్‌కు గట్టిపోటీ

కేరళ కాంగ్రెస్ గ్రూపులపై ఆధారపడిన ఫలితం

ఇడిక్కి (కేరళ), మార్చి 5

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ సి ఎం స్టీఫెన్ పోటీచేస్తున్న ఇడిక్కి నియోజకవర్గంలో ప్రచారం పోటాపోటీగా ఉంది.

1971 లో మువ్వాట్టుపూజనుండి పోటీ చేసిన స్టీఫెన్ ప్రస్తుతం ఇడిక్కికి మారారు రంగంలో దిగుతున్నారు ఆయన ప్రధాన ప్రత్యర్థి కేరళ కాంగ్రెసు అభ్యర్థి ప్రొఫెసర్ ఎం ఎం జోసెఫ్ [పిళ్ళయ్ గ్రూప్] ఇద్దరూ రద్దయిన లోక్‌సభ సభ్యులే

కేరళ కాంగ్రెసు రెండు గ్రూపుల్లో ఏది బలీయంగా ముందుకొస్తుందన్న విషయంపై ఫలితం ఆధారపడి ఉంది

స్టీఫెన్‌కు అధికార కేరళ కాంగ్రెసు తోడ్పాటుంది ఇడిక్కిలోని ఐదు శాసనసభ నియోజకవర్గాలకూ అధికార కేరళ కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు ఇడిక్కి పార్లమెంటరీ స్థానంలో మిగతా రెండు శాసనసభ నియోజక వర్గాలను కమ్యూనిస్టు, కాంగ్రెస్ అభ్యర్థులకు ఐక్య సంఘటన కేటాయించింది.

ఇక్కడి మూడు అసెంబ్లీ స్థానాల్లో పిళ్ళై గ్రూప్ కేరళ కాంగ్రెస్‌నూ మూడు స్థానాల్లో మార్క్సిస్టు పార్టీనీ ఒక చోట మార్క్సిస్టుల తోడ్పాటు గల ఇండిపెండెంటునూ ఇంకా బహిష్కరించబడిన కాంగ్రెస్ వారూ ఇతరులను ఐక్య సంఘటన అభ్యర్థులు ఎదుర్కొంటున్నారు.

ఐక్య సంఘటన అభ్యర్థులు ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారు. తొడుపూజ అసెంబ్లీ స్థానంలో తామే గెలుస్తామని ప్రతిపక్షాలు చెప్తున్నాయి అలాగే ఉడుంబంచోల, ఇడిక్కి అసెంబ్లీ స్థానాలు కూడా తమవేనని వారు ప్రకటిస్తున్నారు.

మాజీ కాంగ్రెస్ వాదులు కొంత మంది పోటీ చేస్తున్నారు. వీరికి ఓట్లు చీల్చే శక్తి అక్కడక్కడ ఉంది. వీరు లోక్‌సభ, అసెంబ్లీ సీట్లకు కూడా పోటీచేస్తున్నారు ఫలితంగా ఇండిపెండెంట్ అభ్యర్థుల సంఖ్య ఎక్కడా లేనంతగా పెరిగిపోయింది పార్టీ నుండి బహిష్కృతుడైన యూత్ కాంగ్రెసు నాయకుడు వి ఎం అగస్టీ ఇడిక్కి అసెంబ్లీ స్థానానికి గట్టి పోటీగా నిలిచాడు.

ఓటర్లలో ప్రధానంగా తోటల కార్మికులు పెద్దసంఖ్యలో వున్నారు కమత, బోనస్, వేతన వ్యవస్థీకరణ ఎన్నికల్లో ప్రధానసమస్య అయ్యాయి.

స్టీఫెన్ ఐ ఎన్ టి యు సి కేరళ శాఖ అధ్యక్షుడు బోనస్‌చట్టం దానిపై ఐ ఎన్ టి యు సి వైఖరిపై ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఇటీవల 'నిర్మాణాత్మక వైఖరి' తీసుకుంటానని స్టీఫెన్ ఓటర్లకు హామీ యిస్తున్నారు.

పీర్మేడ్‌లో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి. ఎ కురియన్ బోనస్‌పై భారత కమ్యూనిస్టు పార్టీ వైఖరిని కార్మికులకు వివరిస్తున్నారు. మితవాద అభివృద్ధి నిరోధకులకు పైచేయి వస్తే కార్మికుల హక్కులన్నీ హరిస్తారని స్పష్టంచేస్తున్నారు. బోనస్ తీవ్ర సమస్య అని కురియన్ చెప్పారు.

సమాన వేతన చట్టంవల్ల తోటలలో మహిళా కార్మికులకు వచ్చిన సౌకర్యాల్ని ఐక్యసంఘటన అభ్యర్థులు చెప్తున్నారు.

ప్రతిపక్షస్థానం రాజాపూర్ కోసం ఇద్దరు ప్రొఫెసర్ల పోరాటం

రత్నగిరిలో సమ ఉజ్జీగావున్న పోటీ

రత్నగిరి (మహారాష్ట్ర), మార్చి 5

రత్నగిరిజిల్లా రాజాపూర్ నియోజక వర్గంలో గత 20 సంవత్సరాలుగా ప్రతిపక్ష అభ్యర్థులే గెలుస్తున్నారు ప్రస్తుతం కాంగ్రెస్ మరోసారి పోటీ చేస్తోంది మహారాష్ట్రలోని ఏకైక ప్రతిపక్ష స్థానమిదే.

1971 లో రాజాపూర్‌లో విజయం సాధించిన సోషలిస్టు నాయకుడు ప్రొఫెసర్ మధుదండావతే ఇపుడు జనతా అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గోవా మాజీ విద్యామంత్రి ప్రొఫెసర్ గోపాలరావు మాయేకర్‌ను ఆయన ఎదుర్కొంటున్నారు. ముఖాముఖి పోటీ గతంలో రాజాపూర్ నుండి కీ॥ శే॥ నాథ్‌పాయ్ గెలిచాడు.

జిల్లాలోని మరో నియోజకవర్గం రత్నగిరిలో ప్రస్తుత కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్ ఎల్ పేజె, శ్రీ పి కె. పరులేకర్ (జనతా) మధ్య ముఖాముఖీ పోటీ జరుగుతోంది.

రత్నగిరి వెనుకబడిన గ్రామీణజిల్లా, అయినప్పటికీ నగరనాగరిక ప్రభావం బాగా ఉంది. ఎందుకంటే ఇక్కడ అత్యధిక కుటుంబాలలోనిఒకరో ఇద్దరో బొంబాయిలో ఉద్యోగం చేస్తుంటారు.

రత్నగిరి జిల్లాలో ఇప్పుడు గల 8 లక్షల మంది బొంబాయిలో పని చేస్తున్నారని ఒక అంచనా.

బొంబాయి రాజధానిగా ప్రత్యేక రాష్ట్రం కావాలని 1957 లో ఆందోళన జరిగినపుడు నగర ప్రభావం జిల్లాలో కొట్టొచ్చినట్లు కనిపించింది. అపుడు జిల్లాలో రెండు లోక్‌సభస్థానాలను, 15 అసెంబ్లీ స్థానాలను ప్రతిపక్షాలు గెలుచుకున్నాయి.

మధు దండావతే పార్లమెంటు సమావేశం ముగిసిన ప్రతిసారీ నియోజక వర్గానికి వచ్చి నిరంతరం సంబంధాలు పెట్టుకుని ప్రజాదరణ పెంచుకున్నారని సోషలిస్టు పార్టీ కార్యకర్త అన్నాడు. జనసంఘ్ పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ఆయనకు ప్రచారం చేస్తున్నాయి.

1971 లో ఇక్కడ త్రిముఖ పోటీలో శ్రీ శివరామ్ రాజాభోంస్లేను ఆయన 3000 ఓట్ల మెజారిటీతో ఓడించారు ఇప్పుడు ముఖాముఖి పోటీగనక ఇది తమకే లాభదాయకమని సోషలిస్టుకార్యకర్త అంటున్నారు.

రత్నగిరి నియోజకవర్గంలో 1957 లో తప్ప ప్రతిసారీ కాంగ్రెసు గెలుస్తోంది. ప్రస్తుతం పాత ప్రత్యర్థుల మధ్యనే తిరిగి పోటీ జరుగుతోంది 1971 లో జనసంఘ్ అభ్యర్థి అయిన శ్రీ పరులేకర్‌ను కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పెజె 87 వేల మెజారిటీతో ఓడించాడు.

శ్రీ పెజెకు 40 ఏళ్ళ రాజకీయానుభవం వుందనీ, జిల్లాలోని ఆరు శాసనసభ స్థానాల్లో నాలుగు కాంగ్రెస్‌వేననీ, జిల్లా పరిషత్ కొక 8 తాలూకా పంచాయితీలపై తమకు ఆధిపత్యం వుందని కాంగ్రెసు వారు చెప్తున్నారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

నవలల పోటీ

ముగింపు తేదీ : ఈ నెల 31

సంపాదకుడు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
చంద్రం బిల్డింగ్స్, విజయవాడ-520 004.

రుమేనియాలో తీవ్ర భూకంపం

బెల్‌గ్రేడ్ మార్చి 5

రుమేనియాలో గతరాత్రి తీవ్రభూకంపం సంభవించింది దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటిస్తూ అధ్యక్షుల ఉత్తర్వులు జారీచేశారని బుకారెస్టు రేడియో తెలియజేసింది.

రుమేనియా దక్షిణ ప్రాంతంలో జన సాంద్రత అధికంగా గల ప్రాంతంలో భూకంపం తీవ్రత అధికంగా వున్నట్లు తెలుస్తున్నది. ప్రాణనష్టం ధననష్టం జరిగిందని బుకారెస్టు రేడియో తెలిపింది

బుకారెస్టు జనాభా అంతా వీధుల్లో వున్నారని బెల్‌గ్రేడ్‌లోని యుగోస్లావియా అధికారులు తెలిపారు బెల్‌గ్రేడ్ పట్టణంలోని అనేక భవనాలు నేలమట్టమయ్యాయని తెలిపారు

ప్రశాంతంగా వుండాలని ప్రభుత్వ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సంవత్సరాలలో ఇంత పెద్ద భూకంపం సంభవించలేదని రేడియో తెలిపింది.

నీరు, విద్యుత్ సరఫరాకు అత్యవసర చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు పశ్చిమ యూరప్ బుకారెస్టుల మధ్య టెలిఫోన్ సంబంధాలు తెగిపోయాయి.

సహాయక చర్యల నిమిత్తం సైన్యాన్ని రావించారు. ప్రభుత్వ ఉద్యోగులందరినీ పనులకు హాజరుకావాలని ప్రభుత్వం కోరింది.

ముందుజాగ్రత్త చర్యగా ఎలాంటి ప్రేలుడులు సంభవించకుండా గాస్‌సరఫరాను నిలిపివేశారు.

పశ్చిమబెంగాల్‌లో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులకు నిర్ణయాత్మక విజయం తథ్యం

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గోపాల్ బెనర్జీ విశ్వాసం

కలకత్తా, మార్చి 5

పశ్చిమ బెంగాల్‌లో "జనతా గాలి"లేదని, కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల లక్ష్యం నెరవేరుతుందని తాను విశ్వసిస్తున్నట్లు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గోపాల్‌బెనర్జీ ఇటీవల వి.ఎన్.ఎస్ కుఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

యింటర్వ్యూ పూర్తి పాఠం యిలా వుంది:

ప్రశ్న : రానున్న లోక్‌సభ ఎన్నికలలో అనేకరాష్ట్రాలలో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుతో పోటీ చేస్తోంది. పశ్చిమబెంగాల్‌లో రెండు పార్టీల మధ్య పూర్తి ఎన్నికల సర్దుబాట్లకు దారితీసిన ప్రత్యేక పరిస్థితి ఏమిటి?

సమా : దేశం మొత్తంమీద కమ్యూనిస్టు పార్టీ పోటీ చేస్తున్న 94 స్థానాలలో పశ్చిమ బెంగాల్‌తో సహా మూడు రాష్ట్రాలలో మొత్తం 15 స్థానాల విషయంలో మాత్రమే కాంగ్రెస్‌తో సర్దుబాట్లు వున్నాయి. ఇందులో కేరళలో ప్రత్యేకపరిస్థితివుందిఇక్కడకాంగ్రెస్ యితర పార్టీలతోసహా కమ్యూనిస్టుపార్టీ ఐక్య సంఘటన ప్రభుత్వంలో భాగస్వామిగా వుంది. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసుతో సర్దుబాట్లకు ప్రాతిపదిక ఏర్పరిచిన కారణం ఏమిటంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు - ప్రజాతంత్ర విలువలను కాపాడడానికి యిటీవల జరిగిన పోరాటమే యిందులో అనేక మంది కాంగ్రెసువాదులు కమ్యూనిస్టుపార్టీ పాల్గొంది

ప్రశ్న : నూతన లోక్‌సభలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులను పటిష్టపరచటం చేయాలన్న కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల లక్ష్యానికి ఈ సర్దుబాట్లు సహాయపడతాయని మీరు భావిస్తున్నారా?

సమా : అవును. పైన పేర్కొన్నట్లుగా ప్రజాతంత్ర పద్ధతులు, విలువల పరిరక్షణకు జరిగిన సంయుక్త పోరాటం వల్లనే పశ్చిమ బెంగాల్‌లో సర్దుబాట్లు సాధ్యమయ్యాయి.

ప్రశ్న : కాంగ్రెసుతో సహకారం — పోరాటం అన్న కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల విధానం అవకాశవాద వైఖరి అని కొందరు ఆరోపించారు. మీ సమాధాన మేమిటి?

సమా : వామపక్ష ప్రజాతంత్ర శక్తులు నిర్ణయాత్మక విజయాన్ని సాధించే లక్ష్యంతో రాజకీయ దూరదృష్టి, ఆచరణాత్మకమయిన విజ్ఞత ప్రాతిపదికగా వెసులుబాటుతో కూడిన ఎత్తుగడల విధానాన్ని మేం అనుసరించాం.

ప్రశ్న : వామపక్ష శక్తులు ముఖ్యంగా మార్క్సిస్టు పార్టీ బలంగావున్న చోట్ల మాత్రమే మీ పార్టీ కాంగ్రెస్‌తో చేతులు కలిపిందని కూడా ఆరోపిస్తున్నారు.

ఇది దేశంలోని వామపక్ష వుద్యమాన్ని విచ్ఛిన్నంచేసే వైఖరి అంటున్నారు. ఈ ఆరోపణను మీరెలా ఎదుర్కొంటారు?

సమా : సర్దుబాట్ల ప్రాతిపదికపై మా పార్టీ నిర్మాణ బలాన్ని, రాజకీయ పలుకుబడిని పరిగణనలోకి తీసుకొని కొన్నిస్థానాలలో మేం పోటీ చేస్తున్నాం, వాస్తవంలో మార్క్సిస్టు పార్టీ గత ఎన్నికలలో తాము గెలుపొందిన స్థానాలలో కొన్నింటిని జనతా పార్టీకి వదిలివేసింది. ఆ స్థానాలు తమకు బలమైన స్థానాలని మార్క్సిస్టులు చెప్పుకుంటారు.

ప్రశ్న : కాంగ్రెసు ఫర్ డెమోక్రసీతో మీకు సంబంధాలు ఎలా ఉంటాయి?

సమా : పశ్చిమ బెంగాల్‌లో ఒక కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అభ్యర్థి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిపై పోటీచేస్తున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఈ స్థానంలో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుతో సర్దుబాటు వుంది.

ప్రశ్న : "ఈసారి ఇందిరా గాలి" తగ్గిపోతోందని 'జనతాగాలి' పెరుగుతుందని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. మీరు అంగీకరిస్తారా?

సమా : ఈ రాష్ట్రంలో మొత్తంమీద చూసినట్లయితే 'జనతా గాలి' లేదు. వామపక్ష వుద్యమానికి కేంద్రంగా పేరుపడిన పశ్చిమ బెంగాల్‌లో మాత్రం పేద ప్రజలు ముఖ్యంగా కార్మికులు ధరల పెరుగుదల, పెరుగుతున్న నిరుద్యోగం, లాకౌట్లు, లేఆఫ్‌లు వగైరాలతో సతమత మవుతున్నారు. సామాన్య ప్రజలలో సాధక బాధకాలు, అసంతృప్తి తీవ్రంగా వుంది. మార్క్సిస్టుపార్టీ, జనతా కూటమి ఈపరిస్థితిని వారు కాంగ్రెస్ వ్యతిరేకత లక్ష్యాన్ని సాధించుకొనేందుకు వినియోగించుకో జూస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుపార్టీ జనతాపార్టీ భాగస్వామ్యపార్టీల గత చరిత్రను పరిశీలిస్తే వీరి మాటలకు ఓటర్లు మోసపోరని అర్థమవుతోంది.

ప్రశ్న : ఈ ఎన్నికలలో జనతా పార్టీ, మార్క్సిస్టు పార్టీల సహకారంపై వ్యాఖ్యానిస్తారా?

సమా : పశ్చిమబెంగాల్‌లో జనతాపార్టీ భాగస్వామ్య పార్టీలు, ప్రస్తుతం వారి నాయకులుగా కనపడుతున్నవారిని ప్రజలు ఈ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలక్రితం తిరస్కరించారు. వాస్తవంలో మార్క్సిస్టు పార్టీ వారితో చెయ్యికలిపి వారికిగౌరవాన్ని సమకూరుస్తోంది. పశ్చిమ బెంగాల్ రాజకీయాలలో వారికి పునరావాసం కల్పించేందుకు సాయపడుతోంది.

ప్రశ్న : పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలలో అవకతవకలు జరగవచ్చని జనతాపార్టీ, మార్క్సిస్టు పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. దీనితో మీరు అంగీకరిస్తారా?

సమా : 1971 ఎన్నికల నుండీ అవకతవకలు జరుగుతున్న సమస్య లేవనెత్తబడుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అవకతవకలు చేయడం సాధ్యమని మేం భావించడంలేదు. ఏమైనా ఎన్నికలు సక్రమంగా స్వేచ్ఛగా జరగాలని మేము కోరుకుంటాం.

జనతా ప్రభుత్వానికి మార్క్సిస్టులమద్దతు

శ్రీ జ్యోతి బాసు పునరుద్ఘాటన

భువనేశ్వర్ మార్చి 5

ప్రజాస్వామ్యం పౌరహక్కులు పత్రికా స్వేచ్ఛలను పునరుద్ధరిస్తామని జనతాపార్టీ ప్రజాస్వామ్య కాంగ్రెసులు హామీ యిచ్చినందువల్ల ఆ పార్టీలు ఏర్పాటుచేసే ప్రభుత్వానికి మార్క్సిస్టుపార్టీ మద్దతు నిస్తుందని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు నిన్న యిక్కడ పునరుద్ఘాటించారు.

జనతాపార్టీ కాశ్మీర్ యూనిట్ రద్దు

శ్రీ సురేంద్ర మోహన్ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 5

జనతాపార్టీ జమ్మూకాశ్మీర్ రాష్ట్రశాఖను రద్దుచేసినట్లు జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ నేడిక్కడ ప్రకటించారు.

ఎన్నికల ప్రచారానికై నియోజకవర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మూ కాశ్మీర్‌లోని ఇద్దరు పార్టీ అధికార అభ్యర్థులను కోరడం జరిగిందని శ్రీ సురేంద్ర మోహన్ ఒక పత్రికా గోష్టిలో చెప్పారు.

ఈ యిద్దరు పార్టీ అధికార అభ్యర్థులు శ్రీ షేక్ అబ్దుల్ రహమాన్ (జమ్మూ) శ్రీ ఓంప్రకాశ్ షరీఫ్ (ఉధమ్‌పూర్) అని శ్రీ మోహన్ చెప్పారు.

జమ్మూ నియోజకవర్గంలో పార్టీ అధికార అభ్యర్థిపై పోటీచేస్తున్న శ్రీ ఠాకూర్ బలదేవ్ సింగ్‌ను కొందరు రాష్ట్రశాఖ సభ్యులు బలపరుస్తున్నారని ఆయన చెప్పారు. అయితే రాష్ట్రశాఖలోని మెజారిటీ సభ్యులు పార్టీ అధికార అభ్యర్థినే బలపరుస్తున్నారు.

పోటీ నుండి విరమించుకోవలసిందిగా ఠాకూర్ బలదేవ్‌సింగ్‌ను శ్రీ సురేంద్ర మోహన్ కోరారు.

ఎన్నికల కమిషన్‌తో చర్చలు

ఎన్నికల కమిషన్‌తో జనతాపార్టీ జరిపిన చర్చలు అత్యంత సుహృద్ వాతావరణంలో జరిగాయని, ఎన్నికలు స్వేచ్ఛగా సక్రమంగా జరగడానికిపార్టీ ఎన్నికలకమిషన్‌తో పూర్తిగా సహకరిస్తుందని శ్రీ సురేంద్ర మోహన్ చెప్పారు.

ఒక పోలింగ్ బూతులో పోలైన మొత్తం బాలెట్ పేపర్ల సంఖ్యను అధికారికంగా అభ్యర్థుల ఏజెంట్లకు అందజేసేందుకు ఒక పద్ధతి రూపొందించబడిందని ఆయన చెప్పారు.

జనతాపార్టీ ప్రతినిధివర్గం నిన్న డిప్యూటీ చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ పి. బి జాకబ్‌ను కలుసుకున్నప్పుడు ఈ పద్ధతిని తెలియజేయడం జరిగిందన్నారు.

పోలింగ్ అనంతరం పోలింగ్ స్టేషన్‌నుండి బ్యాలెట్ పెట్టెలను సేఫ్ కస్టడీకి తరలించే వాహనాలలో అభ్యర్థుల ఏజెంట్లను రానివ్వాలన్న పార్టీ విజ్ఞప్తిని ఎన్నికల కమిషన్ అనుమతించలేదని, అయితే ఈ బ్యాలెట్ పెట్టెలను తీసుకువెళ్ళే వాహనాల వెంట వేరే వాహనాలలో ఏజెంట్లు అనుసరించ వచ్చునని ఎన్నికల కమిషన్ తెలిపినట్లు శ్రీ సురేంద్రమోహన్ చెప్పారు.

జంషెడ్‌పూర్, రాంచిలలో కమ్యూనిస్టు - మార్క్సిస్టుల ఒప్పందం

ఇతరచోట్లకుకూడా సహకారభావం విస్తరించగలదని శ్రీ జగన్నాథసర్కార్ ఆశాభావం

పాట్నా మార్చి 5

బీహార్‌లో రెండు లోక్‌సభ స్థానాలకు సంబంధించి కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీల మధ్య ఒప్పందం కుదిరింది.

జంషెడ్‌పూర్‌లో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కేదారదాస్, రాంచీలో మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ రాజేంద్రసింగ్ ముందారాను బలపరచేందుకు రెండు పార్టీలూ పరస్పరం అంగీకరించాయి.

ఈ పరిణామంపట్ల బీహార్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జగన్నాథ సర్కార్ హర్షం ప్రకటించారు. జనతా పార్టీకి పూర్తిగా మద్దతు నివ్వకుండా, మతోన్మాద, ప్రతీఘాత శక్తుల, అప్రతిష్ఠపాలైన అభ్యర్థులను వ్యతిరేకించడానికి మార్క్సిస్టు పార్టీ బీహార్ శాఖ చేసిన నిర్ణయం పట్ల సంతృప్తి వెలిబుచ్చారు.

మతోన్మాద, అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి మార్క్సిస్టు పార్టీ యిక్కడ తీసుకున్న వైఖరి దోహదం చేస్తుందన్నారు ఈ సహకారభావం ఇతర ప్రాంతాలలోకూడా విస్తరించి అభివృద్ధి నిరోధకులను కొంతవరకు ఒంటరి చేయగలదని ఆశాభావం ప్రకటించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి
కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు గారి
రాక సందర్భంగా

గొప్ప బహిరంగసభ

6-3-1977 - ఆదివారం - సాయంత్రం 6 గంటలకు
విజయవాడ
గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో

అధ్యక్షులు :
కామ్రేడ్ తమ్మిన పోతరాజు
[రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు]

ప్రధాన ఉపన్యాసకులు :
కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు
[భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి]

ఉపన్యాసకులు :
కామ్రేడ్ దాసరి నాగభూషణరావు
[విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి]
కామ్రేడ్ జె. యస్ ఆర్. అంజనేయశాస్త్రి
[కార్యదర్శి, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి]

ధరల తగ్గుదలకు, ప్రభుత్వ పంపిణీవ్యవస్థ విస్తరణకై కమ్యూనిస్టు అభ్యర్థులకే మీఓటు

విశాలాంధ్ర

1977 మార్చి 6 ఆదివారం

ప్రక్కదార్లు పట్టించే వాదనలు

పోలింగ్ తేదీ యిక పది రోజులుండగా వివిధపార్టీల ప్రచారం ఉధృత స్థాయికి చేరుకొంటోంది. ప్రజల ముందూ దేశం ముందూ ఈనాడున్న కీలకమూ, మౌలికమూ నైన సమస్యలను విస్మరించి అధికారంలో నుండి దాన్ని నిలబెట్టుకోవాలను కుంటున్న కాంగ్రెసూ, అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకుంటున్న జనతాపార్టీ అప్రధానమైన సమస్యలను ప్రస్తావిస్తున్నాయి.

ఈనాడు ప్రజల ముందున్న ఒకే ఒక సమస్య అల్లా సుస్థిరతా లేక అస్థిరతా అన్నదే అయినట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రచారమంతా దానిపైనే కేంద్రీకరిస్తున్నది. కాగా అసలు సమస్య అంతా ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా అన్నదే అని జనతా పార్టీ చిత్రీకరిస్తున్నది. దానితోబాటు అప్రస్తుతమూ అప్రధానమూ అయిన యితర విషయాలనేకం ఉభయ పక్షాల ప్రచారంలో ప్రముఖంగా చోటు చేసుకుంటున్నాయి

ఎన్నికల తర్వాత బలా బలాల పొందికపై ఊహాగానాలు, అందులోనూ ముఖ్యంగా నాయకులెవరన్నదీ యీనాడు తేల్చవలసిన ఒక పెద్ద సమస్య అయినట్లు యిటు కాంగ్రెస్ పార్టీ, అటు జనతా పార్టీ ప్రముఖులు చేస్తున్న వాద ప్రతివాదాలు, సవాళ్ళు ప్రతి సవాళ్ళతో చెవులు గింగుర్లెత్తే ప్రచారమే ఈ అవాస్తవిక, కప్పదాటు వైఖరికి నిదర్శనం. ఇంతేకాక యిటూ అటూ పోటా పోటీలు పడి విడుదల చేయబడుతున్న ప్రకటనలూ, కుప్పిస్తున్న ప్రసంగాలలో పరస్పరం నిందారోపణలతో కూడిన వ్యక్తిగత స్థాయికి ఈ ప్రచారం దిగజారటం శోచనీయం

అసలు "సుస్థిరతా - అస్థిరతా" అన్న కాంగ్రెసు వాదమూ, "ప్రజాస్వామ్యమా-నియంతృత్వమా" అన్న జనతా పక్ష ప్రతివాదమూ రెండూ ప్రజలను ప్రక్కదార్లు పట్టించే పెడధోరణులే నన్నది గ్రహించడం అవసరం. తమ వల్లనే సుస్థిరత సాధ్యమన్న కాంగ్రెసు ప్రచారం ఎంత వాస్తవ విరుద్ధమెందో, ప్రజాస్వామ్య రక్షకులం తామేనన్న జనతాపార్టీ వైఖరీ అంతే. ఇటీవల కొలది సంవత్సరాల చరిత్రను శ్రద్ధగా పరిశీలించిన వారెవరికైనా ఈ సత్యం బోధపడక మానదు.

అత్యవసర పరిస్థితి విధింపు అనంతరం ప్రకటించబడిన ఆర్థిక కార్యక్రమంతో సహా గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ చేసిన అనేక వాగ్దానాలు అమలుకు రాకుండా అలా వుండిపోయాయి. మౌలికమైన ఆర్థిక సమస్యల పరిష్కారం ద్వారా ప్రజల జీవితాలలో ప్రగతి, సుస్థిరతలను సాధించనంత వరకు రాజకీయ సుస్థిరత గురించి చేసే మహోపన్యాసాలన్నీ నేల విడచిన సాములన్నవి మన అనుభవమే తెలియచేస్తున్నది మెజార్టీలతో నిమిత్తం లేకుండా వివిధ రాష్ట్రాల్లో కుప్పకూలిపోయిన కాంగ్రెసు ప్రభుత్వాలు, పార్టీ చీలికలు సంక్షోభాలు వగైరా ఘటనలన్నీ అధికార పార్టీ అదే పనిగా చేస్తున్న ఈ సుస్థిరత అన్న వాదాన్ని ఘోరంగా అపహాస్యం చేసేవిగా వున్నాయి

ఇక జనతాపార్టీ వారేమో, దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకు తమ పలుకుబడే శరణ్యం అన్న ధోరణిలా తమభాగస్వామ్య పార్టీల గత "ప్రజాస్వామ్య" ప్రవర్తనను ప్రజలు విస్మరించారన్న ధీమాతో వీరాంగాలు తొక్కుతున్నారు. సంపూర్ణ విప్లవం పేరిట బీహారులోనూ, యితరత్రా జరిగిన అనేక విచ్ఛిన్నకర ఆందోళనల్లో ఎన్నికైన ప్రజాతంత్ర సంస్థలపైనా, పార్లమెంటరీ వ్యవస్థపైనా మొదట దాడిని వాగాడంబరం ముసుగులో ఈనాడు కప్పిపెట్టచూస్తున్నారు. ఎక్కడికో ఎందుకూ, యిక్కడే తెలుగు ప్రజల చిరకాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన సమైక్య రాష్ట్రాన్ని ముక్కలు చేసేందుకు నిర్వహించిన వేర్పాటు ఆందోళనల్లో ఈనాటి జనతా భాగస్వామ్య పార్టీలు, అందునా ప్రత్యేకించి జనసంఘ్, ఆర్ యస్. యస్ విభాగాలు తమకు భిన్నమైన వారి అభిప్రాయాలను "మన్నించిన" తీరు ప్రజల స్మృతి పథంలో యింకా చెరిగిపోలేదు. నియంతృత్వ నిర్మూలనకై కంకణం కట్టుకొన్నట్లు అశ్వరథ నృత్యం చేసే ఆర్భాటం, ఆడంబరం వెనుకటి వీరి చరిత్ర మాసిపోదు.

కాంగ్రెస్ జనతాపార్టీలు పనిగట్టుకొని చేస్తున్న ఈ అవాస్తవ వాదనలను గుర్తించి మౌలిక ఆర్థిక సామాజిక మార్పుల ద్వారానే ప్రజాస్వామ్యం సుస్థిరత సాధ్యమనీ, అందుకు దోహదం చేసే ప్రజాతంత్రవాదు లెక్కడ ఏ రూపంలోవున్నా వారిని అత్యధిక సంఖ్యలో గెలుపొందించడమే నేడు ప్రజల ముందున్న ప్రప్రథమ కర్తవ్యమని భారత కమ్యూనిస్టుపార్టీ నొక్కి చెబుతోంది నూతన లోక్‌సభలో యిలాంటి ప్రజాతంత్ర ప్రగతిశీల శక్తులు వ్యక్తులు నిర్ణయాత్మక స్థానంలో వున్నప్పుడే దేశం ఈనాటి సంక్లిష్ట పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారం కానీ దేశ రాజకీయాలలో తలెత్తిన ప్రజా వ్యతిరేక ప్రతికూలాంశాలను ప్రతిఘటించడం కానీ సాధ్యం ఈ స్పష్టమైన అవగాహనతో జాతి, ప్రజల శ్రేయస్సుకై నిస్వార్థ ప్రజాతంత్ర ప్రగతిశీల శక్తుల ఐక్యతకు అవిరామ కృషి సలుపుతోన్న కమ్యూనిస్టు అభ్యర్థులను, ఇతర ప్రజాతంత్ర ప్రగతిశీలురను పెద్ద సంఖ్యలో గెల్పించడమే ఈ ఎన్నికల్లో ప్రజల కర్తవ్యం

కర్నాటకలో కాంగ్రెస్‌కు ప్రముఖుల రాజీనామా

బెంగుళూరు మార్చి 4

కర్నాటకలో శాసన సభ్యులు శ్రీ హెచ్ ఎ కెంచెగౌడ రద్దయిన లోకసభ సభ్యులు శ్రీ యస్ యం సిద్దయ్య నేడు కాంగ్రెస్‌కు రాజీనామాచేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారు

శ్రీ కెంచెగౌడ మైసూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ సిద్దయ్య షెడ్యూలు కులాల, తెగల పార్లమెంటరీ ఫోరం అధ్యక్షులు

కర్నాటక పి సి సి లో మరో సభ్యుడు శ్రీ కె పి శాంతమూర్తి యెలందూర్ డి సి సి అధ్యక్షులు శ్రీ ని యస్ బాలకృష్ణగౌడ మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ మహదేవ్, కె పి సి సి సహకార విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీ వంజన్‌గుడలు కూడా కాంగ్రెస్‌కు రాజీనామాచేసి ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరారు

కర్నాటక ప్రజాస్వామ్య కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బాదిలాల్ మంజప్ప నేడిక్కడ పత్రికా గోష్టిలో పై విషయాన్ని ప్రకటించారు

మార్చి 25 న కర్నాటక లెజిస్లేచర్ సమావేశం

బెంగుళూరు మార్చి 4

మార్చి 25 న కర్నాటక లెజిస్లేచర్ సమావేశం ఏర్పాటుకు గవర్నర్ ఉత్తర్వు చేశారు

లక్నోలో కర్ఫ్యూ పొడిగింపు

లక్నో మార్చి 4

లక్నోలోని కొన్ని ప్రాంతాలలో గత రాత్రి 12 గంటలపాటు విధించిన కర్ఫ్యూను ముందు జాగ్రత్త చర్యగా నేడు మరో 24 గంటల పాటు పొడిగించినట్లు నేడు యిక్కడ అధికార యుతంగా ప్రకటించబడింది.

రేపు ఉదయం వరకు కర్ఫ్యూ అమలులో వుంటుంది ప్రజలు దినసరి అవసరాలను కొనుగోలు చేసుకునేందుకు వీలుగా నేటి సాయంత్రం ఒక గంటపాటు కర్ఫ్యూ సడలించబడింది.

నగరంలో పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగానే వుంది.

ఎన్నికల షెడ్‌కు నిప్పుపెట్టిన కాంగ్రెస్ కార్యకర్తల అరెస్టు

నాగర్‌కోయిల్, మార్చి 4

ఇక్కడికి సమీపంలోని కీజమరవన ముదిముదుప్పలో పెండికేటి కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయానికి నిప్పు అంటించిన ఘటనకు సంబంధించి పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు.

మొత్తం ఆరుగురిపై కేసు బనాయించారు వీరంతా కాంగ్రెసు కార్యకర్తలుగా చెప్పబడుతున్నారు.

ఆర్థిక మంత్రి ప్రకటనపై జనతాపార్టీ నాయకుని విమర్శ

బొంబాయి, మార్చి 4

భారతదేశం ఆర్థికంగా పటిష్ఠంగావుందని ఇది ఇంకా ముందు కాలంలో అభివృద్ధి చెందుతుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చేసిన ప్రకటన మోసపూరితమైందని జనతా పార్టీ నాయకులు డా॥ సుబ్రహ్మణ్యస్వామి నేడు అభివర్ణించారు.

ఆయన లోక్‌సభకు జరిగే ఎన్నికలలో ఈశాన్య బొంబాయి నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు

ఆయన పత్రికా గోష్టిలో ప్రసంగిస్తూ ఈ క్రింది సమస్యలపై రేడియో ముఖంగా ఆర్థిక మంత్రి తప్పక జవాబివ్వాలని సవాల్ చేశారు.

మొదటి అంశం: 1976 . 77 లో అభివృద్ధి రేటు పెరుగుదల 1975 76 సంవత్సరంలోపోలిస్తే 2 శాతం మాత్రమే వుంది

రెండవ అంశం: గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి పదిశాతం తక్కువగా వుంది

మూడవఅంశం చిన్న, మధ్యతరహాపరిశ్రమలు మూత పడిపోవటం మూలంగా పారిశ్రామిక రంగంలో పెద్దయెత్తున ఉత్పత్తి తగ్గింది

నాల్గవ అంశం. అత్యయిక పరిస్థితి ప్రకటనకు ముందు వున్న దానికంటే ప్రస్తుతం నిరుద్యోగుల సంఖ్య 35 శాతం అదనంగా వుంది (ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ తెలిపిన లెక్కల ప్రకారం)

చివరి అంశం: 1976 మార్చి నుండి నిత్య జీవితావసర వస్తువులధరలు 40 శాతం పెరిగాయన్నారు.

ప్రత్యేక భద్రతా చర్యలు

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ వివరణ

పాట్నా, మార్చి 4

వచ్చే ఎన్నికలలో ఎన్నికల బూతులు స్వాధీన పరచుకోవటాన్ని నివారించేందుకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోబడతాయని, చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ టి స్వామినాథన్ నేడిక్కడ చెప్పారు

తనను కలుసుకొన్న కొందరు, బీహార్‌లో ఎన్నికల బూతులను స్వాధీన పరచుకునే ప్రమాద ముందన్న ఆందోళనను వెలిబుచ్చారని ఇదే అభిప్రాయం ఇతర రాష్ట్రాలలో కూడా కొందరు వెల్లడించారని ఆయన చెప్పారు

ఇటువంటి ఘటనలను నివారించేందుకు సంచార గస్తీ దళాలను ఏర్పరచటం జరుగుతుందని ఆయన చెప్పారు.

భివాని నియోజకవర్గంలో ఎన్నికల సంరంభం

భివాని మార్చి 4

భివాని నియోజకవర్గంలో కాంగ్రెస్ జనతాపార్టీల ఎన్నికల ప్రచారం ఉధృతమైంది ఇరు వర్గాల ప్రచారం వున్నత స్థాయికి చేరుకుంటోంది ఈ నియోజకవర్గం నుండి రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్, జనతాపార్టీ అభ్యర్థిగా శ్రీమతి చంద్రావతి పోటీ చేస్తున్నారు

భివాని పట్టణమంతా కాంగ్రెస్, జనతా పార్టీల జండాలతోను, వాల్‌పోస్టర్లతోను నిండిపోయింది

మూడు సంవత్సరాల క్రితం శ్రీ బన్సీలాల్ మంత్రివర్గం నుండి శ్రీమతి చంద్రావతి తొలగిపోయారు ఇండిపెండెంట్ అభ్యర్థిగా రంగంలో శ్రీ చూడు వున్నారు అయితే ప్రజల్లో ఆయన ప్రభావమేమీ లేదు జనతాపార్టీ ఎన్నికల చిహ్నం మాదిరిగా వుండే గుర్తుపైన ఈ అభ్యర్థి పోటీ చేస్తున్నారు

పట్టణంలో కనిపించే జండాలల్లో కాంగ్రెస్‌కు చెందినవే అధికంగా వున్నాయి

అయితే జనతాపార్టీ నిధులు తక్కువగా వున్నందున తమ జెండాలు తక్కువగా వున్నాయని ఎన్నికల యంత్రాంగం తక్కువగా వుందని జనతాపార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు

ఏదేమైనా ప్రజలు మాతోనే వున్నారు అయితే ఓటు ఎవరికి వేస్తారనేది మార్చి 16 న మాత్రమే తెలుస్తుంది అని ఆ ప్రతినిధి తెలిపారు

కాంగ్రెసు కార్యకర్తలు నియోజకవర్గమంతా వెళ్ళి ప్రతి యింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు

పట్టణంలోని 30 వార్డుల్లో కాంగ్రెసు ఎన్నికల కార్యాలయాలు ప్రారంభమయ్యాయి,

ఓటర్లలో జాట్ల వర్గం వారు వున్నారు ఇతర వర్గాల గూపు రాజపుత్రులు బ్రాహ్మణులు హరిజనులు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులు వున్నారు బన్సీలాల్ మంత్రి వర్గంలో సాధించిన విజయాలు కాంగ్రెస్ ప్రచారంలో ప్రధానంగా వున్నాయి.

భివాని అసెంబ్లీ స్థానం నుండి ప్రస్తుతం ముఖ్య మంత్రిగా వున్న శ్రీ బి డి గుప్తా గెలుపొందారు అత్యయిక పరిస్థితి కాలంలో కాంగ్రెసు వారు జరిపిన అధికార దుర్వినియోగాలు తమకు అనుకూలంగా ఓటు చేసేందుకు వుపయోగపడతాయని జనతాపార్టీ వారు భావిస్తున్నారు జనతా పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ చరణ్‌సింగ్ హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాళ్‌శర్మలు శ్రీమతి చంద్రావతికి మద్దతుగా ప్రచారం చెయ్యనున్నారు తాము తప్పక గెలవగలమనిజనతాపార్టీవారు భావిస్తున్నారు ఇటీవల కాంగ్రెస్‌నుండి వైదొలగిన శ్రీ భజన్‌లాల్ ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరినందున బన్సీలాల్ విజయం కష్టం కావచ్చునని వారు భావిస్తున్నారు.

వినియోగించబడని బ్యాలెట్ పత్రాల లెక్కలు

శ్రీ బహుగుణ విజ్ఞప్తి

వారణాసి మార్చి 4

గతంలో లాగా వినియోగించబడని బ్యాలెట్ పేపర్ల లెక్కలను ప్రత్యేకంగా నిర్వహించే పద్ధతిని ఈ ఎన్నికలలో అనుసరించవలసిందిగా ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు శ్రీ హెచ్. యన్ బహుగుణ నేడు చెప్పారు.

ప్రస్తుత ఎన్నికలలో ఈ పద్ధతి అనుమతించబడదనే ఫిర్యాదులను బీహార్‌లో తాను విన్నానని ఆయనన్నారు.

గజిటెడ్ ఆఫీసర్లకు బదులుగా కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను పోలింగ్ అధికారులుగా నియమించటం జరుగుతుంది ఇదే నిజమైతే ఈ పద్ధతిని విడనాడాలని ఆయన కోరారు

కొన్ని మౌలిక సమస్యలపై ప్రధానితో విభేదించినందుననే తాను కాంగ్రెస్‌కు రాజీనామా చేశానని శ్రీ బహుగుణ చెప్పారు

పార్లమెంటుకు, రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికైన ప్రతినిధులను వెనక్కు పిలవాలన్న ప్రతిపక్షాల వైఖరి రాజ్యాంగ విరుద్ధమైనదైతే రాష్ట్రాల ముఖ్యమంత్రులను తొలగించడం రాజ్యాంగ విరుద్ధ చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు

పార్లమెంట్ సార్వభౌమాధికారాన్ని శ్రీ బహుగుణ ఆమోదించారు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు పార్లమెంట్‌కు లేదన్నారు.

అందం చెరగని నీలగిరి కొండలు

ఉదకమండలం, మార్చి 4

సుందరమైన ఉదకమండలం ఈసారి ఎన్నికల వాల్‌పోస్టర్లనుండి మినహాయింపబడింది

కొండ ప్రాంతాన్ని సందర్శించిన సమాచార్ విలేకరి ఇలా తెలియజేస్తున్నారు గోడలపై ఎక్కడా పోస్టర్లుగాని, నినాదాలుకానీ లేకుండా వుండటాన్ని చూచి ఆశ్చర్య పోయానన్నారు

ఈ సీజన్‌లో నీలగిరి కొండలు చాలా సౌందర్యంగా వుంటాయని, వాటి సౌందర్యాన్ని కాపాడవలసిందిగా అన్ని రాజకీయ పార్టీలను కోరినట్లు నీలగిరి జిల్లా కలెక్టరు ఈ విలేకరికి తెలిపారు.

అయితే అభ్యర్థుల ప్రచారం కొరకు మున్సిపాలిటీవారు వెదుళ్ళతో కొన్ని బోర్డులను తయారుచేసి పెట్టారు, రాజకీయ పార్టీలు మాత్రం ఇవి చాలవని చెప్తున్నాయి.

చిత్తశుద్ధితో "అలీన విధానం" అనుసరిస్తాం

శ్రీ వాజ్‌పాయ్ వెల్లడి

ఉజ్జయినీ మార్చి 4

తమ పార్టీ అధికారానికివస్తే చిత్తశుద్ధితో "అలీన విధానాన్ని" అనుసరిస్తుందని జనతాపార్టీ నాయకులు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ నేడిక్కడ తెలియజేశారు.

ఆయన యిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ జనసంఘం తిరిగి పునరుద్ధరింపబడదని జనతా పార్టీలో కలిసేందుకు తుది నిర్ణయం తీసుకోబడిందని తెలిపారు

రాళ్ళు విసరడంపై ఖండన

ఈ రోజు ఇండోర్‌లో తాను ప్రసంగించిన సభలో రాళ్ళు విసిరారని ఈవిధంగా హింస అరాచకానికిపాల్పడటాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు

జనతాపార్టీ అధికారానికి వస్తే కోర్టుల అనుమతి లేకుండా ఏ సంస్థను కూడా నిషేధించడం జరగదని ఆయన చెప్పారు అలాగే కోర్టు తలుపులు ఎప్పుడుకూడా మూసివేయబడవు పత్రికలకు పూర్తి స్వేచ్ఛ వుంటుందన్నారు

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు తమ పార్టీ ఎన్నికల్లో పోరాడుతుందని తెలిపారు

ప్రతిపక్ష పార్టీలన్నీ కలసి తనను వెన్నుపోటు పొడిచేందుకు చుట్టూ చేరాయని ప్రధాని అంటున్నారు అయితే మా విధానాన్ని ఏమీ రహస్యంగా వుంచలేదు బహిరంగంగానే చెప్తామన్నారు.

సి పి ఐ అన్నా డి ఎం కె ముస్లింలీగ్ లదితరులతో కాంగ్రెస్ చేతులు కలిపేందుకు స్వేచ్ఛ వున్నప్పుడు తాము మాత్రం ఎందుకు కలవకూడదని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ కాంగ్రెస్‌కురాజీనామా చేయడంవల్ల జనతాపార్టీ బలం పెరిగిందన్నారు

వచ్చే ఐదు సంవత్సరాల్లో అంటరానితనాన్ని రూపుమాపగలమని, ధనిక, పేద తరగతుల మధ్య అంతరాన్ని తొలగిస్తామని ఆయన చెప్పారు.

పారిశ్రామికీకరణ దేశానికి నష్టం

—చరణ్

రాయ్‌బరేలీ మార్చి 4

పారిశ్రామికీకరణవల్ల దేశానికి ఎంతో నష్టం జరిగిందనీ, వ్యవసాయానికి ప్రాధాన్యతనివ్వడం అవసరమనీ జనతాపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ చరణ్‌సింగ్ అన్నారు

రాయ్‌బరేలీలో రాజ్‌నారాయణ్ ఎన్నికల సభనుద్దేశించి ఆయన నిన్న ప్రసంగించారు. సభకు జనం బాగా వచ్చారని సమాచార్ కథనం.

కాంగ్రెసు ప్రభుత్వాల తప్పుడు చర్యల వల్ల దేశానికి నష్టం జరిగిందన్నారు వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వాలని గాంధీజీ ఎప్పుడో చెప్పగా కాంగ్రెసు నాయకత్వం ఆ పంథా నుండి పక్కకు మళ్ళిందనీ చెప్పారు.

కాంగ్రెసుకు 500 మంది రాజీనామా

బరోడా, మార్చి 4

బరోడా నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ నానాలాల్ చోక్సీతోసహా 5 వందల మంది కాంగ్రెసు కార్యకర్తలు నేడు ఆపార్టీకి రాజీనామాచేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారు

ఈ విషయాన్ని శ్రీ చోక్సీ నేడిక్కడ పత్రికా గోష్టిలో ప్రకటించారు కాంగ్రెసు కేంద్ర నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి టెలిగ్రాముల ద్వారా ఈ విషయాన్ని తెలిపినట్లు ఆయన చెప్పారు

కేంద్ర మంత్రి వర్గానికి, కాంగ్రెస్‌కి నిన్న రాజీనామా చేసిన శ్రీ ప్రభుదాస్ పటేల్‌కు శ్రీ చోక్సీ సన్నిహిత సహచరుడు

కాంగ్రెస్‌కు రాజీనామాలు చేసిన వారిలో కొందరు జిల్లా పంచాయితీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి వున్నారని శ్రీ చోక్సీ చెప్పారు

జగ్జీవన్‌రామ్ ప్రకటనపై 20 మంది కాంగ్రెస్ యం. పి. ల విమర్శ

న్యూఢిల్లీ మార్చి 4

ఒకటిన్నర వ్యక్తులతో శ్రీమతి గాంధీ ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నారని ప్రజాస్వామ్య కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్జీవన్‌రామ్ చేసిన ప్రకటనను తీవ్రంగా విమర్శిస్తూ గాజు ఇళ్ళలో నివసించేవారు ఇతరుల ఇళ్ళపై రాళ్ళు రువ్వరాదని 20 మంది కాంగ్రెసు యం పి లు నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

1971 ఎన్నికలలో తన కుమారునికి కాంగ్రెసు అభ్యర్థిత్వం లభించేలా చూసేందుకు శ్రీ జగ్జీవన్‌రామ్ పడరానిపాట్లుపడిన విషయం రహస్యమేమీ కాదు ఎన్నికలలో ఆయన కుమారుడు ఓడిపోయాడు. తరువాత బీహార్ శాసనసభఎన్నికలలో పోటీచేసేందుకు ఆయనకు కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఇవ్వబడిందని వారు చెప్పారు.

శ్రీ బహుగుణ దంపతులు యు పి. లో లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేయటాన్ని కూడా వారు ప్రకటనలో పేర్కొన్నారు.

జనసంఘ్-జనతాపార్టీలో విలీనం

శ్రీ అశోక్ మెహతా వెల్లడి

నాగపూర్, మార్చి 4

గతంలో జనసంఘ్ ఎలా వుండేదో జనతా పార్టీకి సంబంధం లేదు అని జనతాపార్టీ నాయకులు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ తెలియజేశారు

ప్రస్తుతం జనసంఘ్ పూర్తిగా జనతా పార్టీలో విలీనమైందని అన్నారు.

కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు జనతా పార్టీకి అవకాశాలు బాగా మెరుగయ్యాయన్నారు. అయితే కాంగ్రెస్‌కు కూడా కొంచెం మెజారిటీ రావచ్చునని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ మార్చి 4

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెంచిన డి ఎ సమస్యపై ఆర్థికమంత్రి ప్రకటనను వక్రీకరించడం జరిగిందని శ్రీ శశిభూషణ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నాయి

పెంచిన డి ఎ సమస్యను పరిశీలించమని ఆర్థికమంత్రి చెప్పలేదని ఆ వర్గాలు తెలియజేశాయి

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ విజయోత్సవాలు

విజయవాడ, మచిలీపట్నంలలో

విజయవాడ, మార్చి 4

యూనియన్ సభ్యత్వ వెరిఫికేషన్ ఎన్నికల్లో పోటీ యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనియన్‌పై గెలుపొందిన ఏ పి యస్ ఆర్ టి సి. ఎంప్లాయీస్ యూనియన్ ఈరోజు విజయవాడ మచిలీపట్నంలలో విజయోత్సవాలను జరుపుకుంది వెరిఫికేషన్ ఎన్నికలు ఫిబ్రవరి 21, 28 తేదీల్లో రెండు దశలుగా జరిగాయి.

విజయవాడలో 300 మంది సబ్‌స్టోర్సు, రీజనల్ వర్కుషాపు కార్మికులు ప్రదర్శన జరిపారు. ప్రదర్శనలో ఎంప్లాయీస్ యూనియన్ - జిందాబాద్ శ్రీయుతులు రాజబహదూర్ గౌడ్, కటర్జీ, ఆర్ వి రంగారావు, జి. రామారావు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

అనంతరం జరిగిన సభలో విజయవాడ బ్రాంచి కార్యదర్శి. శ్రీ రామారావు ప్రసంగిస్తూ యూనియన్ విజయానికి సంఘటితంగా నిలిచిన కార్మికులను అభినందించారు

కార్యక్రమానికి రీజనల్ వర్కుషాపు కార్యదర్శి, సహాయ కార్యదర్శులు శ్రీ యస్ దుర్గారావు, శ్రీ యల్ శంకరరావు సబ్ స్టోర్సు కమిటీ కార్యదర్శి శ్రీ కె. జి కృష్ణమోహన్, సహాయ కార్యదర్శి శ్రీ వి. మల్లికార్జునరావు, బ్రాంచి కోశాధికారి శ్రీ వి. ఆదినారాయణలు నాయకత్వం వహించారు.

మచిలీపట్నంలో

మచిలీపట్నంలో ఏ పి యస్. ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులు బస్ స్టాండునుండి ప్రధాన వీధులగుండా యూనియన్ కార్యాలయం వరకు ప్రదర్శన జరిపారు

ప్రదర్శనలో ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ కార్మికులు ఇతర సంఘాల కార్మికులు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు సుమారు నాలుగు వందల మందికి పైగా పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ యస్ జగన్మోహనరావు, శ్రీ టి వెంకటేశ్వరరావు, యస్ నరసింహారావు, ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులు, పట్టణ, తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శులు పాల్గొన్నారు [వి వి]

మచిలీపట్నం కాంగ్రెస్ సభలో గందరగోళం

మచిలీపట్నం, మార్చి 4

మచిలీపట్నం నియోజకవర్గంనుండి లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ యం అంకినీడు నిన్నరాత్రి ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా తీవ్ర గందరగోళం జరిగింది.

కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ మాజీ కార్యదర్శి శ్రీ కె. కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ సాధించిన విజయాలను వివరించి, జనతాపార్టీని విమర్శించారు ఈ సందర్భంగా కూడా సభలో గందరగోళం చెలరేగింది

సభకు శ్రీ కె పి మల్లికార్జునుడు (మాజీ ఎం పి) అధ్యక్షత వహించారు శ్రీయుతులు పి సమిదేశ్వరరావు, కాజా రామనాథం, పి. లక్ష్మణరావు, (ఎం ఎల్ ఎ లు), నాయుడు నాగేశ్వరరావు (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసంగించారు.

కాంగ్రెస్ సభలలో అధిక సంఖ్యలో పాల్గొనడంలేదని జనతాపార్టీ సభలలో అత్యధికంగా పాల్గొని శ్రద్ధగా వింటున్నారని సమాచార్ తెలుపుతోంది.

(సమాచార్)

శ్రీ ఈశ్వరరెడ్డి విజయానికై కమలాపురం తా॥లో కమ్యూనిస్టుపార్టీ ఉధృత ప్రచారం

వివిధ ప్రాంతాల్లో వూరేగింపులు, సభలు

కమలాపురం, మార్చి 5

కడప నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వై ఈశ్వరరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కమలాపురం పట్టణంలో కొన్ని వందల మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు పేద రైతులు, బీడీ కార్మికులు, పెద్ద వూరేగింపు జరిపారు కమ్యూనిస్టు పార్టీ జండాలు, ఎర్రజెండాలు బ్యానర్లు చేబూని వూరేగింపు అగ్రభాగాన సైకిళ్ళ పట్టుకొన్న యువకులు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు మేళ తాళాలతో పట్టణంలో ప్రతివీధి తిరిగి నిస్వార్థ ప్రజాసేవకుడు ఈశ్వరరెడ్డికి ఓటువేయాలని, ప్రజాస్వామిక అభ్యుదయ శక్తులను గెలిపించాలని నినాదాలు యిచ్చారు ఇంత పెద్ద వూరేగింపు యింత క్రమశిక్షణతో ఎర్రని ప్రవాహం మాదిరిగా యిదివరకెన్నడూ యిక్కడ జరగనంత గొప్పగా జరిగింది ప్రజల్లో సంచలనం కలిగించింది

ఊరేగింపుకు కడపజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్ శివరామిరెడ్డి కమలాపురం తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ బి ఎన్ వెంకటరెడ్డి, తాలూకా నాయకులు యువజన, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

సైకిళ్ళ ప్రచారం

కడపతాలూకా అలంకారునిపల్లెకు చెందిన పదకొండుమంది యువ కమ్యూనిస్టులు సైకిళ్ళ పై ఎనిమిది గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేసి కమలాపురంలో జరుగు వూరేగింపులో పాల్గొన్నారు

పాయకం పల్లెలో వూరేగింపు

కమలాపురం తాలూకా పాయకం పల్లెలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన 700 మంది వీధి వీధి వూరేగింపుగా తిరిగి రాజకీయ ప్రచారం సాగించారు ఐదు సెంటర్లలో రాష్ట్ర యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ బి రవీంద్రనాథ్ ప్రసంగించారు ఊరేగింపుకు శాఖ కార్యదర్శి శ్రీ కొండారెడ్డి, శ్రీ బాలిరెడ్డి నాయకత్వం వహించారు

అలిజనలో బహిరంగసభ

కమలాపురం తాలూకా అలిజన గ్రామంలో శ్రీ సుబ్బారెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది రాష్ట్ర యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ బి రవీంద్రనాథ్ దేశ రాజకీయ పరిస్థితిని, ఎన్నికల్లో నిలిచిన వివిధ రాజకీయ పార్టీల నిజ స్వరూపాలు వివరిస్తూ కమ్యూనిస్టు అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

కుటుంబ నియంత్రణ శిబిరం దగ్ధం

బొంబాయి మార్చి 4

అవివాహ యువకునికి కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయటం జరిగిందన్న ఆరోపణపై ఉత్తర బొంబాయిలో నిన్న ఒక కుటుంబనియంత్రణ శిబిరం దగ్ధం చేయబడింది

ఈ శిబిరం ముందు 12 మంది యువకులు చేరారని, ఈశిబిరం వద్దడ్యూటీలో వున్న గుమాస్తాపై ఆ యువకులు దాడిచేసి తగులబెట్టారని పోలీసులు చెప్పారు

ఈ సందర్భంగా ఇంతవరకు అరెస్టులేమీ జరుగలేదని తెలిపారు

ఎన్నికలకు సంబంధించి ఎన్ జి ఓ. లకు సూచనలు

విజయవాడ, మార్చి 4

ఓటర్లుగా నమోదైన ఆఫీసర్లు అందరూ ఎలక్షన్‌డ్యూటీ సర్టిఫికెట్ ద్వారాగానీ లేదా పోస్టల్ బ్యాలెట్ ద్వారా కాని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎన్ జి ఓ ల అసోసియేషన్ పశ్చిమ కృష్ణా బ్రాంచ్, విజయవాడ ప్రకటిస్తోంది ఎలక్షన్‌డ్యూటీ సర్టిఫికెట్లు పోస్టల్ బ్యాలెట్లకు దరఖాస్తులు తాలూకా ఆఫీసులో కాని, లేదా స్థానిక యన్ జి. వో ఆఫీసులో కాని లభిస్తాయి

వారు మొదట ఓటర్ల లిస్టులో తమపేరును గుర్తించి ఆ మీదట దరఖాస్తు చేయాలి స్థానిక తాలూకా ఆఫీసులోని పెన్షనర్స్ హాల్‌లో యీ లిస్టు లభ్యమవుతుంది

ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ లేదా పోస్టర్ బ్యాలెట్‌కు దరఖాస్తులు పూర్తిచేసిన తర్వాత తమ పేర్లున్న ప్రాంతపు రిటర్నింగ్ ఆఫీసర్‌కు దరఖాస్తు చేయాలి

అదే నియోజకవర్గంలో పోలింగ్ డ్యూటీ ఉన్నట్లయితే ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇస్తారు నియోజకవర్గానికి బయటి ప్రాంతంలో అయితే పోస్టల్ బ్యాలెట్ ఇస్తారు

జగ్గయ్యపేట, నందిగామ తిరువూరు, నూజివీడు, గన్నవరంలోని ఉద్యోగులుకూడా పై విధానాన్ని అనుసరించవచ్చు

పోలింగ్ డ్యూటీలేని వారందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె శ్రీమన్నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు.

మళ్లీ కాంగ్రెస్ వస్తే దేశానికి నాశనమే

— మొరార్జీ

ఉదయపూర్, మార్చి 4

కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వస్తే దేశానికి వినాశనం, ప్రజలకు పీడన తప్పదని జనతాపార్టీ నాయకులు శ్రీ మొరార్జీదేశాయ్ హెచ్చరించారు

తాము అధికారంలోకొస్తే అత్యవసర పరిస్థితి రద్దుచేసి పౌరహక్కులు పునరుద్ధరిస్తామని గతరాత్రి యిక్కడ బహిరంగ సభలో ఆయన చెప్పారు తాము హింసాకాండకు తలపడడం లేదన్నారు శ్రీమతి గాంధీ నియంత అని తానెప్పుడూ చెప్పలేదని కూడా అన్నారు.

ఆమె ప్రజాస్వామ్యం పేరిట నియంతృత్వ విధానాలు అనుసరిస్తోందనీ 1969 కాంగ్రెస్ చీలికకు ఆమే కారణమని చెప్పారు కాంగ్రెసు పైపై మెరుగులన్నీ మాసిపోయాయనీ ఆ పార్టీవల్ల యిక ప్రయోజనం లేదని చెప్పారు.

లారీ బోల్తాపడి ఇద్దరికి గాయాలు

భద్రాచలం మార్చి 4

వీరభద్రాపురం నుండి భద్రాచలం అటవీశాఖ డిపోకు వంట చెరకు రవాణా చేస్తున్న డిపార్టుమెంట్ లారీ ఇక్కడికి పది కిలోమీటర్ల దూరంలో గల ఏటపాకవద్ద తలక్రిందులైంది లారీలో డ్రైవరు క్లీనర్ మరో నలుగురు కూలీలు వున్నారు డ్రైవరుకు, ఒక కూలీకి బలమైన గాయాలు తగిలాయి. వారిని ఆస్పత్రిలో చేర్చారు

వియత్నాంలో కళాకారుల గ్రామం

హోచ్‌మిన్‌సిటీ, మార్చి 4

వియత్నాంకు చెందిన 700మంది కళాకారులు హోచ్‌మిన్‌సిటీకి సమీపంలో అపురూపమైన, విశిష్టమైన ఒక "కళాకారుల గ్రామాన్ని" నిర్మించనున్నారు.

ఈ ఆదర్శ గ్రామంలోపాఠశాలలు వైద్య శాలలు పరిపాలన, వాణిజ్య సంబంధమైన సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి ఒక థియేటర్ గూడా వుంటుంది వీటికితోడు 2 వేల ఎకరాల విస్తీర్ణంగల వ్యవసాయక్షేత్రం వుంటుంది.

ఈ గ్రామంలోవుండే వెయ్యి గృహాలు, కూరగాయల, పెరళ్ళు పూలతోటలతో కళకళలాడుతాయి హోచ్‌మిన్‌సిటీకి చెందిన ఈ కళాకారులు ప్రతివారం ప్రదర్శనలు ఏర్పాటుచేసి ఈ గ్రామ నిర్మాణానికి నిధులు సేకరిస్తారు

(వియత్నాం న్యూస్ ఏజెన్సీ)

దేశ ప్రగతిని దృష్టిలో వుంచుకొని ఓటు హక్కు వినియోగం

శ్రీ యాదవ్ విజ్ఞప్తి

బస్తీ మార్చి 4

సైద్ధాంతిక సారూప్యంలేని పలు రాజకీయ పార్టీల కలయికే జనతాపార్టీ అని, కేంద్ర మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న యిక్కడ అన్నారు

బస్తీ జిల్లా హరిహరపూర్‌లో ఒక కాంగ్రెస్ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ నాయకత్వాన దేశం సాధించిన ప్రగతిని దృష్టిలో వుంచుకొని [illegible] రానున్న లోక్‌సభ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

శ్రీమతి కిద్వాయ్ ఆరోపణ

కాంగ్రెస్ ప్రగతిశీల విధానాలను వక్రీకరించి చెబుతూ వోటర్లను మోసంచేసి అధికారాన్ని సంపాదించుకోవాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని యు పి సి సి అధ్యక్షురాలు శ్రీమతి మొహిసినా, కిద్వాయ్ నిన్న ఆరోపించారు

వారణాసి అలహాబాద్ జిల్లాలలో అనేక కాంగ్రెస్ సభలలో ప్రసంగిస్తూ రానున్న ఎన్నికలు కాంగ్రెసు-జనతాపార్టీల మధ్య పోటీ కాదని సోషలిస్టు పెట్టుబడిదారీ శక్తుల మధ్య పోటీ అని శ్రీమతి కిద్వాయ్ చెప్పారు

మైనారిటీలు హరిజనులు ఇతరబలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ కృషి చేస్తుందని ఆమె అన్నారు

సామాజికార్థిక మార్పులకై కాంగ్రెస్

—శ్రీ చావన్ ఉద్ఘాటన

బరైలీ మార్చి 4

దేశ వ్యవహారాలలోని ప్రాథమిక సూత్రాలను జాగ్రత్తగా పరిశీలించి తమఓటు హక్కును వినియోగించుకోవాలని విదేశాంగ మంత్రి శ్రీ వై బి చావన్ నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఇక్కడ ఒక ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ రానున్న ఎన్నికలు చరిత్రాత్మకమైన వన్నారు

కాంగ్రెసుపార్టీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిందన్నారు

దేశంలో సామాజిక మార్పులు తీసుకురావడానికి కాంగ్రెస్ కట్టుబడి వుందన్నారు. కాగా ప్రతిపక్షాలు యథాతథ వాదులని ఆయన విమర్శించారు

ప్రతిపక్షాలు యథాతథవాదులనడానికి నిదర్శనం వారు రాజ్యాంగ సవరణలను వ్యతిరేకించడమే నన్నారు

చందుపట్లలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయం

భువనగిరి, మార్చి 4

భువనగిరి తాలూకా చందుపట్ల గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఈనెల 1వ తేదీన తాలూకా యువజన సమాఖ్య నాయకులు శ్రీ బి రామచంద్రయ్య ప్రారంభించారు

అంతకుముందు గ్రామంలో ప్రదర్శన జరిగింది ప్రదర్శనలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు శ్రీ ధర్మభిక్షం విజయాన్ని కాంక్షిస్తూ నినాదాలు చేశారు

ప్రదర్శనకు శ్రీయుతులు బాల యాదగిరి, అయోధ్యలు నాయకత్వంవహించారు

ప్రదర్శన అనంతరం శ్రీ రామచంద్రారెడ్డి ఎన్నికల కార్యాలయంవద్ద పతాకావిష్కరణ చేశారు.

అనంతరం శ్రీ బి భూమయ్య అధ్యక్షతన సభ జరిగింది

సభలో శ్రీ రామచంద్రయ్య ప్రసంగించారు శ్రీ ఖాదర్ సాహెబ్ వందన సమర్పణ చేశారు

ఆగ్నేయ రైల్వే

ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్ మార్చబడిన వేళలు

141 అప్/142 డౌన్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్ ప్రవేశ పెట్టబడినందున 45 అప్ / 46 డౌన్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ట్రైన్స్ వేళలుకూడ 6-3 1977 నుండి ఈ క్రింద నీయబడిన విధంగా మార్చబడినవి :

వేళలు

45 అప్		స్టేషన్‌లు		46 డౌన్
నరసింహ		ఖుర్దారోడ్	పోక	05.[illegible] గం
పురం వరకు			రాక	05 20 "
మార్పులేదు		బాలు	పోక	04 01 "
22 34 గం.	రాక	బరంపూర్	పోక	02 32 "
22 42 "	పోక		రాక	02 24 "
23 06 "	పోక	ఇచ్ఛాపురం	పోక	01 59 "
00-14 "	రాక	పలాస	పోక	01 12 "
00 29 "	పోక		రాక	00 57 "
00 54 "	పోక	నౌపడ	పోక	00 08 "
01-36 "	పోక	శ్రీకాకుళంరోడ్	పోక	23-24 "
03 00 "	రాక	విజయనగరం	పోక	22-16 "
03 12 "	పోక		రాక	22 04 "
04 40 "	రాక	వాల్తేరు	పోక	21 00 "
05 10 "	పోక		రాక	20 30 "

పూర్తి వివరాలతో ఉన్న వేళలకొరకు ఆయా స్టేషన్‌మాస్టర్లను సంప్రదించండి

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము – పశు సంవర్ధకశాఖ

టెండరు నోటీసు

1977 78 సంవత్సరమునకు, రీజనల్ పౌల్ట్రి డిమాన్‌స్ట్రేషన్ అండ్ రీసెర్చి ఫారం, లాం, గుంటూరు 522002, ఈ క్రింది తెలిపిన విధంగా కోళ్ళకు కావలసిన ఆహార పదార్థములు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	ఇన్‌స్టిట్యూషన్ పేరు	ఆహార పదార్థముల పేరు	1977 78 సంవత్సరమునకు కావలసిన సుమారు మొత్తం
1.	రీజనల్ పౌల్ట్రి డిమాన్ స్ట్రేషన్ అండ్ రీసెర్చి ఫారం లాం,గుంటూరు-522002	మొక్కజొన్నలు, వేరుశనగ పిండి, బియ్యం, తవుడు టాపియోకా	55,000 కేజీలు 25 000 కేజీలు 65 000 కేజీలు 10 000 కేజీలు

టెండరు ఫారములు పౌల్ట్రి ఆఫీసరు, రీజనల్ పౌల్ట్రి డిమాన్ స్ట్రేషన్ అండ్ రీసెర్చి ఫారం, లాం, గుంటూరు 522002 వారికి రు 5–20/- (సేల్సు టాక్సుతో) ది 9 3 1977 నుండి ది 9 4 1977 ఉదయం గం॥ 11 00 ల వరకు మనిఆర్డరుద్వారాగాని, రొక్కం చెల్లించిగాని పొందవచ్చును. సీలువేసిన టెండర్లు ది 9 4 1977 సాయంత్రం గం॥ 3 00 వరకు అంగీకరించబడును టెండరు అదే రోజున సాయంత్రం గం॥ 4 00 లకు టెండరుదారు లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును, టెండరు ఫారములు ట్రాన్స్‌ఫర్ చేయరాదు.

పౌల్ట్రి ఆఫీసరు,
రీజనల్, పౌల్ట్రి డిమాన్ స్ట్రేషన్ అండ్
రీసెర్చి ఫారం, లాం, గుంటూరు-522002

DIPR 230/77

రామచంద్రపురం పురపాలక సంఘం

టెండరు నోటీసు

ఆర్. ఓ సి నెం. 772/77-బి2, తేది 15-2-77

1977–78 సం॥ మునకు యీ దిగువ సామాగ్రి సప్లయికి గాను సీలు టెండర్లు పురపాలక సంఘ కమీషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని తే 24-3 77 ది సాయంత్రం గం 4-00 ల వరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం గం 4 30 లకు అప్పటికి హాజరులోనున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూల్లు ఖరీదు ఒక్కొక్క అయిటమునకు రు 2-08 లు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి తే 23-3-77 ది వరకు పొందవచ్చును. ధరావత్తు సొమ్ము మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి తగు రశీదుపొంది టెండరుతో జతపరచవలెను టెండరు రేట్లు అక్షరములలో కూడా వ్రాయవలెను టెండరు షెడ్యూలులో జతపర్చిన షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను ఇతర వివరములు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

వ నెం	వస్తువు వివరములు	ధరావతు సొమ్ము
1	స్టేషనరీ సామానులు	రు. 250-00
2	ట్యూబ్ వెల్ సామాగ్రి	400-00
3	పశువుల దానా	1250-00
4	ట్యూబ్ వెల్స్ వేయుట తీసి మరల వేయుట	250-00
5	ప్రింటింగు మరియు బైండింగు	75-00
6	కొబ్బరినూనె బారు సబ్బులు వగైరా	200-00
7	పబ్లిక్ హెల్త్ సామాగ్రి గ్రూపు "ఏ"	200-00
8	డిటో గ్రూపు "బి"	200-00
9	డిటో గ్రూపు "సి"	200 00
10	హోమియో మందులు	150-00
11	ఎడ్లకు నాడాలు వేయించుట	50-00
12	సైక్లోస్టయిల్ సామాగ్రి	75-00

(సం) వి. జి. వి. ప్రసాద్
కమీషనర్ మరియు ప్రత్యేకాధికారి
రామచంద్రపురం, తే 15.2 77

'ప్రజలకు కావలసింది వాగ్దానాల అమలు-వాగాడంబరం కాదు'

చిట్టివలస సభలో శ్రీ రాజశేఖర్‌రెడ్డి హెచ్చరిక

విశాఖపట్నం మార్చి 5

అనేక ప్రజా సమస్యల అమలుకు సంక్షోభ సమయాల్లో కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపర్చింది కాని అది వాగ్దానాల అమలుకన్నా వాగాడంబరంతో కాలం గడిపింపని అలాగే ప్రజా సమస్యల మీద కార్మికుల హక్కులకోసం ఏనాడూ నోరెత్తక పార్టీల కలయిక "జనతా పార్టీ' యీనాడు అన్నీ మాట్లాడుతున్నదని ప్రజలకు కావలసింది వాగ్దానాల అమలు గానీ వాగాడంబరం కాదని భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు

ఆ లక్ష్యంలో ప్రజల్లో పనిచేస్తున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను ఇతర ప్రజాతంత్ర అభ్యర్థులను అధికసంఖ్యలో గెలిపించడం ద్వారా కాంగ్రెసు మెజారిటీని కుదించాలి జనతాపార్టీని పూర్తిగా ఓడించాలని చిట్టివలసలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన హెచ్చరించారు.

శ్రీ రాజశేఖర్ యింకా యిలా అన్నారు.

ప్రధాని రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొన్న సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ మద్దతిచ్చింది భూ సంస్కరణల చట్టాలు, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయం లాంటి చర్యలను పూర్తిగా బలపరిచింది దేశ సమగ్రత దృష్ట్యా, అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలను భగ్నం చేయటానికి ప్రకటించిన అత్యవసర పరిస్థితిని ఆనాడు కమ్యూనిస్టుపార్టీ సమర్థించింది అనేక పోరాటాలు చేసి ఎదిరించాలని పేద ప్రజానీకం కోరుకుంటున్నారో అది కొంత మేరకైనా తీర్చే 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా ప్రజల్లోకి తీసుకుపోయింది కమ్యూనిస్టు పార్టీ.

కానీ భూ సంస్కరణ చట్టాల్లో రాజాలు పెద్ద పెద్ద భూస్వాములు భేషుగ్గా దూరిపోయేంత రంధ్రాలుంటే కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించింది వాటి సక్రమ అమలుకు ప్రచార కమిటీలు వేయకుండా అధికార యంత్రాంగానికే అంతా కట్టబెడితే కాదన్నది అలాంటప్పుడు అది సక్రమంగా అమలు జరగదని, పండిటచెడ్డి చట్టంలాగే తయారవుతుందని స్పష్టంచేసిందికమ్యూనిస్టు పార్టీ అలాగే ఇరవై అంశాల కార్యక్రమం అమలును నీరుగారుస్తూ, గొప్పగా జరిగిపోతున్నట్లు ఆర్భాటాలు చేస్తూ పంచసూత్రాలను బలవంతంగా అమలుపర్చాలని 20 అంశాలను వెనక్కునెట్టాలని చూస్తే కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటించింది. అత్యవసర పరిస్థితిని దుర్వినియోగంచేస్తూ సంజయ్ గాంధీకి ఆరాధనలు చేస్తూ రాజ్యాంగ విరుద్ధమయిన కార్యకలాపాలు సాగిస్తే నిగ్గదీసింది కమ్యూనిస్టుపార్టీ సంజయ్‌గాంధికి 'తాన తందాన' అంటూ ప్రణమిల్లిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యీ విషయాన్ని గుర్తుంచుకోవాలి భూసంస్కరణలు లాంటి చర్య అమలుకు పేద ప్రజలతో కమిటీలు వేయమంటే అంగీకరించని శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ జలగం వెంగళరావు వాగ్దానాలను ఏ మేరకు అమలు జరిపారో లోతుగా ప్రజలు ఆలోచించాలి

ఇక "బొంబాయి ఉద్యమంలో రక్తపుటేరులు పారించిన శ్రీ మొరార్జీదేశాయ్ ప్రజాస్వామ్యం వాక్‌స్వాతంత్ర్యం గురించి బోధిస్తున్నారు మతం మోస్తున్న [illegible] ఒకనాటి శ్రీ మొరార్జీ అధికారం అవునా? కాదా? ముస్లిం తదితర మైనారిటీ వర్గాలకు వ్యతిరేకంగా వాళ్ళ హక్కులను కాలరాయాలని చూసిన భూస్వామ్య శక్తులకు తొత్తులయిన ఆర్. ఎస్. ఎస్., జనసంఘ్ లాంటి వాళ్ళున్న జనతాపార్టీ యీనాడు ప్రజాసమస్యలను పరిష్కరించే వారిలాగా విమర్శలు చేస్తున్నారు

బోనస్‌చట్టం రద్దును ధరల పెరుగుదలను సంజయ్‌గాంధికి బ్రహ్మరథం పట్టడం లాంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలను వ్యతిరేకిస్తూ కనీసం ప్రకటనలయినా చేయలేదెందుకు? ప్రజల ఎన్నో హక్కుల రక్షణకు నిలబడేది జనతాపార్టీ కాదు అందుకే ఎట్టి పరిస్థితులలోనూ జనతా పార్టీ అధికారంలోకి రాకుండా ప్రజలు చూడాలి అలాగే వాగ్దానాలు అమలు పర్చకపోగా, ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక చర్యలు చేపట్టిన కాంగ్రెసుకు నేడున్న మెజారిటీని కుదించటంద్వారా కమ్యూనిస్టుపార్టీ యితర ప్రజాతంత్రశక్తుల ప్రతినిధులను అధిక సంఖ్యలో గెలిపించాలని శ్రీ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు

సభకు ముందు ఊరేగింపుగా వెళ్ళి శ్రీ నీలం రాజశేఖర రెడ్డికి రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయ్ కుమార్‌కు ఘనమైన స్వాగతం యిచ్చారు

సభకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె గురుమూర్తి అధ్యక్షత వహించారు చిట్టివలస తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ టి గున్నారావు సభికులకు స్వాగతం చెప్పారు

శ్రీ వై. విజయకుమార్ కాంగ్రెస్‌పార్టీ, ప్రజావ్యతిరేక విధానాలను విమర్శిస్తూ జనతా పారీ నిజస్వరూపాన్ని బహిర్గతం చేశారు

ధర్మభిక్షం విజయాన్ని కోరుతూ
భువనగిరిలో సైకిల్ ర్యాలీ దృశ్యం

పేదప్రజల ప్రతినిధులైన కమ్యూనిస్టుఅభ్యర్థుల్ని గెలిపించండి

ఒంగోలునియోజకవర్గసభల్లో శ్రీ యల్లమందారెడ్డి పిలుపు

ఒంగోలు, మార్చి 5

దేశ భవిష్యత్తును నిర్ణయించే యీ ఎన్నికలలో పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషిచేస్తున్న శాస్త్రీయ సోషలిజం కొరకు పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలని ఈనెల ఒకటవ తేదీన ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఉదయగిరి తాలూకా వింజమూరులో జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి విజ్ఞప్తి చేశారు

కాంగ్రెసు పాలనలో, ముఖ్యంగా అత్యవసర పరిస్థితిలో జరిగిన అధికార దుర్వినియోగాన్ని వివరించి, దేశంలో పేద ప్రజల జీవన పరిస్థితులు ఏమాత్రంమెరుగు కాలేదని అన్నారు

బ్యాంకుల జాతీయకరణను, రాజభరణాల రద్దును వ్యతిరేకించినవారు, ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికయిన శాసన సభలను రద్దుచేయాలని కోరినవారు ఈనాడు జనతాపార్టీ పేరుపెట్టుకుని ప్రజాస్వామ్యానికి ప్రమాదం యేర్పడిందని యిస్తున్న నినాదం వెనుకగల మోసాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని కోరారు.

సభకు చేనేత కార్మిక నాయకులు శ్రీ దండే చౌదయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. శంకరయ్య, శ్రీ పి లక్ష్మీనరసారెడ్డి స్థానిక నాయకులు శ్రీ బి కోటారెడ్డి ప్రసంగించారు.

ఉదయగిరిలో ఎన్నికల సభ

ఉదయగిరిలో 2వ తేదీ రాత్రి జరిగిన సభలో శ్రీ యల్లమందారెడ్డి, ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితి కాలంలో 5 అంశాల కార్యక్రమం పేరుతో నిర్బంధ కుటుంబ నియంత్రణలో అన్యాయాలను. వాటిని ఎదుర్కొనడానికి కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన పోరాటాన్ని వివరించారు.

ముందుగా ఆత్మకూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి లక్ష్మీనరసారెడ్డి ప్రసంగించారు ప్రజా నాట్యమండలి కళాకారులు శ్రీ కె సి. ఎస్ అమర్‌నాథ్, శ్రీ సాల్మన్ విప్లవ గీతాలు పాడారు

శ్రీ యల్లమందారెడ్డితమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ కాంగ్రెసుఅనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను మితవాద, మతవాద అభివృద్ధి నిరోధక శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న జనతాపార్టీని తీవ్రంగా విమర్శించారు.

కార్మికవర్గ హక్కుల రక్షణకోసం, మైనారిటీల రక్షణకోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న కమ్యూనిస్టుపార్టీని గెలిపించాల్సిందిగా శ్రీ యల్లమందారెడ్డి విజ్ఞప్తి చేశారు.

జిల్లా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ యం. శంకరయ్య కూడా ప్రసంగించారు.

ఉదయగిరి తాలూకాలో ఎన్నికల ప్రచారం

ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గం కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఉదయగిరి, వింజమూరులలో ఎన్నికల కార్యాలయాలు ప్రారంభించి కార్యకర్తలు చురుకుగా పనిచేస్తున్నారు.

ఉదయగిరిలో శ్రీ పి. వేదాచలం నాయకత్వాన శ్రీయుతులు బి. వి చలం, షేక్ లియాఖత్, సరదావి, వెంకటరత్నం, సుధాకర్, మురళి ఒక దళంగా ఏర్పడి ఇంటిఇంటికి తిరిగి ఓట్లను అభ్యర్థిస్తున్నారు ఇలాగే మరికొన్ని దళాలు ఇతర ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నాయి.

వింజమూరులో శ్రీ పి. లక్ష్మీనర్సారెడ్డి నాయకత్వాన ప్రజానాట్యమండలి నాయకులు శ్రీయుతులుసాల్మన్, అమరనాథ్, పార్టీ కార్యకర్తలు శ్రీయుతులు బి కోటారెడ్డి వరదారెడ్డి, కేశవులు, శ్రీ బి బాసులు, రమణయ్య తదితరుల దళం చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రచారంచేస్తున్నది.

ఫిబ్రవరి 28, మార్చి 1, 2 తేదీల్లో శ్రీ యల్లమందారెడ్డి ఉదయగిరి తాలూకాలో దాదాపు 40 గ్రామాలలో ఓటర్లను కలుసుకున్నారు

నియోజకవర్గంలో అన్ని చోట్లా కార్యకర్తలు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని దీక్షతో నిర్వహిస్తున్నారు.

ఒంగోలు తాలూకాలో సైకిల్ ర్యాలీ

ప్రకాశం జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వై బి శంకరరావు శ్రీ కె ఆంజనేయులు నాయకత్వాన ఈనెల 3వ తేదీన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యల్లమందారెడ్డివిజయాన్ని కాంక్షిస్తూ 30 సైకిళ్ళతో ర్యాలీ జరిగింది

ఈ దళం కండ్లగుంట, బిమ్మవరం, ఓబనపాలెం, నాగులుప్పల పాడు, టి. నిడమానూరు పోతవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం జరిపింది.

జమ్మికుంట గ్రామంలో కాంగ్రెస్ బహిరంగ సభ

జమ్మికుంట, మార్చి 5

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా, జమ్మికుంట గ్రామంలో డాక్టర్ శ్రీ పి. మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఇటీవల ఎన్నికల సభ జరిగింది

స్టేట్ బ్యాంకు ఎదురుగావున్న మైదానంలో ఏర్పాటు చేసిన ఈ సభలో హన్మకొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగించారు

సభను శ్రీ సాయిరెడ్డి ప్రారంభించగా డా॥ మోహన్‌రెడ్డి వందన సమర్పణ చేశారు

పెద్దాపురంలో

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంలోని పెద్దాపురం పట్టణంలో ఇటీవల కాంగ్రెస్ జనతాపార్టీల ఎన్నికల సభలు జరిగాయి

సత్తుపల్లి తాలూకాలో సైకిల్ ర్యాలీ

సత్తుపల్లి మార్చి 5

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి భార కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నల్లమల గిరిప్రసాదరావు విజయాన్ని కాంక్షిస్తూ సత్తుపల్లి తాలూకాలో వందమంది కార్యకర్తలు మూడు దళాలుగా ఏర్పడి సత్తుపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట గుమ్ముడువల్లి వేంసూరు కల్లూరు లంకపల్లి ఫిర్కాలలో సుమారు 85 గ్రామాలలో ఈ దళాలు అత్యంత ఉత్సాహకరంగా వారం రోజుల నుండి సైకిళ్ళమీద విస్తృతమైన ప్రచారం గావిస్తున్నారు

దళాలు వెళ్ళిన ప్రతి గామం లోనూ అత్యంత ఆదరాభిమానాలు చూపుతూ ఎర్ర జెండా జిందాబాద్, కంకి కొడవలికే మా ఓట్లు కామ్రేడ్ గిరిప్రసాద్‌ని గెలిపించుకుంటాం అనే నినాదాలు గ్రామాల్లో పేద మధ్య తరగతి రైతులు నినాదాలు యిస్తున్నారు

షేక్ మియాజాని (తా॥ క॥ సమితి కార్యదర్శి) టి వుల్లారావ్ యస్ కె బుజన్, శ్రీ పోలిన వెంకటేశ్వరరావు శ్రీ దొడ్డాకుల నారాయణ పై దళాలకు నాయకత్వం వహిస్తున్నారు

ఎన్నికల కార్యాలయం

విస్సన్నపేట మార్చి 5

విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలోని తిరువూరు తాలూకా చిత్తపూర గ్రామంలో మొన్న కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు

చోడె రామయ్య విజయానికి విస్తృతంగా ప్రచారం

భద్రాచలం, మార్చి 5

భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి శ్రీ చోడె రామయ్య విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం కొనసాగుతోంది

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జిల్లావ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ బి భూపతిరావు, డివిజనల్ పార్టీ కార్యదర్శి వై శ్రీనివాసరావు అభ్యర్థి శ్రీచోడె రామయ్యలు ఇటీవల [illegible] గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు

నాయకులు ఎక్కడికి వెళ్ళినా ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరుస్తున్నది గ్రూపు సభలు పెట్టాలనుకున్న చోట్లలో కూడా బహిరంగ సభలు పెట్టవలసివచ్చింది.

16 గ్రామాల్లోను వేలాది మధ్య తరగతి రైతులను, వ్యవసాయ కార్మికులను కలుసుకున్నారు. శ్రీ రామయ్యను గెలిపించుకోవడానికి గిరిజనులు కృత నిశ్చయం వ్యక్తం చేస్తున్నారు

మార్క్సిస్టుపార్టీ కి అనుకూలంగా వుండే గిరిజనులు మార్క్సిస్టుపార్టీ నాయకులు జనతా పార్టీ గుర్తుకు ఓట్లు వెయ్యమని చేసే ప్రచారముపట్ల ఆగ్రహం చెందుతున్నారు వేస్తే సుత్తీ కొడవలికే వేస్తాం, లేకపోతే పాత గుర్తు కంకి కొడవలికే వేస్తాం తప్ప మరొక గుర్తుకు వేసేదే లేదంటున్నారు

భద్రాచలంలో జరిగిన బహిరంగసభ సందర్భంగా పేద రైతాంగం వ్యవసాయ కార్మికులు, గిరిజనులు అక్కడికక్కడే ఎన్నికల నిధికి రు. 5 వేలు విరాళమిచ్చారు.

బహిరంగసభ

భద్రాచలం బహిరంగ సభలో శ్రీ బి భూపతిరావు ప్రసంగిస్తూ డివిజన్‌లో పార్టీ నిర్వహించిన పోరాటాల గురించి వివరించారు అనంతరం శ్రీపువ్వాడ నాగేశ్వరరావుమాట్లాడుతూ వివిధ పార్టీల తీరుతెన్నులను వివరించి కమ్యూనిస్టు అభ్యర్థిని గెలిపించుకోవలసిన అవసరాన్ని తెలిపారు

శ్రీ శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించారు.

కళాకారుని కానుక

భద్రాచలం టౌను పార్టీ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ ఫొటోగ్రాఫర్ అయిన శ్రీ మోహన్‌రావు శ్రీ చోడె రామయ్య ఫొటోలు తీసి పోలవరం, గోపాలపురం, చింతపల్లి, నర్సీపట్నం, పార్టీ శాఖలకు పోస్టులో పంపారు శ్రీ మోహన్‌రావుకు తన శ్రమకాక ఫోటోల తయారీకి రు. 50 ఖర్చయింది.

కార్యకర్తల చొరవ

తమ తమ ఏరియాల వారీగా బాధ్యతలు స్వీకరించేందుకు, పట్టణం నుండి గ్రామాలకు విద్యార్థి, యువజనులు దళాలుగా బయలుదేరేందుకు భద్రాచలం డివిజన్ పార్టీ సభ్యుల సమావేశంలో కార్యకర్తలు చొరవతో, పట్టుదలతో కార్యక్రమం రూపొందించు కున్నారు

పట్టణంలోనూ ఇంటింటా తిరిగి ప్రచారం చేసేందుకు దళాలుగా ఏర్పడ్డారు.

ఎన్నికల సభలు

తిరుపతి, మార్చి 5

స్థానిక జనతాపార్టీ ఆధ్వర్యాన తిరుపతిలో ఈ నెల ఒకటో తేదీన బహిరంగసభ జరిగింది.

రాష్ట్రీ ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ శ్రీరాములు, జనసంఘ్ నాయకులు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ పి. మునిరెడ్డి, మార్క్సిస్టునాయకులు శ్రీ వి వెంకటప్పయ్య ప్రసంగించారు

జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ బి సుబ్రమణ్యరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

అనంతపురంలో కాంగ్రెస్ సభ

అనంతపురం, మార్చి 5

అనంతపురంలో ఈ నెల ఒకటో తేదీన కాంగ్రెస్ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది

సభకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సభ ప్రధానంగా శ్రీ ఎన్ జి రంగా రాకను పురస్కరించుకొని ఏర్పాటు చేయబడింది సభలో మునిసిపల్‌శాఖ మంత్రి శ్రీ తల్లా సుబ్బారాయుడు, పునరావాసశాఖ మంత్రి శ్రీమతి యం లక్ష్మీదేవి ప్రభృతులు ప్రసంగించారు.

ప్రారంభంలో స్థానిక శాసన సభ్యుడు శ్రీ అనంతం వెంకటరెడ్డి ఉపన్యసించడానికి లేవగానే సభలో అల్లరి ప్రారంభమయ్యింది. కొంతమంది జనతాపార్టీ నినాదాలను ఇస్తూ కేకలు వేయడం జరిగింది

శ్రీ వెంకటరెడ్డి రెచ్చిపోవడంతో అల్లరి జాస్తి అయ్యింది ఆయన కూర్చున్న తరువాత మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి సభలో అల్లరి జరుగుతూ వుండగానే ఉపన్యాసం ప్రారంభించడం, ముగించడం కూడా జరిగిపోయింది ఆ తరువాత కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి పుల్లయ్య, శ్రీ ఎన్. జి రంగా ప్రసంగించారు

సభ జరుగుతున్నంతసేపు అల్లరి జరుగుతూనేవుంది. ఒక దశలో మంత్రి శ్రీ తల్లా సుబ్బారాయుడు లేచి అల్లరి చేయవద్దని కోరినప్పుడు మరింతగా కేకలు వేయడం జరిగింది.

సెక్సుహాస్పటల్
సంప్రదించండి!
డా.A.పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.E.N.F.U.(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, విజయవాడ-2 (A.P.)
సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స గలదు


ఆరోగ్యవంతమైన చిగుళ్ళకు మరియు దంతములకు

మెడిమిక్స్ ఆయుర్వేదిక్ టూత్ పౌడర్
ఇది మెడిమిక్సు సబ్బు తయారు చేయువారి మరొక తయారీ
CHOLAYIL PHARMACEUTICALS
1, Palayakara Street, Madras-600023.
SUBHODAYA


చర్మ వ్యాధులకు

మెడిమిక్స్ ఆయుర్వేద టాయిలెట్ సబ్బు
మెడిమిక్స్ టాయిలెట్ సబ్బు
SUBHODAYA
CHOLAYIL PHARMACEUTICALS
1, PALAYAKARA STREET, MADRAS-600 023
ప్రభాకర ఏజన్సీస్,
బ్రాహ్మిన్ స్ట్రీట్, విజయవాడ 1.
ఫోన్ నెం 74621.

సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారి కార్యాలయము, నాగార్జునసాగర్ కెనాల్స్‌సర్కిల్, జగ్గయ్యపేట-521175, కృష్ణాజిల్లా

చిట్ టెండరు నోటీసు

నెం. 61/76-77 తేది 28—2—77

ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు I, II, III తరగతుల పి డబ్లు డి రిజిష్టర్డ్ కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థలనుండి 31-3-77 సాయంత్రం 4.00 గంటల వరకు కోరబడుచున్నవి అదేరోజు సాయంత్రం గం. 4.15 ని॥ లకు అప్పటికి హాజరైన కాంట్రాక్టర్ల సమక్షంలో తెరువబడును.

[illegible]	పని పేరు	[illegible]	[illegible]	[illegible]	కాంట్రాక్టు కాలం		కాంట్రాక్టు పద్ధతి
					ప్రారంభ తేది	పూర్తి చేయ వలసిన తేది	
1	2	3	4	5	6	7	8
1	సి హెచ్ 7 00 నుండి సి.హెచ్. 47 00 వరకు చెరువుమాధవరం టాంకునకు రివిట్ మెంటు నిర్మాణము	2,56 లక్షలు	3 840/-	20/-	15-4-77	15-7-77	ఎల్.ఎస్.
2	సి.హెచ్. 47 00 నుండి సి హెచ్. 105 00 వరకు చెరువుమాధవరం టాంకునకు రివిట్‌మెంటు నిర్మాణము	3 32 లక్షలు	4,980/-	20/-	15-4-77	15-7-77	ఎల్.ఎస్
3	బ్లాకునెంబరు 19లో, 19 మేజర్ క్రింద జగ్గయ్యపేట మైనర్‌కొరకు సి హెచ్ 38 60 వద్ద అక్విడక్టు నిర్మాణము.	45 000/-	675/-	50/-	15 4-77	15-7-77	ఎల్ ఎస్.

పైన తెలిపిన ఎర్నెస్టు మనీ డిపాజిట్‌కు అదనంగా గెలుపొందిన టెండరు దారు అగ్రిమెంటు సమయంలో ఇ యం డి లో 2/3 వ వంతుకు సరిపోను బ్యాంకు గ్యారంటీని దాఖలు చేయాలి

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు 21-3-77 వరకు స్వీకరించబడును ఆ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

టెండరు షెడ్యూళ్ళు 22 3-77 నుండి 25 3 77 వరకు సప్లయిచేయబడును టెండరు షెడ్యూళ్ళ ఖరీదు తిరిగి ఇవ్వబడనిది పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎన్ ఎస్. ప్రాజక్టు, జగ్గయ్యపేటవారిపేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, జగ్గయ్యపేటలో చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్ట్ తీసి దరఖాస్తుకు జతపరచి పంపాలి టెండర్లు పోస్టుద్వారా పంపబడవు పోస్టుద్వారా కావలసినవారు అదనంగా పోస్టలు చార్జీల క్రింద రు 5/- లు చెల్లించాలి ట్రాన్సిట్‌లోపోయిన లేక ఆలస్యం జరిగిన క్రింది సంతకం దారు బాధ్యులుకారు

ఎట్టి కారణము తెలుపకనే ఏ ఒక్క టెండరునైనా లేక అన్ని టెండర్లు నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎన్ ఎస్ కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట వారికి కలదు.

జగ్గయ్యపేట.
తేదీ 28—2 77

సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఎన్ యస్ సి సర్కిల్,
జగ్గయ్యపేట

విశాలాంధ్ర
ఆదివారం అనుబంధం

ప్రజా సేవలో గత ఆరేళ్లలో కమ్యూనిస్టుపార్టీ విశిష్ట పాత్ర

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటం

అత్యవసర పరిస్థితి కాలంలోనేకాకుండా, అనేక సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టుపార్టీ ప్రజల కోర్కెలకోసం ఎన్నో విరువులేని పోరాటం జరిపింది 1971లో లోక్‌సభ ఎన్నికల అనంతరం ఆరు సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సంఘాలు నిర్విరామంగా అనేక పోరాటాలు, ఉద్యమాలను నిర్వహించాయి ఆ పోరాటాలలో ఇతర అంశాలతో పాటు ముందుకు వచ్చిన కోర్కెలు భూగరిష్టపరిమితి చట్టాల అమలు, వ్యవసాయ కార్మికులకుగు వేతనాలు, రైతాంగానికి గిట్టుబాటు ధరలు, పట్టణ ఆస్తులపై పరిమితి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థవిస్తరణ, పటిష్టవంతం చెయ్యడం, ఆహార ధాన్యాలు తదితర అత్యవసరవస్తువుల టోకు వ్యాపారం స్వాధీనం జౌళి చక్కెర, జనపనార మిల్లులు, విదేశీ మందుల పరిశ్రమల జాతీయకరణ కార్మికుల బోనస్, వేతనాలు, 18 సంవత్సరాల వయస్సు వారికి వోటింగు హక్కు, మహిళలకు సమాన హక్కులు

1971 ఎన్నికల తదనంతర తూర్పు బంగ్లాదేశ్ విముక్తి పోరాటంపట్ల సంఘీభావ పోరాటంలో పార్టీ పూర్తిగామునిగి వుంది ఆ పోరాటంకొరకుపటిష్టవంతమైన ప్రభుత్వ నైతిక పాదార్థిక సహాయంకోసం కృషి చేస్తూనే భారత కమ్యూనిస్టుపార్టీ స్వయంగా విముక్తి దళాలకు నిధులు, తదితర పాదార్థిక సహాయం వసూలు చేసింది దానితోపాటు మన ప్రజల జీవన, పనిపరిస్థితులకోసం పార్టీ పోరాటాలు నిర్వహిస్తూనే వుంది.

వాగ్దానాల అమలు దినం

పార్టీ పిలుపు మేరకు, దేశ వ్యాపితంగా జూన్ 1 వ తేదీన "వాగ్దానాల అమలు' దినం జరుపబడింది ఆ ఉద్యమంలో భాగంగానే ప్రధాని ఇంటివద్ద ఢిల్లీశాఖ బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపింది దొంగ నిలవదారులకు, దొంగవర్తకులకు సహాయపడే బ్యాంకుల ఋణ విధానంలో మార్పు తీసుకురావలసిందిగా డిమాండుచేస్తూ నవంబరు 10న చైర్మన్ ఎస్ ఎ డాంగే నాయకత్వాన రిజర్వుబ్యాంకుకు ఎదురుగా ప్రదర్శన నిర్వహించబడింది భారత కమ్యూనిస్టుపార్టీ పెరిగి పోతున్న ధరల సమస్యను లోక్‌సభకు తీసుకువెళ్ళింది

1971 డిసెంబరులో బంగ్లా దేశ్ విముక్తి జరిగింది. 1972 వ సంవత్సరం తొలి మూడు మాసాల్లో జరిగిన శాసన సభల ఎన్నికల పోరాటంలో అభివృద్ధి నిరోధక శక్తులు తిరిగి తీవ్రంగా దెబ్బతినిపోయాయి

1972 మే దినోత్సవం నాటికి పార్టీ ఎ ఐ టి యు సి ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తోంది జూలై 26 వ తేదీన భూసంస్కరణలను పటిష్టవంతంగా అమలు జరుపవలసిందిగా కోరుతూ హైదరాబాదులో బ్రహ్మాండమైన ప్రదర్శన నిర్వహింపబడింది పాట్నాలో సెప్టెంబరు 21వ తేదీన ఐదు లక్షల మందితో జరిగిన ప్రదర్శనలో భూసంస్కరణలు, తదితర సమస్యలు శక్తివంతంగా ప్రతిపాదించబడ్డాయి ఆగస్టులో జరిగిన పార్టీ జాతీయ సమితి సమావేశంలో 1971 లో చేసిన వాగ్దానాలనుండి జరుగుతున్న తిరోగమనానికి వ్యతిరేకంగా పోరాటం జరపవలసిందిగా పిలుపిచ్చింది,

జాతీయ సత్యాగ్రహం

అక్టోబరులో భారత కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సంఘాలు ధరల పెరుగుదలను అరికట్టేందుకు జాతీయ సత్యాగ్రహం జరిపాయి ఈ సత్యాగ్రహంలో పార్టీ అగ్రనాయకులతో సహా మూడు లక్షలకు పైగా వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1 32 లక్షల మంది వాలంటీర్లు అరెస్టు చెయ్యబడ్డారు.

ఈ సత్యాగ్రహం అనంతరం ప్రభుత్వం గోధుమ టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుంది కాని దాన్ని భూస్వాములు, వ్యాపార ముఠా విచ్ఛిన్నం చేసింది దానితో ప్రభుత్వం దానికి స్వస్తి చెప్పింది క్రమబద్ధమైన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకై పార్టీ పోరాటం కొనసాగిస్తూనే వుంది

నవంబరు 13 వ తేదీన నూనె జాతీయకరణ దినం జరిపింది అప్పుడు ప్రభుత్వం ఆ కోర్కెను అమలు జరపలేదు కాని - 1974 జనవరిలో ఎస్సో కంపెనీనిస్వాధీనం చేసుకుంది 1976 జనవరిలో బర్మాషెల్, 1976 డిసెంబరు కాల్టెక్స్‌ను స్వాధీనం చేసుకోవడంద్వారా యావత్తు నూనె పరిశ్రమను ప్రభుత్వ రంగంలోకి తీసుకురావటం జరిగింది

ఎ ఐ టి యు సి. తో సహా ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు డిసెంబరు 15 వ తేదీన చక్కెర మిల్లుల జాతీయకరణ దినం జరిగింది దేశవ్యాపితంగా సభలు, ప్రదర్శనలు జరిగాయి.

ఢిల్లీ ఛలో — మహోద్యమం

1973 వ సంవత్సరం మరిన్ని పెద్ద పోరాటాలతో ప్రారంభమైంది. మార్చి 27 వ తేదీన రాజధానీ నగరం "ధరలు తగ్గించాలి ఉద్యోగాలు యివ్వాలి. వేతనాలకు హామీ యివ్వాలి భూసంస్కరణలు అమలు జరపాలి" అనే ప్రజల నినాదాలతో మారుమ్రోగిపోయింది "ఢిల్లీ ఛలో" ఉద్యమంలో యిదే ప్రధానాంశం ఢిల్లీ నగర వీధులలో ఎర్రజెండా క్రింద ఐదు లక్షల మందికి పైగా ప్రజలు మహా ప్రదర్శన జరిపారు 1 5 కోట్ల ప్రజలు సంతకాలు చేసిన ప్రజల కోర్కెలతో కూడిన మెమొరాండం పార్లమెంటుకు సమర్పించబడింది.

తర్వాతబందులు జరిగాయి జూన్ 7 వ తేదీన బీహారు బంద్ జూన్ 23 న బెంగుళూరులో లక్షమంది ప్రజలతో ప్రదర్శన, జూన్ 30 న బెంగుళూర్ బంద్ జరిగాయి జూలై 21 వ తేదీన కటక్ బంద్, జూలై 27 న పశ్చిమబెంగాల్ బంద్, ఆగస్టు 7 న విజయవాడలో హర్తాళ్, ఆగస్టు 24 వ తేదీన ఆంధ్రప్రదేశ్ బంద్ జరిగాయి. సెప్టెంబరు 13 న తమిళనాడుబంద్, నవంబరు 6 న ఢిల్లీలో బంద్ జరిగింది.

దొంగ నిల్వల వెలికితీత

అదే సంవత్సరం ఆగస్టులో దొంగ నిలవల వెలికితీత ఉద్యమం నిర్వహించబడింది పార్టీ, ప్రజాసంఘాల వాలంటీర్లు అత్యవసర వస్తువుల నిలవలను పట్టుకొని, తాళాలు పగులగొట్టి, వాటిని న్యాయమైన ధరలకు ప్రజలకు పంపిణీ చేశారు అరెస్టులు లాఠీ ఛార్జీలు నిర్బంధకాండను ధిక్కరించి యీ ఉద్యమం నిర్వహించబడింది సుమారు 3 లక్షల క్వింటాళ్ళ ఆహారధాన్యాలు, 70 వేల టన్నుల వనస్పతి ఖాద్యతైలాల డబ్బాలు, 10 వేలబస్తాల చక్కెర వెలికి తీయబడ్డాయి.

పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యులు ప్రజల కోర్కెలను ప్రతిధ్వనింపచేశారు ఏప్రిల్ నెలలో రాజ్యసభలో శ్రీభూపేష్ గుప్త లోక్‌సభలో శ్రీ హిరేన్ ముఖర్జీ, "మీసా"ను ఖండిస్తూ, దీనిని ఉపసంహరించాలని కోరారు. మే నెలలో తిరిగి శ్రీ భూపేష్ గుప్త రాజ్యసభలో అత్యవసర పరిస్థితి (విదేశాలకు సంబంధించి) "మీసా"ను కూడా ఉపసంహరించాలని కోరారు. జూలై నెలలో ఇంద్రజిత్‌గుప్త అధిక ధరల సమస్యపైన, ఆహార సమస్య అవకతవకలపైన వాయిదా తీర్మానాలను ప్రతిపాదించారు నవంబరు నెలలో ఈ సమస్యలపైన శ్రీ ఎస్. ఎమ్ బెనర్జీ ఆందోళన కొనసాగించారు.

దేశవ్యాపిత నిరసనదినం

1974 సంవత్సరంలో వరుసగా అనేక "బంద్"లు జరిగాయి 'కబుర్లు కట్టిపెట్టండి రేషన్లు యివ్వండి" అన్న నినాదం దేశమంతటా మారుమ్రోగింది. జనవరి 2వ తేదీన మహారాష్ట్ర బంద్, జనవరి 9వ తేదీన పంజాబ్ బంద్, జనవరి 21న బీహార్ బంద్ మార్చి 2వ తేదీన రాజస్థాన్ బంద్ జరిగాయి.

ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించ సాగింది జనవరి 20 వ తేదీన న్యూఏజ్ పత్రిక 'ప్రభుత్వం కార్మిక వర్గంపై కఠిన విధానాలను అవలంబించుతూంది' అన్న శీర్షికతో వ్యాసం ప్రకటించింది ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరికి నిరసనగా విస్తృతంగా సమ్మెలు జరిగాయి కమ్యూనిస్టుపార్టీ ఎ ఐ టి యు. సి. ఈ నిరసన ఉద్యమాలకు నాయకత్వం వహించాయి

ఫిబ్రవరి 10 వ తేదీన న్యూఏజ్ ఇలా ప్రకటించింది "ఢిల్లీ బొంబాయి, కలకత్తా, మద్రాసు, బెంగుళూరులలో సమ్మెల వెల్లువ విజృంభించుతూంది"

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల మధ్య ఐక్యత పెంపొందింది మే 3 వ తేదీన దేశ వ్యాపితంగా వామపక్ష శక్తులు నిరసన దినాన్ని జరిపాయి. సభలు, ప్రదర్శనలు దేశమంతటా జరిగాయి భారత రాజధాని ఢిల్లీలో ఒక రోజు బందు జరిగింది

"సంపూర్ణ విప్లవానికి వ్యతిరేకంగా పోరాటం"

వామపక్ష శక్తులమధ్య ఏర్పడుతున్న ఐక్యత చూసి మితవాద అభివృద్ధి నిరోధకులు వణకసాగారంభించారు అందుచే దీనిని దెబ్బకొట్టాలని నిశ్చయించారు. అతివాద విచ్ఛిన్నకర ధోరణి వీరికి సాయపడింది 'ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని కూలదోయాలని, లోక్‌సభను రద్దు చేయాలని అఖిలపక్ష జాతీయ ప్రభుత్వం ఏర్పరచాలని' అంటూ మధులిమాయే మతవాద పక్షాలకు తన 'అప్రతిష్టాకరమైన' ఉత్తరం వ్రాశాడు ఇట్టి పరిస్థితుల్లో కమ్యూనిస్టుపార్టీ తన కాళ్ళమీద తాను నిలబడి ఒక వైపున ప్రజలకోర్కెలకోసం పోరాటం, మరో వైపున మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు సాగించిన 'పార్లమెంటుయేతర దుష్టకార్యక్రమాన్ని వ్యతిరేకించుతూ పోరాటం రెండూ కూడా సాగించవలసి వచ్చింది

అంతేకాదు 1972-1973-1974-1975 సంవత్సరాలలో కమ్యూనిస్టుపార్టీ మరో పోరాటాన్ని కూడాచేయవలసి వచ్చింది అది దేశ ఐక్యతకోసం సమగ్రత కోసం, ప్రజాస్వామ్య ఆధారాన్ని సంస్థలను రక్షించడంకోసం జరుపవలసి వచ్చినపోరాటం సామ్రాజ్యవాదం తోడ్పాటుమద్దతులతో విజృంభించే మితవాద, మతవాద అభివృద్ధి నిరోధకులకు, జాతీయ దురహంకారానికి వ్యతిరేకంగా జరుపవలసిన పోరాటం. 'భారతదేశంలో వంద బంగ్లాదేశ్‌లను సృష్టించాలి" అని అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ బంగ్లాదేశ్ విమోచన పోరాట సందర్భంలో అన్నారు ఈ ప్రమాదకర ప్రయత్నాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అగ్రశ్రేణిలో నిలబడినది తన పార్టీయే అయినందుకు కమ్యూనిస్టుపార్టీ గర్విస్తోంది.

విచ్ఛిన్నకర, వేర్పాటు అల్లర్లకు వ్యతిరేకంగా

అస్సాంలో జరిగిన బెంగాలీ భాషా వ్యతిరేక కొట్లాటలు, ఒరిస్సాలో చెలరేగిన బెంగాలీ వ్యతిరేక దాడులు డి యం కె సాగించిన ప్రాంతీయతత్వ ఉద్యమం, తమిళనాడులో జరిగిన మళయాళీ వ్యతిరేక అల్లర్లు, అకాలీ మతోన్మాదం, మణిపూరి వేర్పాటు తత్వం ఈ అన్ని ప్రమాదాలను యెదుర్కొని పోరాటంలో కమ్యూనిస్టుపార్టీ ప్రథమశ్రేణిలో నిలబడింది

ఆంధ్రప్రదేశ్‌ని చీల్చడానికి ఆంధ్ర ప్రత్యేకవాదులు తమ హింసాపూరితమైన ఆందోళనను ప్రారంభించినప్పుడు (ముదిర్చి పెట్టిన కోస్తా ప్రాంతానికి "స్వాతంత్ర్యం" సయితం వారు సూచించారు) ఈ ప్రమాదాన్ని ఎదుర్కొన్నది కమ్యూనిస్టుపార్టీ. ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రమే దీన్ని ఎదుర్కొంది రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసుకున్న అత్యధిక మెజారిటీ మాయమైపోయింది. పరిపాలనాయంత్రాంగమే మూగపడింది. అప్పటి హోంమంత్రి పేర్కొన్నటుగా మనపార్టీ ఒక శిలలా నిలబడి చీలికవాదులను వెనక్కి నెట్టివేసింది. ఆ వూపు దిశమారింది అప్పుడు మాత్రమే కాంగ్రెసులోని విభాగాలు పోరాటంలో చేరాయి అయితే అనేకమంది చీలిక నాయకులు మంత్రిపదవుల్లోనూ, కాంగ్రెసులోని యితర స్థానాలలోనూ అనేక పదవుల నలంకరించివుండటాన్ని గమనించవచ్చు

అభివృద్ధి నిరోధకులు "సంపూర్ణ విప్లవం" పేరుతో రాజ్యాంగేతర పద్ధతుల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకో దానికి కుట్ర పన్నినప్పుడు అప్పుడుకూడా దానికివ్యతిరేకంగా నిలబడింది కమ్యూనిస్టుపార్టీయే

బీహార్ కాంగ్రెస్ శాసనసభ్యులుబలవంతంగా రాజీనామా చేయించడం ద్వారా అసెంబ్లీని రద్దుచేయించాలని జయప్రకాశ్ నారాయణ్ ప్రజాతంత్ర వ్యతిరేక పిలుపిచ్చినప్పుడు కాంగ్రెసు పూర్తిగా అయోమయంలో వుంది కాంగ్రెస్‌లో నగరంగానికి జె.పి ఎడలా అతని సంఘర్షణసమితి కుర్రవాళ్ళ ఎడలా సానుభూతి వుంది ప్రభుత్వం నిష్క్రియా పరత్వంలో గడ్డకట్టుకు పోయింది కేవలం కమ్యూనిస్టు పార్టీ ఒక్కటి మాత్రమే స్పష్టంగా, బహిరంగంగా దాన్ని వ్యతిరేకించింది, దీనికి వ్యతిరేకంగా వెంటనే కార్యరంగంలోకి దూకింది ఆ ఉద్యమం తగ్గుముఖంపట్టే దశలో మాత్రమే, ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి సామ్రాజ్యవాదుల అండదండలతో మితవాద శక్తులు పన్నిన కుట్రను ఓడించేందుకు కమ్యూనిస్టుపార్టీతో కలసి పనిచేయడానికి కాంగ్రెస్ ముందుకొచ్చింది

బీహారులో యీ ఉద్యమం అణగదొక్కబడినప్పటికీ, జె పి అతని సహచరబృందాలు కూడా తమ కార్యకలాపాలను విస్తరింపజేశారు జాతి అస్థిరీకరణకు గురిచేసి, ప్రభుత్వాన్ని బలప్రయోగంతో గద్దెదించాలని చూశారు అత్యవసర పరిస్థితి ఈ కుట్ర అమలుజరుగక ముందే కొట్టిన దెబ్బ అనుకునే కమ్యూనిస్టుపార్టీ దాన్ని బలపర్చింది.

కాని ప్రజల పని, జీవన పరిస్థితులు మెరుగుపడేందుకై జరపాల్సిన పోరాటాన్ని ప్రక్కకు పెట్టలేదు ఈ పోరాటం మితవాదుల నీచమైన ఎత్తుగడలకు వ్యతిరేకంగానూ. ప్రజల కోర్కెల సాధనకు అనుకూలంగానూ జరిపే ఉమ్మడి పోరాటం అయింది. 1974 జూన్ 3 నాడు పాట్నాలో పార్టీ ఒక గొప్ప ప్రదర్శనను నిర్వహించింది దీనిలో మూడు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు.

అక్టోబరు 8 న లూధియానాలో పెద్ద బహిరంగసభ జరిగింది నవంబరు 3 న ఢిల్లీలో ప్రదర్శన జరిగింది "సంపూర్ణ విప్లవానికి" కోట అయిన పాట్నాలో నవంబరు 11 నాడు ఎర్ర జెండా ఆధ్వర్యంలో మళ్ళీ జరిగిన ప్రదర్శనలో 5 లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు డిసెంబరు 10 నాడు రాజధానిలో యువజనులూ, విద్యార్థులూ ఒక పెద్ద ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శనలు 1975 లో కూడా కొనసాగాయి మార్చిలో కలకత్తా లోనూ, మార్చి 21 న జైపూర్‌లోనూ ఏప్రిల్ 9 న బెంగుళూరులోనూ, ఏప్రిల్ 20 న భువనేశ్వర్ లోనూ ప్రదర్శనలు, బహిరంగసభలు జరిగాయి

ప్రజాతంత్ర పురోగమనం కోసం

అభివృద్ధి నిరోధకుల కుట్రలకు వ్యతిరేకంగా పార్టీ రణరంగంలో వున్నప్పటికీ 1974 ఆగస్టు సెప్టెంబరులలో అధిక ధరలకు వ్యతిరేకంగా పెద్దపోరాటాన్ని నిర్వహించింది ఆగస్టు 21 న దేశవ్యాపితంగా ప్రదర్శనలూ. బహిరంగ సభలూ జరిగాయి ఆగస్టు 23 నుండి 31 వరకూ దొంగ నిల్వల వెలికితీత కార్యక్రమం కొనసాగింది. సెప్టెంబరు 2 4 తేదీలలో దేశవ్యాపితంగా ధరల అదుపుకై డిమాండ్ చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలను ఘెరావో చేయడం జరిగింది.

1975 లో ధరలు తగ్గుముఖంపట్టాయి 1976 ప్రారంభంలో ధరల అదుపు కొంత స్థిరం అయింది. కాని తర్వాత మళ్ళీ ధరలు పెరగసాగినప్పుడు - కమ్యూనిస్టుపార్టీ మాత్రమే ఆ విషయాన్ని తీసుకొంది బడ్జెట్టు ప్రతిపాదన విషయంలో మళ్లీ ధరలు పెరిగే ప్రమాదంగురించి కమ్యూనిస్టుపార్టీ హెచ్చరించింది. గుత్తాధిపతులను సముదాయించడంవల్ల కేవలం వారి ఆకలి మరింత పెరుగుతుందని పార్టీ చెప్పింది. సరిగ్గా అదే జరిగింది.

ధరలు పెరుగుతున్న సూచనలను మొట్టమొదట గమనంలోకి తీసుకున్నది కమ్యూనిస్టు పార్టీయే మే 9 వ తేదీన వెలువడిన న్యూఏజ్ పత్రిక ధరల పెరుగుదల 2 పాయింటు వుండటాన్ని పేర్కొని ఇది ఒక ధోరణి కాదు గదా ? అని ప్రశ్నించింది జూన్, జూలై లలో యీ ధోరణి కొనసాగుతోందని అది పేర్కొంది సెప్టెంబరు 12 న ఆహార ధరలు పెరిగిపోతున్నాయని హెచ్చరించుతూ ఈ ధరల పెరుగుదలను అరికట్టవలసిందిగా డిమాండు చేసింది ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను విస్తరించి, బలపరచాలని, అత్యవసర వస్తువులను సహేతుకమైన ధరలకు పంచాలనీ కోరింది

కాని ప్రభుత్వం అటువంటిదేమీ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వాలకు టెలిగ్రాములు పంపడం అధిక లాభార్జనపరులకు తీవ్రమైన హెచ్చరికలు చేయడం మినహా, అధిక ధరలను అరికట్టడానికి మరేమీ చేయలేదు అక్టోబరు 3 వ తేదీన న్యూఏజ్‌లో టోకు ధరల సూచి 315 7 ఉన్నదనీ. అంటే గత ఆరునెలల్లో 12 శాతం ధరల పెరుగుదల జరిగిందని తెలియజేశారు

1973 అక్టోబరులో సమావేశమయిన పార్టీ కేంద్ర కార్యవర్గం, అత్యవసర పరిస్థితిలో సాధించిన ప్రయోజనాలను, ముఖ్యంగా ఆహార రంగంలో కొన్ని ప్రతికూల లక్షణాలు ఎట్లా తుడిచిపెడుతున్నాయో నొక్కి చెప్పింది నవంబరు 15 నుండి డిసెంబరు 31 వరకూ అధిక ధరలు, తదితర ప్రజా సమస్యలపై దేశవ్యాపిత ఉద్యమానికి పార్టీ పిలుపిచ్చింది

ఐదు డిమాండ్‌లు

డిసెంబరు 6 న ధరలు అదుపులో పెట్టాల్సిన జరూరు అవసరాన్ని, నొక్కి చెబుతూ కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాలు ఒక సంయుక్త ప్రకటన చేశాయి. దీని నిమిత్తమై ఐదు డిమాండ్లు చేశారు. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను విస్తరించచేయాలి. ఆహార ధాన్యాలు, తదితర వస్తువుల టోకు వ్యాపారం జాతీయంచేయాలి. రైతులకు గిట్టుబాటు ధర గ్యారంటీ చేయాలి. కార్మికులకు బోనస్ గ్యారంటీ చేయాలి. లాకౌట్, లేఆఫ్‌లు జరగకుండా చూడాలి. జౌళి, చక్కెర, జనపనార, విదేశీ మందుల కంపెనీలను జాతీయంచేయాలి.

డిసెంబరు 21 న పార్టీ, ప్రజా సంఘాలు పై డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని ప్రధాన మంత్రికి సమర్పించాయి. ఇదే డిమాండ్లతో రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులకు కూడా మెమొరాండాలివ్వటం జరిగింది.

జనవరి 1 న "ధరల నదుపుచేయండి' అనే నినాదంతో కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సంఘాలు దేశ వ్యాపితంగా మహాసభలు, ప్రదర్శనలూ జరిపాయి ఈ శాంతియుత ఉద్యమానికి సన్నద్ధం అవుతుండగా అనేక మంది పార్టీ కార్యకర్తలు అరెస్టయ్యారు. (యు పి. లో 427 మంది)

బెంగుళూరులో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశం [జనవరి 15, 1977] ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడానికి ప్రణాళికను తయారుచేసింది ఎన్నికల ప్రకటన సమయానికి ఈ ప్రణాళికకు తుదిరూపం యివ్వడానికి ప్రయత్నం జరుగుతోంది

ప్రజల ప్రయోజనం ఎడల దానికున్న అచంచలమైన భక్తి శ్రద్ధలకూ వారి డిమాండ్లకోసం, వారి జీవన పరిస్థితుల మెరుగుదల కోసం-పార్లమెంటు లోపలా, బయటా కూడా రాజీలేని పోరాటానికి నిదర్శనం భారత కమ్యూనిస్టు పార్టీ గత ఆరేళ్ళ మహోజ్వల చరిత్ర

వేమన-తాత్త్విక చింతన

శ్రీ వై సి వి. రెడ్డి

అయ్యో పాపం మానవుడు మానవుడుగా మన లేక పోతున్నాడే అన్న తీవ్ర భావనలో వేమన తాత్విక చింతన మొదలైంది

ఎందుకిట్లా అయింది అన్న ఆవేదన ఏమిటి కారణం అన్న పరిశీలన - వేమన ముందున్న సమస్య

వేమన కాలంలో - మానవులు మూఢాచారాలలో మునిగి తేలుతున్నారు అప్పటి రాజులు - అంతకు ముందున్న రాజులు - వారి వారి రాజ్యాల విస్తరణ కోసం - మతాలనూ - మత గురువులనూ ఆశ్రయించి గుడ్డిగా అనుసరించాలన్న పద్ధతులను - బోధించి ప్రజలను - జోకొట్టి దేశంలో నిప్పేదనా - విచికిత్సాలేని వారుగా ప్రజలను చేసి - వారి పబ్బం గడుపుకొంటూ వుండినారు ప్రజల మన్నన లేకుంటే ప్రభుత్వం మనలేదు ప్రజల మన్నన పొందాలంటే - వారికి నచ్చిన లేదా నచ్చ చెప్పగలిగిన - ఒక తంత్రాన్ని లేదా తత్వాన్ని బోధించాల్సివుంది ఆ మొత్తగడలో భాగంగా, "ఇహలోకం చెత్త - ఇక్కడేముంది - సంసారం సాగరం - పరలోకం - సౌఖ్యాలు - ముక్తి - పునర్జన్మ లేనిముక్తి - ప్రాప్తించాలి - మనం అంతా ప్రయత్నించాలి' అన్న ఊహాపోహలను ప్రతి మతం బోధించింది పరలోక సుఖాలకై వచ్చిన వరాలుగా మన పురాతన సాహిత్యం అంతా సృష్టించబడింది.

అనాటి నీతులూ - ధర్మాలూ - అన్నీ మతం చుట్టూరా తిరిగి, రాజ్యంచుట్టూ - తిరుగుతాయి ఆ క్రమంలో ప్రజలు కొట్టుకొని పోయినారు పిల్ల పిల్ల పర్యంతం ఆ నీతులూ - ధర్మాలూ - మానవ జీవితంలో భాగాలైపోయినాయి

అన్ని ధర్మాలూ - అన్ని నీతులూ. ఆకలి మంటల్లో కాలిపోతాయేమో - అన్న భయంతో - రాజులూ, రాజ గురువులూ - మత గురువులూ - అదే పనిగా, ధర్మకోటకు నడుం గట్టినారు, పరలోక సౌఖ్యాల ప్రాభవాన్ని సృష్టించినారు చెవిలో యిల్లు గట్టుకొని చెప్పినారు. ప్రజలూ - అజ్ఞానంతో ఆమోదించినారు, అనుసరించినారు. వ్యతిరేకంగా ఎవరు చెప్పినా వాన్ని నాస్తికుడుగానో లేక వెట్టివాడుగానో - జముకట్టి - ఆ నాడిరిగా సంఘంలో - చెప్పింది - వాన్ని హింసించే స్థితికి ఎదిగిన కాలంగా తయారు చేసినారు.

ఆ దశలో వేమన, పాత మూఢాచారాలను చెడ తిట్టేటప్పు - ప్రజలు బాగుపడరు - తెలుసుకోలేరు, అని అనుకొన్నారు. యీ లోకంలో వారికి ముఖ్యంగా కావలసినది కూడు, గుడ్డ సంపాదించుకొనిదే సుఖమని తెలిపి అనుకొన్నాడు అదే వేమన ముఖ్యతత్వం.

కష్టం చేయండి ఏదేవుడూ పెట్టడు మతాలూ దెబ్బతో చెయ్యాల్సిన పనిని చేయనీయవు. జోకొట్టుతాయి. చేసిన కష్టానికి తగిన ప్రతిఫలం కోరకుండా చేస్తాయి సకల కర్మకాండలూ మోక్షంపైపు గురిపెట్టివుంటాయి ఎందుకిదంతా మూనాళ్లుండి పోయే దానికి. ఏదో రామా-కృష్ణా అనిదాటు కొందాం అని అనుకొనేటి దానికి దారితీసినాయి. నిర్వీర్యులను చేసినాయి వేదాంతం వెర్రితలలు వేసింది. ఆచారకాండ అందలం ఎక్కింది. వేమన కిదంతా భక్తివెర్రిలో - ప్రళయ మార్గుతూ వుండని తట్టింది, జ్ఞానశూన్యమైన యీ పద్ధతి ఆయనకు నచ్చలేదు తెలిసి తెలియని మూఢ విశ్వాసాల్లో మునిగి పోకండి.అని బోధించేందుకే తీవ్రంగా ప్రయత్నించినారు. అదే ఆయన తాత్విక చింతన కట్టె కొట్టె అయినా బోధించాలను కున్నాడు

'బుద్ధి చెప్పువాడు గుద్దితే నేమయా' అన్న స్థితికి పోయి బోధించాలనుకొన్నాడు.

తన తత్వ బోధకు మతాలూ, మతం పేరుమీదుగా వారిని పోషించే రాజులూ, అజ్ఞాన భూములుగా ఎన్నుకొన్నాడు. రాజులు.రాజ వంశాలు. మనవలె. మన వంశాలవలె సామాన్యమైనవని చెప్పినాడు. వారికి దైవాంశ యివ్వడం పొరపాటని నొక్కి చెప్పినాడు బాగా ప్రచారంలోవున్న రామాయణాన్ని, భారతాన్ని, భాగవతాన్ని, అందులో వున్న నాయకులనూ- వారనుసరించిన, కర్మకాండలనూ. ఏకరువు పెట్టి, సామాన్యులనుసరించే కర్మకాండలనే వారూ అనుసరించారనీ, అందులో ప్రత్యేకతలేదని అడుగడుగునా ఎత్తిచూపించి, విచికిత్సకు దారి చూపినాడు అంతటితోనే ఆగక తీవ్రమైన భావాల్లో చెప్పాలనుకొన్నాడు.

తెలిసిలేనివాడు దేవు డెట్లాయెనా -
రాళ్లు దేవతలైన రాముడు మింగవా -
కొయ్యబొమ్మను తెచ్చి కొట్టిరా వలకను
తలలు బోడులైన తలపులు బోడులా-

అని, అదంతా ఒక పద్ధతిగా వచ్చిన వరాలుగా చిత్రించి. సామాన్యునికి ఒక ధైర్యానిచ్చి - "దేవతలు లేరు. దెయ్యాలూ లేరు. మీ బ్రతుకు మీరు బతకండి. మీకు కావలసినది కష్టపడి సంపాదించుకొని సుఖ పడండి. అడ్డంవచ్చినవారిని - మనకెందుకు వాడికర్మలో వాడు పడిపోతాడులే. మనమెందుకు-వాన్ని దండించాలని అనుకోకండి. అని నిర్భీకంగా - నిర్భయంగా - చెప్పినాడు వేమన,

"సకల తీర్థములను సకల యజ్ఞంబుల
తలలు గొరగకున్న ఫలములేదు"-

ఎందుకు తలలుగొరగాలని- ప్రశ్నించాడు తెలిసి చెప్పలేని చదువు చదువుకాదని ఎలుగెత్తి చాటినాడు. వంచనకూ, మోసపుమాటలకూ, కలవంచపద్దనీ-చెప్పినాడు. ఆయన కసి ఎంతవరకూ పోయిందంటే -పాతమూఢాచారాలను సమ్మతిచేయాలన్న తీవ్రవేదనలో తిట్టి వ్రాసినాడు వ్రాయాల్సి వచ్చింది

విప్రు లెల్ల చేరి వెర్రికూతలు కూసి
పిత్తులిసెడి కాకి పితరుడెట్లాయెనా'

అని సామాన్యుడు చెడిపోతున్నాడేలన్న దయతోనే వ్రాయాల్సి వచ్చింది

వేమనను నాస్తికునిగా - విద్యాద్వేషిగా ముక్కోపిగా, కఠినుడుగా చిత్రించి ఆయన మీద, ఆయన తెలిసిన తపం మీద బురద చల్లేందుకు ప్రయత్నించిన మహానుభావు లెందరో వుండి పోయినారు యిప్పటికీ వున్నారు

సామాన్యుని బాగుచేయాలన్న తపన ఆయనకున్నంత మరెవరికీలేదు 'ఆయనకు కవి హృదయం లేదు కవి కుండవలసిన సౌకుమార్యం లేదు'—అని పెద్దలు విడిచి అన్నారు. ఇది వక్రభాష్యం కవికి ఎవరిమీద ప్రేమా, దయా వుండాలి సామాన్యునిపైన—అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న అతి సామాన్యునిపైన. ఆయన కున్న ఆ అనుకంప — సామాన్యుని, అజ్ఞానంనుండి బయటకి లాగాలని, వారిని బాగుచేయాలని కవికి ఇంతకంటె ఎందుకు ఎక్కువ సామాన్యుని విజ్ఞానవంతుని చేసి — సౌఖ్యాలను స్వంతంగా సంపాదించుకొనేట్లు చేయడంలో వున్నతకన, వారిని చెరచి అజ్ఞానాంధకారంలో త్రోసేవారిపైన కోపంగానూరి విరుచుక పడుతుంది. ఈ న్యాయమయిన కోపాన్ని — కసిని — పైవిధంగా వక్రీకరించి—వృధాద్వేషంగా—కఠినుడిగా, వివేచనలేనివానిగా, నాస్తికునిగా ఊహించువారు యీ కాలంలో కూడా వున్నారు వారినేమని వూహించాలో? మన లాంటి సామాన్యులకు అంతుబట్టదు యిసంతా ఒక కుట్ర అని యెవరికి కూడా తెలియదు.

కోరి విరాగియై - అజ్ఞానంలోపడి కుమిలి పోయే ప్రతివాన్ని చూచి - ప్రతిపల్లెతిరిగి అక్కడ జరుగుతూ వున్న మూఢ నమ్మకాల మూసలోని కుట్రల్ని స్వయంగా చూచి - ఆయా కర్మకాండలను - ఘాటుగా ఖండించినాడు. సామాన్యునిపైన వున్న అపారమైన దయతో ఖండించినాడు అతడా నాస్తికుడు ! అతడా కఠినుడు !

"మతిదలపగ సంసారం
బతిదంతర మెండమావులట్టుల పంచన్
తృప్తిరదు అతి క్షణి కంబులు
గతకాలము మేలు వచ్చుకాలము కంటెన్."

అన్న సిద్ధాంతానికి పూర్తి వ్యతిరేకం వేమన అదే ఆయనతత్వం తెలిపికొనడం రావలసినది రాబట్టుకోవడం — నిర్భయుడుగా వుండడం-మానవునికిముఖ్యలక్షణం. అని. మనకుఅపారదయా సముద్రుడుగా సందేశమిచ్చినాడు వేమన అందుకే ఆయన చెప్పిన భావరూపాల్ని - పొడిగిన పద్య భాగాల్ని సామాన్యుడు మనసులో దాచుకొన్నాడు నోటికి నేర్చుకొన్నాడు. తన పిల్లలకు నేర్పించినాడు తరతరాలుగా ఆయన భావన దానే వచ్చింది. ఈ సంతతావన ఆయన తరువాత తరాలకు ఎంతగానో వుపయోగపడింది. అసంఖ్యాక సంస్కర్తలకు ఊతమిచ్చింది ఎందరినో కట్టిలేపింది ముందుకు సాగేట్లు చేసింది

ఆయన పేరున అదే ముకుటంతో తెలియని శిష్యులు కావచ్చు - తెలిసిన మూర్ఖులు కావచ్చు - వారి వారి భావాలను చొప్పించి పద్యాలల్లి వేమనకొక సిద్ధాంతంచేసు - ఆయన వెర్రివాడు - కాదంటే యోగి - ఆయన కవికాదు - కవిత్వం బంగారు తెలియదు - అని ఎందరో ప్రచారం చేయ ప్రయత్నించినారు గాని, విచిత్రం యిది రుణ చొప్పించిన పద్యభాగాలు సామాన్యునికి వంటబట్టలేదు అదే మన అదృష్టం

వేమనకు దీటెవరురా - యీనేల - వెర్రితనం కొనెనా అన్న భావంతోనే ప్రజలు ఆయన్ను అనుసరిస్తున్నారు



ఈ ఎన్నికలొచ్చాక సభలు జరగడం మామూలైందికదా మీటింగుకి ముందో, వెనకో యేదో కార్యక్రమాలు పెట్టటంవుంది "సాంస్కృతిక కార్యక్రమాలు" అనిదాదాపు అన్ని పార్టీలవాళ్ళూ యేర్పాటు చేస్తూనే వుంటారు. తమ కార్యక్రమాన్ని, తమధ్యేయాన్నీ స్ఫురింపచేసే పాటలూ, గేయాలూ పాడించడమో, నాటికలూ, బుర్రకథలూ, హరికథలూ ప్రదర్శించడమో మామూలు యిలాంటి నిర్దిష్టమైన కార్యక్రమమూ, లక్ష్యమూలేని పార్టీలయితే అలాంటివి వుండవు. కాని తమకి నిర్దిష్ట సాంస్కృతిక రంగం వుండదని— "బుద్ధికాత్మక" కార్యక్రమం యేర్పాటు చేస్తారు అంటే యేవేవో మోహన సినిమా డాంచేతనో, ఎర్రక్కి చేతనో వినోద కార్యక్రమం అన్నమాట! నిజమే మరి రెండు గంటల మీటింగులో జనాన్ని ఉరికే వదిలాక "మాకు ఓటెయ్యండి" అని పూరికే అడిగితేయేంబాగుంటుంది: ఎన్నికల యాక యిప్పుడు తమ చేయుతున్నవి యెన్ని అమలుపరచి జనాన్ని సంతృప్తి పరుస్తారో యేమో! అంచేత వాళ్ళకుణం వుంచుకో కొకుండా యిప్పుడే కొంత "బుద్ధికాత్మక' వినోదంఅంది సైతదోషంమనమీద వుండదు!

కాని కమ్యూనిస్టుపార్టీకి నిర్దిష్ట లక్ష్యం వుంది. సాంస్కృతిక రంగానికి సంబంధించి నిర్దిష్ట ధ్యేయం వుంది. అంచేత కమ్యూనిస్టు పార్టీ యేర్పాటు చేస్తున్న కార్యక్రమాలు ఉద్దేశపూర్వకంగా వుంటాయి చైతన్య ప్రేరకంగా వుంటాయి. యీ ఉద్దేశం అసలు సిసలైన "కళాత్మకవాదు"లకి నచ్చదుకదా! పార్టీప్రచారంకోసం "కళల" చేత వడుపు వృత్తి చేయిస్తున్నారని ఒక "కళాభిమాని" వాపోయాడు.

"ఈ కమ్యూనిస్టులండీ, అన్నీ తమ ప్రచారంకోసమే వాడుకుంటారండి. వాళ్ళ పాటలు, నాటకాలు, బుర్రకథలు యేది చూడండి.-అన్నీ వాళ్ళపార్టీప్రచారంకోసమే ఓ కళా పాడూ యేమీ వుండవు" అన్నాడు తన విమర్శనాత్మక పరిశీలనని క్రోడీకరించి పెట్టినవాడిలా.

"అన్నిటిలోనూ కళ వుందో లేదో నాకు తెలియదుకానండి. కళని ప్రచారంకోసం వాడుకోవడం నేరమా?' అనడిగాను

"ప్రచారం అయితే కళ యెలా అవుతుందండి." అన్నాడు. "ప్రచారంఅయితే కళ అవుతుందని నేనన్నానా! కళని ప్రచారంకోసం వాడుకోవడం తప్పాఅనే నేనంటున్నది" అన్నాను.

"ప్రచారంకోసం అయినప్పుడు కళ వుండదండీ" అన్నాడు కొంత ఆలోచిస్తున్నట్టుగా ముఖంపెట్టి

"యే ప్రచారమూ ఉద్దేశించని బాటి అన్నిటిలోనూ కళ ఓడిపోతున్నట్టు మాట్లాడుతున్నారే" అన్నాను

"కనీసం ప్రచారపు వొకటాడు తరానికి దిగజారడం లేదుకదా!' అన్నాడు, ప్రచారమవేదే మహాపాపమైనట్లు

"అదీ విషయం, అలాచెప్పండి అసలు మీకు ప్రచారమంటే ఒక దుంఖి పాయం వుంది అంచేత తల్లకిందులుగా తిప్పి మాట్లాడుతున్నారు పట్టి వినోదాత్మకంగా వుంటే అనుభూతి లేకుండా అమవుతే అయితే తనకదాదు అక్కర్లేదేమో అలా కానప్పుడు కళ ప్రచారం కోసమైతే తప్పేమిటి ?"

"అసలు కళ అనేదానికి, ప్రచారానికి పొంతన యెక్కడదంటి ?" అన్నాడాయన మళ్ళీ అదేమాట తిరగేస్తూ.

"మీ యీ అభిప్రాయంకూడా ఒక తరహా ప్రచారంవల్ల వచ్చిందే ! తెలుసా ?' అన్నాను.

అన్ని కళలూ ప్రచార లక్ష్యం కలవే. "All Art is Propaganda" యిక్కడ కళలన్నీ ప్రచారంకోసమే అన్నది వుంది కాని ప్రచారంలోకివచ్చేటప్పుడుకూడ అవా కొంచెం గాడి తప్పి వుండవచ్చు అంతమాత్రంచేత ఆ ఉద్దేశ్యమే నేరం అంపోదు .

"పార్టీ వాళ్ళు ఆజ్ఞాపించింది రాయిస్తారండీ అంచేతే వాళ్ళ పుస్తకాలు అలావుంటాయి ! అన్నాడాయన దీంతో ఎన్ని సమర్థించదు కుంటున్నాడో నాకు తెలియలేదు. ఒకరు రాసింది బాగాలేకపోతే అది యేదో ఆదేశం మేరకు అయిం దానివల్లనా ? ఆ రాసిన ఆయన ప్రతిభ అనుకోవచ్చుగా ?

మరి ఇండియా-చైనాయుద్ధ మప్పుడూ, ఇండో-పాక్ యుద్ధమప్పుడూ ఎమర్జన్సీ ప్రకటించినప్పుడూ, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించినప్పుడూ పుంఖానుపుంఖంగా ప్రభుత్వ ప్రచార విభాగంవారు గేయాలు గుప్పించ చేశారు.

చౌ.ఎన్.లైకి గణం కుదరక పోతే "చైన్లా" అనీ, "అత్యయికంపు పరిస్థితి' అనీ కంపుచేసిన రచనలన్నీ యేమిటి ? అవి ఆ దేశం మేరకు రాసినవే ? అక్కడ కళ అనేదియేం మిగిలింది అంచేత విషయం యేమంటే ఒక సాంఘిక సంఘటనకి ప్రేరణపొంది కళాత్మకంగా ప్రతిబింబించ దమూ చైతన్య ప్రేరితం చెయ్యడమూ కళలో భాగమే. మిల్టన్ మహాకవి "దేవుని తలు మానవులకు ఋజువు చెయ్యడం కోసం' పారడైజ్‌లాస్ట్ రాశాడు. నన్నయ గారు వైదిక మత స్థాపనకోసం భారతం తెనిగించాడు.

కళని ప్రజా చైతన్యానికి ఉద్దీపనగా వుంచేటట్లు వాడుకోవడం ఎప్పుడూవుండే. కాని, యీనాడు మల్లారెడ్డి "ఎర్రజెండా అంద వీడద్దు తమ్ముడూ" అంటే కళ పతనమై పోయిందా !

బహూశా పరిశుద్ధత' పోగొట్టుకోవడమేమో! కావచ్చు వర్గ దృక్పథం లేని కళ ఎక్కడుందో వెతకాలి!

గూర్ఖాలు

వాడు మా యెముకల్ని
సున్నంగా చేశాడని
కాదు బాధ,
వాడు మా కండల్ని
ఇటుకలుగా మార్చాడని
కాదు బాధ
వాడు మా రక్తాన్ని
రంగుగ పూయించాడని
కాదు బాధ...
వాడి కా హోదాలు
నిలిపేది మా వాళ్ళు—
అదే కదా అసలు బాధ!

—రావి రంగారావు

ఇల్లు చేరాను

తిరిగి ఇలు చేరాను

ఆశ్చర్యం గొలిపే ఆ పట్టిలో విన్నవే వదిలాను — ఆహ్వానం గొలిపే ఆ వికసిత పుష్పాన్ని ఆఘ్రాణించాను. విచిత్రమైన ఆ పర్వతాల్ని అధిరోహించాను. సంభ్రమం గొలిపే ఆ అడవుల్లో సంచరించాను. విన్నవే ఆ చిత్ర విచిత్ర సంభరితమైన గోళం గాలి పీల్చాను నీరు తాగాను. ఇది కల కాదు. తమాషా కాదు. నా పాదం దృఢంగా భూమిపై ఆని వుంది. అయితే ఇంటికి చేరగనే, వేకువాసిందీ, అనుభూతి పొందింది. అంతా దూరమైపోయిన కలలా వుంది నేను నిజంగా అక్కడికి వెళ్ళానా! నాకే ఆశ్చర్యం వేసింది లేక అదంతా కేవలం నా ఊహా జనితమా ?

ఏది ఏమైనా, నా హామీ ని నెరవేర్చాను నా సాహస గాథలగూర్చి జరిగింది జరిగినట్లుగా యదార్థంగా కాగితం మీద ఎక్కించాను.

గతవారం గూర్చి

గ్రహంలాండ్ నుంచి జేమ్స్ రోక్ దీవి విడదీసే క్రౌన్‌ప్రిన్స్ గుస్తావ్ జల సంధి ఒకసారి అనుకోకుండా గడ్డకట్టుకపోయింది సముద్రంలోకి వేళ్ళటాను మానివేసింది శ్వాస పీల్చుకోడానికి వేల్ చేపలు మంచు గడ్డలోని రంధ్రాల నుంచి తమ ముక్కులు బయటకు పెట్టక తప్పలేదు

బ్రిటిష్ అంటార్కిటిక్ అధిరోహక బృందం సభ్యులకు వేల్ వీపుతట్టే అవకాశం లభించింది.

మంచు కొన్నిపార్లు ఎర్రగాను, పసిమిగాను, ఆకుపచ్చగాను లేక నల్లగానూ వుంటుంది అందులో వుండే అల్గే సూక్ష్మకణాల ప్రభావంవల్లరంగు ఏర్పడుతుంది

కాకసస్ పర్వతాల దక్షిణ పాయలలో 1959 లో ఒకసారి నాలుగు గంటల పాటు నల్లని మంచు ఎడతెరిపి లేకుండా పడింది పర్వతపు ప్రక్కలమున్న తెల్లని మంచుపై 2 అంగుళాల దట్టంగా ఈ నల్లమంచు కప్పింది బాకు, కిషిలి సుంగైత్‌నుండి వీచిన గాలిలోని ధూళి, మసి, బొగ్గుపొడి వల్ల మంచు నల్లగాపడినట్లు వాతావరణ పరిశోధకులు అభిప్రాయపడ్డారు

గమనిక

మాస్కో ప్రగతి ప్రచురణాలయం ప్రచురించిన "ది టాప్సీ-'టర్వీ ప్లానెట్" గ్రంథంలో ఎన్.వ్లాద్‌కోవ్ పొందు పరచిన సాహస గాథల్ని దాదాపు సంవత్సరంగా మీకు అందించాను ఈ వారంతో ఈ శీర్షిక ముగిసింది దీనిపై మీఅమూల్య అభిప్రాయాల్ని దిగువ చిరునామాకు వ్రాయ గోరుతున్నాను "విశ్వంలో వింతలు" విశాలాంధ్ర, మాచవరం పోస్టు, విజయవాడ 520004

— రాప్

"కృష్ణా!" అప్పుడే మేల్కొన్నట్లు కృష్ణ తలెత్తి డాక్టర్ వంక చూశాడు.

"డాక్టర్! మీరుగాని పోలీస్ కేసును క్లోజు చెయ్యలేరు గదా!" అప్పుడే అటు గుర్తుకొచ్చిన కృష్ణ ఆదుర్దాగా డాక్టర్‌ని అడిగాడు.

"కృష్ణా! యిది ఎమ్.ఎల్.సి. కొంతకాలం చెయ్యడం రాజశేఖర గారి ఫ్రెండ్‌గా నా బాధ్యత. ఆ కేసు దీన్నిగురించి నువ్వేమీ [illegible] కవిత ఆత్మహత్య ప్రయ[illegible] గ్రాహెమ్ గోడల్ని దాటి [illegible] కవితకు మెలకువవస్తోంది. [illegible] కండిషన్ క్రిటికల్‌గా వున్న [illegible] లేచి తిరుగుతూంటే మన [illegible] వల్లింది అయిపీ క్రైసిస్‌ని [illegible] అంతేల కవిత లేచి తిర[illegible] అవసరం చూడు. కవిత [illegible] అమ్మాయి బెడ్ మీదుంటే [illegible] రాజశేఖరంగారి [illegible] అత్మ హత్యా ప్రయత్నం కేస్ మాఫ్ చెయ్యడానికి [illegible] గారి ఆప్త మిత్రుడు డాక్టర్ [illegible] కొడుకు లాంటి [illegible] లాయర్ కృష్ణ విశ్వప్రయత్నం!! [illegible] కవర్లమీద ఎడ్రెస్ [illegible] కృష్ణ ఒకటి రాజశేఖరం పేర, ఒకటి తనపేర కృష్ణ గుండె గుభిల్లుమంది కవరు చూడగానే.

"కృష్ణా! మీరు, పద్మావతిగారు కవితకు ధైర్యం చెప్పి సాధ్యమయినంత త్వరలో మామూలుమనిషిని చెయ్యాలి. ముఖ్యంవచ్చి లారిని వదిది. ఆ అమ్మాయికి ఆత్మహత్య చేసుకునేటంత కష్టమేమొచ్చిందో!" మెడలో స్టెతస్కోప్ టేబుల్ మీదుంచి కుర్చీలో వెనక్కి చేరగిలబడ్డాడు డాక్టర్.

"ఏనా... రోజులిలా వున్నాయసలు' బొద్దూరు పిల్లలుకూడా 'ప్రేమ' 'ప్రేమ' అంటూ పిచ్చి వ్యామోహంలో పడడం. ప్రేమ దెబ్బతింటే యిలా ఆత్మహత్య చేసుకోవడం ... ప్చ్! ఈ రోజుల్లో పిల్లల ధోరణి చూస్తుంటే కంపరంగా వుందనుకో!" తనలో మాట్లాడుకుంటున్నట్టుగా అన్నాడు డాక్టర్. డాక్టర్ మాటలకు కృష్ణ ముఖం పాలిపోయింది.

"నేను రాజశేఖరంగారి దగ్గర కూర్చుంటాను డాక్టర్" కవర్లు పదిలంగా పట్టుకుని లేచాడు కృష్ణ.

* * *

అహో! రెండు సంవత్సరాల క్రితం బొంబే ఎయిర్‌పోర్టులో అమెరికా నుంచి తిరిగి వస్తున్న రాజశేఖరంగార్ని సరస్వతమ్మగార్ని రిసీవు చేసుకోవడానికి వెళ్ళిన తను పదేళ్ల తరువాత కుసుమిస్తున్న యౌవనంతో, భుజాల దిగని జుట్టుతో, విలక్షణంగా వున్న డ్రెస్‌తోవున్న కవితను చూశాడు. తనను చూడగానే 'అంకుల్' అంటూవచ్చి కౌగలించుకుంది. ఎప్పుడో చిన్నప్పుడుబదారేళ్ళవయసులోచూసినకవితను తనింకా గుర్తున్నాడా అని ఆశ్చర్యపోతున్న తనని ఉక్కిరి బిక్కిరి చేస్తూ చిన్నప్పటి విషయాలెన్నిటినో గుర్తు చేయసాగింది కవిత. బొంబేనుండి యింటికొచ్చే వరకు ప్రచండ యుయిబా మారుతంలా కవిత సరస్వతమ్మ గారి కూతుర్నని, అల్లర్ని ఒక్క క్షణం ఆపింది.

"కూతుర్నిలా పెంచిందేమిటి అమ్మా' నీ కోడలు. బొత్తిగా ఖద, మగ విచక్షణ లేకుండా అలా మీద పడిపోతుందేమిటే! వయసొస్తున్న పిల్లకి కాస్త మంచీ, చెడ్డా చెప్పాలని తెలీదూ నీ కోడలికి." అహంకారంతో తమనో పురుగులా తీసిపారేసే వదినగారిని తలచుకుని తల్లి నో నొక్కొక్కింది ఉమ.

"మన వదిన ఉంటున్నది అమెరికాలో నని మరిచిపోతున్నావే అక్కా నువ్వు. నీలా, నాలా ముసలమ్మలా పెంచుకుందే మిటి కూతుర్ని. వదిన పడిచచ్చిపోయే నాగరికతకు ప్రతిబింబం కవిత" అంది ఉమ.

"ఏదేమైనా యిదిలా వుంటే అలాంటి షోకిలా రాయుడెవరో చేసుకోవాల్సిందే తప్ప మామూలు మగాడెవడూ భరించలేడే దీన్ని. కనీసం మన దేశంలో అది జరగదు." ఉమ అందుకుంది మళ్ళీ.

"ఉండండల్లా మీరు మరీను. పసిపిల్ల, పైగా పెరిగిన వాతావరణ మలాంటిది. వాళ్ళమ్మ యిక్కడే క్లబ్బులు పట్టుకు తిరిగేది తప్పితే, మొగుడు, పిల్లలు ఏమవుతున్నారో పట్టేది కాదయ్యే. యిక అక్కడకు వెళ్ళాక అతి నాగరిక మయిపోయిందనుకో. చీరలు కట్టే పనిలేదు, బొట్టుపెట్టే పనిలేదు. జుట్టు కత్తిరించుకుని, గౌన్లు తొడుగుతుంది. ఒంటికి రకరకాల కోటింగులు, గోళ్ళరంగులు పెదాల రంగులు, అబ్బా [illegible], వగ అనక కష్టపడి సంపాదిస్తూంటే తను జాగి తండనాలాడి దాన్ని తగలేస్తుంది. ఆ వాతావరణం చూశాక పిల్లలకూడా తల్లి దారిలోనే నడిచి పిష్పార్థకంగా పాడయిపోయేటట్లుందని మీ నాన్నగారు తీసుకెళ్ళి ఛోదా మాన్చారు. కాస్త మన ఆచారాలు, సాంప్రదాయాలూ అలవరచుకుని పెరిగితే బాగుంటుందని అన్నయ్యకు నచ్చచెప్పాలి పిల్లలంటే వాడి కెంత ప్రాణమో తెలుసుగా మీకు. పిల్లను విడిచి వుండటం కష్టమయినా నాన్నగారు ఎన్నో విధాల చెప్పిన మీదట ఒప్పుకున్నాడు" కొడుకుని తలచుకొని కన్నీళ్లు పెట్టుకుంది సరస్వతమ్మ.

"ఎంత అపురూపంగా పెంచామో, అంత అధ్వాన్నమయింది వాడి బ్రతుకు. ఎంత చదువుకుంటే ఏం లాభం, ఎంత యశోదా వుండి ఏం లాభం! ఎంత సంపాదించి ఏం ప్రయోజనం? కట్టుకున్న ఆడది, మొగుడు, పిల్లలు అని లక్ష్యం లేకుండా పిచ్చి తిరుగుళ్లు తిరుగుతుంటే, నా బిడ్డ కడుపులో గంపెడు దుఃఖాన్ని పెట్టుకొని పైకి నిండు కుండలా తిరుగుతున్నాడు" దుఃఖం కట్టలు తెంచుకుంది సరస్వతమ్మకు.

"ఊరుకోమ్మా! యిప్పుడు నువ్వెంత ఏడిస్తే మాత్రం వాడి బ్రతుకు బాగుపడుతుందా? ఆ మహాతల్లిని చేసుకున్ననాడే వాడి బ్రతుకు బుగ్గయి పోయింది" అంది రమ.

"అమ్మా, మిమ్మల్ని చూడాలని వుంది రండని వ్రాస్తే నా బిడ్డ పిల్లాపాపలతో సుఖాలలో ఓలలాడు తున్నాడనుకొని చూడ దానికి వెళ్ళాను కాని, వాడు పుట్టెడు దుఃఖంతో, మనశ్శాంతి కోరి మిమ్మల్ని రమ్మని వ్రాశాడని తెలుసుకోలేకపోయాను ఈ పిల్లయినా పెరిగి పెద్దదయి సవ్యంగా వుంటే కాని వాడి దుఃఖం కొంత తగ్గదు. కిశోర్‌ను కూడ పంపించ మన్నా న్నేను. వాడిని కూడా చూడకుండా తను బ్రతక లేనన్నాడు, నా తండ్రి. తన ఆనందాన్ని తప్పితే బాధలను నలుగురికీ పంచడానికిష్ట పడని సరస్వతమ్మ హృదయ విదారకంగా ఏడుస్తుంటే అన్నను తలచుకుని చెల్లెళ్ళిద్దరూ కదిలి కదిలి ఏడ్చారు. వాళ్ళ దుఃఖం చూసి ఎంతో బాధ పడ్డాడు కృష్ణ.

కవితనిక్కడికి తీసుకవచ్చాక ఆ అమ్మాయినో పద్ధతిలో పెట్టడానికి చాల శ్రమపడ్డారు రాజశేఖరం, సరస్వతమ్మ. జుట్టు పెంచి జడలు వేసుకోవడం, ఫారిన్ డ్రెస్‌లు అప్పుడప్పుడూ వేసుకున్నా రోజువారీ లంగా ఓణీలు వేసుకోవడం, అప్పుడప్పుడూ సరదాగా చీరలు కట్టుకోవడం చేస్తూంది కవిత. వేషంలో మార్పు వచ్చినా వంద ఉధృతంలాంటి ఎమోషన్స్‌లో అంతగా మార్పు రాలేదు.

మంచి కాన్వెంట్ స్కూల్లో బి.ఎస్.సి కి చదువుతూంది కవిత. ఫారిన్ వెళ్ళకముందు తెలుగు అక్షరాలు నేర్చుకుని కూడబలుక్కుని చదువుతున్న కవిత తెలుగు మరిచి పోకుండా వుండేలా మాధవరావు తెలుగు ట్యూషన్ పెట్టించి, తను చెప్పి, కవితతెలుగు ధారాళంగా చదివేలా, వ్రాసేలా చేశాడు. బాలవరకు తల్లి అడుగుజాడల్లో పెరిగి తలిరాలాసత్వాన్ని జీర్ణించుకు పెరుగుతున్న కవితకు తండ్రికి యిష్టమయిన పనులు కనీసం కొన్నయినా చేయడ మిష్టం. అందుకే తండ్రి కోరిక మేరకు తెలుగును బాగా నేర్చుకుంది. ఇంగ్లీషు నవలల నెంత తేలిగ్గా అర్థం చేసుకోగలదో, తెలుగు నవలల్ని అంతే తేలికగా అర్థం చేసుకోగలదు. సినిమాలు, విందులు, పిక్నిక్ అంటే ఎంత క్రేజ్ వుందో, బయట కొంపలంటుకు పోతున్నా చలించకుండా పుస్తకాల్లో మునిగి పోయేంత పిచ్చివుంది.

కవితను తీర్చిదిద్దాలనే ఆదుర్దాలో అవి కవితమీద ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో గమనించకుండానే కవిత మీద చాలా అంక్షలు పెట్టింది. సరస్వతమ్మ — మగవాళ్ళతో దగ్గరగా కూర్చోకూడదని. వాళ్ళతో మేదివడితే అది మాట్లాడకూడదని, అస్తమానూ కిలకిల నవ్వకూడదని, తప్పుడు చేస్తూ, ఎగురుతూ పెడుతూ నడవకూడదని, స్కూల్‌కి కారులో వెళ్ళిరావాలని, మధ్యలో ఎవరికీ ఫోను షికార్లు కొట్టకూడదని, తను వెంట లేనిదే ఎవరింటికీ వెళ్ళకూడదని—యిలా లక్ష రూల్స్ పెట్టింది. డ్రైవర్ని, టీచర్స్‌ని, తెలిసినవాళ్ళ పిల్లల్ని సి.ఐ.డి. లుగా నియమించింది. ఆ రూల్స్‌కి కట్టుబడి వుండడం చాలా కష్టంగా వుంది. ఈ పంజరపు బ్రతుకులో అప్పుడప్పుడు తొంగిచూచే చిలిపి కృష్ణ. కృష్ణను చూస్తే సంతోషంతో పొంగిపోయేది కవిత. స్వేచ్ఛగా గెంతేది, గొంతువిప్పి నవ్వేది. 'అంకుల్' 'అంకుల్' అంటూ కృష్ణ ప్రక్కన కూర్చుని కబుర్లు చెప్పేది.

"అంకుల్! యూ మైనట్ లుకింగ్ స్వీట్!" అందంగా అలంకరించుకుని వచ్చి కృష్ణ వంక చిలిపిగా చూస్తూ, గలగలా నవ్వేది.

"యు ఆర్ లుకింగ్ వెరీ ప్రెటీ" ఆప్యాయంగా చూచేవాడు కృష్ణ.

"అంకుల్! చూడండి. నాయనమ్మ ప్రతి దానికీ ఎలా కోప్పడుతుందో! నన్ను చేసుకునేవాడు రెండోరోజునే సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు పోతాట్ట నువ్వేచేస్తే అంకుల్, హి మస్ట్ బి వెరీ లక్కీ అని 'హేవ్ మి నో" అని కొంటెగాచూస్తూ నవ్వేది.

"నిన్ను పొందడానికి వాడు కోటినోములు నోచి,—ఏమిటలా నవ్వుతున్నావు! ఏం కోరుకున్న ఆడపిల్లకోసం, అందులోనూ అప్సరకన్యలాంటి నీలాంటివాని కోసం మగవాడు మాత్రం నోములు నోయొద్దేమిటి! వెయ్యి ఉపవాస వ్రతాలూ చెయ్యాలి కదూ!" కొంటెగావున్న కృష్ణ ముఖంచూచి పక్కున నవ్వేది కవిత.

"ఓ! యు ఆర్ టీజింగ్ మీ. నన్ను చేసుకున్నవాడు తిండిలేక ఉపవాస వ్రతాలు చెయ్యాల్సిందేనంటావు. అంతేనా!" గలగలా నవ్వేది కవిత.

"నో యీ పుత్తడి బొమ్మ పూర్ణమ్మను పొందబోయేవాడు ఎంతో అదృష్టవంతుడు కవితా!" మనస్ఫూర్తిగా కవితకుజవాబిచ్చే వాడు కృష్ణ.

"అంకుల్! యీ దేశపు ఆడపిల్లలు పెద్దగా మాట్లాడకూడదు, బిగ్గరగా నవ్వకూడదు స్త్రీలు మగవాడి వంక చూడకూడదు వాడి పేరునుకూడ అనకూడదు., పెద్దల పర్మిషన్ లేకుండా ఎక్కడకూ వెళ్ళకూడదు. సినిమా కూడదు, కూర్చోకూడదు, దగ్గకూడదు, తుమ్మకూడదు, దాట్ ఎ లాట్ ఆఫ్ దిస్! ఐ. హేట్ దిస్ బ్లడీ కస్టమ్స్ ఐసీ." అని ఆవేశపడేది కృష్ణ అనునయంగా కవితవంక చూచేవాడు. ఏ కట్టుబాట్లూ లేని స్వేచ్ఛా వాతావరణంలో పెరిగిన కవిత అవస్థ చూచి జాలి పడేవాడు.

"కవితా! ఏ వ్యక్తి కయినా సరే, ఆడయినా, మగయినా కొన్ని కట్టుబాట్లు అవసరం. ఈ కట్టుబాట్లు ఆడపిల్లలకే పరిమితం కాదు."

"అంకుల్, మీరు పక్షపాతంతో మాట్లాడుతున్నారు. ఈ దేశపు ఆడపిల్ల బతికినంత బానిస బ్రతుకు మరే దేశంలోనూ బ్రతకదు! నాకు ఒక్కో మండిందంటే ఒక్కసారి యీ సంకెళ్ళు నన్నిటిని తెంపుకొని పక్షిలా ఎగిరిపోవాలన్స్వచ్ఛంగా, గలగలా నవ్వింది కవిత.

అరునెలల క్రిందట కాని సంకెళ్ళను తెంపుకున్న పక్షి తిన్నగా తనమీద వాలిందని గుర్తించలేదు కృష్ణ. తనతో ఎంతో అమాయకంగా, స్వేచ్ఛగా, మాటిగా తన వంక చూస్తూ మాట్లాడే కవిత ఓరగాచూస్తూ గుంభనగా మాట్లాడుతుంది. ప్రతి చిన్న విషయానికీ సిగ్గుపడుతుంది. క్షణ క్షణానికీ పయట సర్దుకోవటం, తనను చూడగానే అరమోడ్పు కళ్ళతో కలలుకంటూ నుంచోవడం, తనను ఆకర్షించడానికి పలువిధాలుగా ప్రయత్నించటం చేస్తూంది. కవిత లోని మార్పు కృష్ణ గ్రహించేటప్పటికి అతని ఆకర్షణలో, అర్థంలేని వ్యామోహంలో చాలా దూరం కొట్టుకుపోయింది కవిత. కవితలోని మార్పుకుకృష్ణతోముందుఆశ్చర్యపడ్డాడు. ఏం చెయ్యాలో తెలియని అయోమయంతో ఆవేశపడ్డాడు. కవిత అమాయకత్వాన్ని, మూర్ఖత్వాన్ని, తలచుకుని బాధపడ్డాడు. తరచు రాజశేఖరం గారింటికి వెళ్ళి సరస్వతమ్మ గారిచేత్తో, ఏదో ఒకటి పెట్టించుకు తిననిదే తోచని కృష్ణ కవిత భయంతో రాజశేఖరం గారింటికి వెళ్ళడం తగ్గించాడు. ఒకవేళ వాళ్ళకు అనుమానమొస్తుందనివెళ్ళినా కవిత యింట్లోలేని సమయం చూచుకొని వెళ్తున్నాడు. యీ సంఘటన ఏ ప్రళయానికి నాందో, రాజశేఖరం గారికి, సరస్వతమ్మ గారికి తెలిస్తే దీనిలో తన ప్రోత్సాహం వుందని ఎక్కడ అనుమాన పడతారో, యీ పరిస్థితి పద్మకు తెలిస్తే ఏకోణం నుంచి తీసుకుంటుందో అర్థంకాక తల్లడిల్లి పోతున్నాడు. కవితకేవిధంగా నచ్చచెప్పాలో, తనెంత పిచ్చితనంలో వుందో ఎలా చెప్పాలో అర్థంకాక ఆవేదనతో సతమత మవుతున్నాడు. తను పసిపిల్లగా భావిస్తున్న కవిత తననా దృష్టితో చూస్తుందనే ఆలోచన రాగానే సిగ్గుతో చితికి పోతున్నాడు.

"కవితా!" ఒకరోజు ధైర్యంచేసి కవితతో మాట్లాడాలనుకున్నాడు.

"ఊఁ" తనవంక చూడకుండా ఎక్కడో స్వప్నంలో వున్నట్లు పలికింది. సిగ్గుతో కందుతున్న కవిత గులాబీ చెక్కిళ్ళనుచూచి తడబడ్డాడు కృష్ణ. చెప్పాలనుకున్నది చెప్ప లేక ఇంటికి వచ్చేశాడు. చాల రోజులు కవితకు కనిపించకుండా తన రొటీన్‌లో పడి మరిచిపోవడానికి ప్రయత్నించాడు. కాని తరచు వస్తున్న కవిత ఫోన్‌కాల్స్ మరవనివ్వడంలేదు. అదీగాక అతని అంతరాత్మ అతన్నిఅనుక్షణం నిలదీస్తూనేవుంది. చిన్నపిల్ల కవిత అజ్ఞానంతో పుట్టి వ్యామోహంలో పడి మునకలవుతూంటే ఆ అమ్మాయి నలా వదిలేయ కూడదు తను. ఏదో విధంగా నచ్చచెప్పి సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత రాజశేఖరం, సరస్వతమ్మ గార్లతోపాటు తనకీ వుంది. కాని వాళ్ల యింట్లో వుండగా వాళ్ళకు తెలియకుండా కవితతో మాట్లాడడం జరగదు.

ఒకరోజు కవిత ఇంట్లో ఒంటరిగా వున్న సమయం చూచి వెళ్ళాడు. కృష్ణను చూడగానే కవిత [illegible] అతని చేరువకు వచ్చింది.

"ఓ! అంకుల్!" తన చెయ్యి పట్టుకుని ఊపుతున్న కవితను మృదువుగా విడిపించుకుని సోఫాలో కూర్చున్నాడు కృష్ణ.

"కృష్ణా" కృష్ణ ప్రక్కన కూర్చుని అతని భుజం మీద తలాన్చుకుని పరవశంగా పిలిచింది. ఆమె పిలుపు విని మాటపోయి నట్లుగా చూస్తున్నాడు కృష్ణ.

"కృష్ణా! నాకెంత రొమాంటిక్ నేమ్! ఐ లవ్ యు కృష్ణా!" మత్తుగా పలుకుతున్న కవిత వంక ఒక క్షణం విభ్రాంతుడిలా చూచినా మరుక్షణం కర్తవ్యం గుర్తొచ్చింది కృష్ణకు.

"ఏమిటమ్మా కవితా యిదంతా!" అనే దనగా అడిగాడు కృష్ణ.

"అమ్మ!... అమ్మ, అమ్మమ్మా!!... ఏం అంత అమ్మమ్మలా కనిపిస్తున్నానా మీకు నేను!" చరున లేచింది కవిత.

"డోంట్ బి సిల్లీ కవితా! నువ్వు లవ్ చెయ్యడానికి నా అంత ముసిలాణ్ణి ఎన్నుకొన్నందుకు, రియల్లీ ఐ పిటీయు" అన్నాడు కృష్ణ కొంచెం కఠినంగా.

"అవ్వేట్ బ్లైండ్ కృష్ణా!" నా కళ్ళెట్టుకు చూడండి. నవ మన్మధుడిలా వున్నారు మీరు, నేనుచదివిన అసంఖ్యాకమైన తెలుగు నవలల హీరోలా వున్నారు. ఆజానుబాహు విగ్రహం, కన్నెపిల్ల హృదయాన్ని దోచుకోగల మంచితనం, చిలిపి తనం, ఓరతలటిది కాకపోయినా, ఓ మోస్తరు పెద్ద కాదు — యింకేం అర్హతలు కావాలి ప్రేమించడానికి!" తలనిట్టుకుని కూర్చున్నాడు కృష్ణ. ఒకక్షణం కవిత తనభాషకలా మాట్లాడటంలేదుకదా అనిపించింది తనభాషాకే అయితే ఎంత బావుండును! అనిపించింది. కవిత దృష్టిలో ప్రేమించబడటానికి అర్హతలు — ఆజానుబాహు విగ్రహం, మంచి తనం, చిలిపితనం. ఓదంతటి కాదు — అంత బాధలోనూ నవ్వొచ్చింది కృష్ణకు.

"కృష్ణా!" అంతవరకు కొంచెం పెంకెగా వున్న కవిత గొంతు మృదువుగా మారింది.

"ఇది మూర్ఖత్వమో, వెర్రివ్యామోహమో ఏ పేరయినా పెట్టండి, కాని మిమ్మల్ని మనసారా ప్రేమిస్తున్నాను నేను. ఈ భావం నాలో యెప్పుడు ఎలా పుట్టిందో నాకే తెలియదు కాని దీన్నుండి నేను బయట పడలేనంత గాఢంగా నన్నల్లుకు పోయింది అంకుల్! యిదంతా నా పిచ్చి అనమని కొట్టియకండి.

మీరు లేనిదే నేను బ్రతకలేను. మీరు కనబడనిరోజు నాకు భయంకర ఏకాంతంలా చావు జాలాకు నీడలా కనిపిస్తుంది." వంగి మోకాళ్ళ మధ్య తలిగా ఏడుస్తుంది కవిత.

(సశేషం)

శ్రీమతి [illegible] విజయలక్ష్మి

సజీవస్వప్నాలు

జరిగిన కథ

[కృష్ణా-పద్మా యువజంట. తమ యిద్దరమ్మాయిల్నీ, ఒక అమ్మాయినీ తీసుకొని క్లబ్ వార్షికోత్సవానికి వెళ్ళారు. గోపి అనే క్షుద్రుడి వ్యక్తిత్వాన్ని చూసి ఆకర్షితురాలైన పద్మ, గోపీవాళ్ల అమ్మ తన ప్రాణ స్నేహితురాలు పార్వతేనని సంతోషించింది. పార్వతి కుటుంబం దారిద్ర్యం అనుభవిస్తున్నట్టు. పార్వతి భర్త అనారోగ్యంగా వున్నట్లూ పద్మ తెలుసుకుంది. పార్వతి భర్త కాలేజి రోజుల్లో తన పరిచితుడైన రావే అని తెలుసుకొని పద్మ సంభ్రమాశ్చర్య సంతోషాలు పొందింది.

రావుకి స్పెషలిస్టుచేత వైద్యం చేయించే విషయంలో ఎంతో కష్టంమీద పార్వతిని ఒప్పించింది పద్మ. పరీక్ష చేయించుకునేందుకు రావుని ఒప్పించాడు కృష్ణ.

పద్మ మాట్లాడుతూ, దగాపడిన చెల్లెళ్ల శ్రమ దోపిడీ కాబడటానికి హేతువేమిటో గుర్తించాలనీ, వాళ్లల్లో చైతన్యం కలిగించేందుకుగాను వాళ్ళకి అక్షర జ్ఞానం కలిగించాలనీ సూచించింది.

మరునాటి ఉదయమే పద్మ తలుపు తెరిచేసరికి, మాదిగ జనిని కళ్లాప్పున్న తన గద్దదు పిల్లల్ని ముందుంచుకుని "నువ్వే దిక్కు పావమ్మగారో!" అంటూ బావురుమంది. పద్మ పినతండ్రి రాఘవయ్య తన కూతురు సీత పెళ్ళికి తీసుకున్న కొంచెం బాకీకు పెట్టుకుని, అయిదు వందలు అప్పిచ్చి, ఆరువేలివ్వాలని బొంకి, చెల్లించమని ఒత్తిడి చేస్తున్నాడనీ, ఆయనతో చెప్పి తనని కాపాడమని జనప తన గోడు చెప్పుకుంది.

రాఘవయ్య తన మాట త్రోసిపారేసేసరికి, రాఘవయ్యపై కేసుపెట్టి జనిని నెలగైనా కాపాడమని మారాం చేసింది పద్మ. కృష్ణ ఆమోదించేసరికి కెంతో ఆనందపడి జనిని నిశ్చింతగా యింటికెళ్ళమని పంపేసింది.

కృష్ణా పద్మలకు ఆత్మీయులైన రాజశేఖరం సరస్వతమ్మ గార్ల మనుమరాలు కవిత స్లీపింగ్ పిల్స్ మింగి ప్రమాదంలో వుందనీ, దానితో రాజశేఖరంగారికి హార్ట్ ఎటాక్ వచ్చిందనీ, సరస్వతమ్మగారు తెలిపి తప్పారని ఫోన్‌లో సమాచారం అందగానే కృష్ణా, పద్మా ఆస్పత్రికి వెళ్ళారు. తెలిసి వచ్చిన సరస్వతమ్మగారిని కృష్ణ ఆప్యాయంగా అనునయించాడు. కవితకి మెలకువ వచ్చింది. కృష్ణ రాజశేఖరం దగ్గరకు వెళ్ళాడు.

—ఇక చదవండి].

పరిచయం

ఫుట్‌బాల్ ఆటలో అంతర్జాతీయ స్థాయి నందుకున్న వెస్ట్ బెంగాల్ బాలిక

ఫుట్‌బాల్ ఆటలో మనదేశంలో ఎంతో మంది బాలబాలికలు, యువతీ యువకులు తీవ్రకృషిచేసి వృద్ధిలోకి వస్తున్నారు. అటువంటి వారిలో వెస్టు బెంగాల్‌కు చెందిన పావ బులాఘోష్.

ఈమె కున్న రికార్డు ఫుట్‌బాల్ ఆటలో మన దేశంలో బాలికల విభాగంలో మరెవరికీలేదు. ఈమె జట్టులో ఆడినప్పుడు అందరి కంటే ప్రతి పోటీలోనూ బాగా ఆడుతుందని బెంగాల్‌జట్టు మానేజర్ తెలిపారు.

ఈమె 1963లో కలకత్తాలో జన్మించింది.

1973 లో జాతీయ పాఠశాలల ఫుట్‌బాల్ పోటీలలో బెంగాల్ జట్టులో ఆడింది. జట్టు ప్రథమస్థానం పొందింది.

1974 — 75 లో జరిగిన విజయవాడ జాతీయ జూనియర్ పోటీలలో ప్రథమస్థానం పొందిన బెంగాల్ జట్టులో ఆడింది.

1975 — 76 లో జరిగిన లూధియానా జూనియర్ జాతీయ పోటీలలో బెంగాల్ జట్టులో ఆడింది. ప్రథమస్థానం పొందారు.

1975—76 లో ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్‌లో జరిగిన జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో బెంగాల్ జట్టులో ఆడింది. ప్రథమ స్థానం.

1976 లో థాయిలాండ్ ఫుట్‌బాల్ జట్టుతో భారత జట్టులో ఆడింది. ప్రథమ స్థానం.

ఈమె జాతీయ స్థాయిలో వాలీబాల్ పోట ఆడింది.

1973 లో జాతీయ పాఠశాలల వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానం.

1974-75 విజయవాడ జూనియర్ జాతీయ పోటీలలో ప్రథమ స్థానం.

1976 లో లూధియానాలో ప్రథమ స్థానం.

1977 కలకత్తా సీనియర్ జాతీయ వాలీబాల్ పోటీలలో వెస్టు బెంగాల్ ప్రథమ స్థానం పొందింది.

14 సం॥ ల ప్రాయంలో "ఆల్వేట్ పస్సుప్లేస్ ఇన్ ఆల్ ఛాంపియన్స్" అనిపించుకుంటున్న బులాఘోష్ ముందు ముందు అంతర్జాతీయ స్థాయిలో అఖండ విజయాలను పొందాలని ఆశిద్దాం.

ఫొటో: రచన:
వెంపటి ఉమామహేశ్వరం

సవరణ

20-2-77 వ తేదీ విశాలాంధ్ర సంచికలో 'అర్జున అవార్డు పొందిన వాలీబాల్ ఆటగాడు శ్రీ శ్యామసుందరరావు' అనే శీర్షిక క్రింద పొరపాటున మరొక వాలీబాల్ క్రీడాకారుడు శ్రీ రమణారావు ఫోటో పడింది. పొరపాటుకు చింతిస్తూ శ్రీ శ్యామసుందరరావు ఫొటోను ఈ పైన యిస్తున్నాం. —సం॥

హైడ్రోఫోబియా

(పిచ్చికుక్కలున్నాయి జాగ్రత్త!)

వైద్యవిజ్ఞానం

డా॥ వితాలీతరెడ్డి

హైడ్రోఫోబియా అనేది అతి తీవ్రమైన అంటువ్యాధి. రాబీస్ వ్యాధిపీడితా లయిన జంతువుల నుంచి ఇది మనుష్యులకి సోకుతుంది. రాబీస్ వైరసు జంతువుల, మనుష్యుల మెదడులో పీఠం వేస్తుంది. చొంగద్వారా బయటకు వస్తుంది. రాబీస్ వ్యాధి పెంపుడు జంతువులు, వన్య జంతువులు అన్నింటికీ రావచ్చు. వాటితో కుక్కలూ, పిల్లులూ మహా ప్రమాదకారులు. ఆవులు, గుర్రాలు, పందులు, మేకలు, కోళ్లు కూడా దీనిని వ్యాపింప చేయవచ్చు. ఎలుకలు, చుంచులు కూడా ఈ వ్యాధితో బాధపడతాయి.

ఈ వ్యాధి సంక్రమణలో 85 శాతం కుక్క కాటుల వలన వచ్చినదని లెక్కలు తెలుపుతున్నాయి. రాబీస్ వ్యాధిగల జంతువు కరిచినప్పుడే ఇది ప్రధానంగా సంక్రమిస్తుంది. అప్పుడే వ్యాధి రోగి పైకి ఆరోగ్యంగా వుండదిపించే జంతువు చొంగ చర్మంమీద వున్న చిన్న పుండుమీదనో, చివరకు చర్మం కొట్టుకుపోయిన చోటనో పడ్డా సరే వ్యాధి రావచ్చు. అందుచేత పిల్లులతో ఆడుకోవడం మహా ప్రమాదం. ఏ మాత్రం చీరుకుపోయినా, గాయమయినా దాని గుండా వైరసు మనశరీరంలో ప్రవేశిస్తుంది.

జంతువుల్ని ముఖ్యంగా కుక్కల్ని పిల్లుల్ని పెంచేవారు రాబీస్ వ్యాధి ప్రథమ లక్షణాలు ఎరిగి వుండాలి. ఏ మాత్రం అనుమానం వున్నా పశువుల డాక్టర్‌కు చూపించాలి. జంతువులలో రాబీస్ సాధారణంగా రెండు రకాలుగా వుంటుంది. ఒకటి బహు తీవ్రం. రెండోది పక్షవాతజనకం. వ్యాధి మూడు దశలుగా పెరుగుతుంది. పక్వదశ/ ఇన్‌క్యుబేషన్/, తీవ్రదశ, పక్షవాత దశ. రాబీస్ వ్యాధిగల జంతువు కరచిన కొద్దిరోజులకి కుక్కలో వ్యాధి లక్షణాలు కనపడతాయి. అకారణ కోపోద్రేకాలు, నిరర్థకం గుర్రు గుర్రు, కుయ్ కుయ్ లాడుతుంది. యజమానిని రానీకుండా, అతని చేతులు నాకుతూంటుంది. ఆకలి వుండదు. మొరుగు బొంగురు బొంగురుగా వుంటుంది. జంతువు ఆ సమయంలో నోరు పైకెత్తి గాలిని గుటకలు వేస్తుంది. రోజులు గడిచినకొద్దీ కుక్క [illegible] తయారవుతుంది. కుక్కలు, అల్లులు, పిల్లులు ఏం కనిపించినా అరుస్తుంది, తినడానికి పనికిరాని వస్తువుల్ని కూడా మింగుతుంది. తెగ చొంగ కారుస్తుంది. కొద్ది రోజుల తరువాత సాధారణంగా నాలుగో రోజున ఉద్రేకాల దశనాటి పక్షవాత దశ వస్తుంది. అది త్వరలోనే చచ్చిపోతుంది. పిల్లికి ఈ జబ్బు వస్తే [illegible]. తిండి తినదు, నిద్ర [illegible]. త్వరలో చచ్చిపోతుంది. జబ్బు వచ్చిన పిల్లిని చికాకు పెడితే కోపం వస్తుంది. మీదపడి కరుస్తుంది. కాళ్ళు, మూతి గీరుతుంది.

మనిషికి వ్యాధి వచ్చినప్పుడు జంతువులకు వచ్చినప్పటిలాగే ఆ మూడు దశలూ వుంటాయి.

ప్రథమంలో శరీరమంతా అస్వస్థం అవుతుంది. 37.2—37.4 సెంటిగ్రేడ్ డిగ్రీల జ్వరం వస్తుంది ఆకలి వుండదు. [illegible] నిద్ర పట్టదు. పీడ కలలు వస్తాయి. ఏదో ఆపద చుట్టుముడుతుందని భయం కలుగుతుంది. ఏమీ తోచదు. చెప్పలేని ఏదో బాధ, ఈ దశలో కరిచిన చోట నొప్పి మళ్ళీ కలిగి, బాధ ఎక్కువవుతుంది. గాయం మానినా ఆ చోట మళ్ళీ వాపు కనిపిస్తుంది. గాయం మళ్ళీ ఎర్రబడుతుంది. కొంచెం ఉబ్బుతుంది. ఇదంతా రెండు మూడు రోజులకన్నా ఎక్కువ వుండదు. ఈ దశలోనూ, తరువాత వచ్చే కోపోద్రేకాల దశలోనూ ఆయాసం పుడుతుంది. ఊపిరిఅందదు. గొంతుమూసుకుపోతుంది. శ్వాస కండరాలూ, గుండె కండరాలూ సరిగ్గాపనిచెయ్యవు. ఈ రెండోదశలో జ్వరం 40 సెంటిగ్రేడ్ డిగ్రీల వరకూ పెరుగుతుంది. విపరీతమైన చొంగ, రోగి నిద్రపోలేడు, గాలి కదిలినా [illegible]. ఈ దశలో రోగికి విపరీతమయిన దాహం వుంటుంది. కాని, నీరు చూసినా, ఆ ధ్వని వినిపించినా నోరు కండరాలు బిగిసిపోతాయి. ఈ దశలో ప్రధాన లక్షణం నీరు పేరు చెప్తేనే భయంవుండడం. ఈ లక్షణాన్నిబట్టే రాబీస్‌ను హైడ్రోఫోబియా అంటారు. రోగి మాట బొంగురు పోతుంది. నత్తి వస్తుంది, పొందిక వుండదు. చాలా మందికి కండరాలు పని చెయ్యవు. చనిపోయే ముందు కొన్ని కొన్ని కండరాలకు పక్షవాతం సోకుతుంది.

మనిషికి జంతువు కరవడంవలన వచ్చిన రాబీస్‌ను డాక్టర్లు [illegible]. దానికి కావలసింది వెంటనే డాక్టరు సాయం. అయిన నిరోధక చర్యలు తీసుకోంటారు. రాబీస్ వ్యతిరేక మందు కొన్నాళ్ల తీసుకోవాలి. ఇందుకు సోవియట్‌లో ఎన్నో క్లినిక్‌లు ప్రతి మారుమూలా పని చేస్తున్నాయి.

మనిషిని కరచిన జంతువును జాగ్రత్తగా కనిపెట్టి వుండాలి. 15 రోజుల వరకూ ఆరోగ్యంగానే వుండి, రాబీస్ లక్షణాలు కనిపించకపోతే డాక్టరు అంగీకారంతో మందు మానవచ్చు. కాని, ఆ జంతువు చచ్చిపోయినా, దానిని పరీక్షించే వీలు కుదరకపోయినా రోగి నిర్ణీతమైన సూదులు తీసుకు తీరాలి.

సోవియట్‌లో పెంపుడు జంతువుల్ని పశువుల డాక్టర్లు నిత్యం పరీక్షిస్తుంటారు. వీధి కుక్కలు కరచిన జంతువుల్ని, రాబీస్ రోగం వచ్చిందన్న అనుమానం కలిగిన వాటిని వేరు పెట్టాలి. మూడు నెలలపాటు డాక్టరు పరీక్షలో పెట్టాలి. ఇప్పుడు కుక్కలకు అనేక దేశాలలో రోగ నిరోధక ఇంజెక్షన్లు ఇస్తున్నారు.

అందమయిన అచ్చుపనులకు..................
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
..................మాచవరం(పోస్టు)-విజయవాడ-4

సూపరింటెండింగు ఇంజనీరు (భారీ పథకముల విభాగము)
నాగార్జున సాగర్ కాల్వల వారి కార్యాలయము
వినుకొండ — గుంటూరు జిల్లా

షార్ట్ టైము టెండరు నోటీసు

నెం. 11/76-77 No· 429 m Dt. 2—3—77

1. ఇందుతో జతపర్చిన షెడ్యూలులో సుదహరించిన మిషనరీ సప్లైచేయుటకు గాను, విడి విడిగా సీలువేయబడిన టెండర్లు వినుకొండ నాగార్జున సాగర్ కాలవల సూపరింటెండింగు ఇంజనీరు వారిచే 21—3—77 తేదీ సాయంత్రం 4 గంటలవరకు స్వీకరించి అదేరోజున 4-30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షములో తెరువ బడును.

2. షెడ్యూలులో సుదహరించిన వసులకుగాను షెడ్యూల్సు కోరువారికుండి 12—3—77 వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు పై సుదహరించిన కార్యాలయము నందు తీసికొనబడును. నిర్ణీత సమయానంతరము చేరిన దరఖాస్తులు పరిశీలింపబడవు. సదరు దరఖాస్తు ఫారములో షెడ్యూల్సు ఖరీదు మరియు అమ్మకపు పన్నుకుగాను [తిరిగి చెల్లింపబడనిది] రూ. 5-22 పైసలు డిమాండు డ్రాఫ్టు "పే అండ్ అకౌంట్స్" ఆఫీసర్ నాగార్జున సాగర్ ప్రాజెక్టు వినుకొండ వారిపేర షెడ్యూలు లేక నేషనలైజుడు బ్యాంకు నందు జమకట్టి దరఖాస్తునకు జతపరచవలెను.

3. సక్రమముగా యున్న దరఖాస్తుదార్లకు మాత్రము 14—3—77 నుండి 17—3—77 తేదీ సాయంత్రము 5 గంటలవరకు కార్యాలయము పనిచేయు దినములలో టెండరు షెడ్యూల్సు యివ్వబడును.

4 ఇందుతో జతపర్చి యీయబడిన షెడ్యూలు నాల్గవ కాలములో సుదహరించిన మేరకు ధరావతు సొమ్ము జతపరచని టెండర్లు నిరాకరింపబడును.

5 వినుకొండ నాగార్జున కాలవల సూపరింటెండింగు ఇంజనీరు ఏ కారణము లేకయే ఏ ఒక్క లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు అర్హత పొందియున్నారు.

షెడ్యూలు

వరుస నెంబరు	మెషినరీ వివరములు	సుమారుగా కావలసిన మెషినరీ	[illegible]	[illegible]
1.	రెడీమేడుగనుండి డైరెక్టు కపుల్డు ఇమ్మర్షన్ పైపు కాంక్రీటు పై ప్రబెట్టు 6 మీటర్ల ఫ్లెక్సిబుల్ షాఫ్టు మరియు 44 mm లేక 60 mm వ్యాసము గల పిడిల్సు ఫోర్ స్ట్రోక్ పెట్రోలు ఇంజను (1.9 H.P.) తో ఇమిడ్చబడిన మామూలు మరియు టూల్ కిట్ తోసహా సప్లయి చేయుటకు	21 NOs	రూ. 4,200	28.3.77 ముందుగా
2.	5 హార్సుపవరు డీసిల్ ఇంజను పంపు సెట్లు (80 mm×65 mm మరియు 100 mm× 100mm సైజు సరిపడు సక్షను మరియు డెలివరీ) మరియు దానికి కావలసిన అన్ని పరికరములు అనగా బేస్ ప్లేట్, ఫుట్‌వాల్వ్, సక్షను మరియు డెలివరీ హోస్ 25' (అడుగులు) పూర్తిగా సప్లయి చేయుట.	30 NOs.	రూ. 8,250	డిటో
3.	10 హార్సుపవరు డీసిల్ ఇంజను పంపు సెట్లు (80mm × 80 mm మరియు 100 mm × 80 mm సైజు సరిపడు సక్షను మరియు డెలివరీ) మరియు దానికి కావలసిన అన్ని పరికరములు అనగా బేస్‌ప్లేట్, ఫుట్‌వాల్వ్, సక్షన్ మరియు డెలివరీ హోస్ 25' (అడుగులు)ఒక్కొక్కటిపూర్తిగా సప్లయి చేయుట	11 NOs.	రూ. 5,300	డిటో

స్థలము : వినుకొండ.
తేదీ : 2-3-77

(సం.) కె. ఎల్. శాస్త్రి,
సూపరింటెండింగు ఇంజనీరు,
నాగార్జున సాగర్ కాల్వల సర్కిల్ వినుకొండ.

ఆగ్నేయ రైల్వే
కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం!

హౌరా, మద్రాసులమధ్య ఫాస్ట్ ఇంటర్-సిటీ-బై వీక్లీ ట్రైన్స్ "కోరమండల్ ఎక్స్‌ప్రెస్' ఫాస్ట్-ఇంటర్‌సిటీ బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ (141 అప్/142 డౌన్) హౌర్-మద్రాసులమధ్య ప్రవేశపెట్టబడు తున్నది.

వివరాలు క్రింద నీయబడినవి:
హౌరానుండి బయలు దేరునది — సోమవారాలు, బుధవారాలు
మద్రాసునుండి బయలుదేరునది — ఆదివారాలు, మంగళవారాలు

ఈ సర్వీసు మద్రాసులో 6-3-77 న, హౌరాలో 7-3-77 న ప్రారంభింపబడుతుంది

వేళలు

141 అప్		స్టేషన్		142 డౌన్
17-55	పోక	హౌరా	రాక	09-15
00-16	రాక	భువనేశ్వర్	పోక	02-30
00-18	పోక		రాక	02-28
06-45	రాక	వాల్తేరు	పోక	20-15
07-20	పోక		రాక	19-40
12-28	రాక	విజయవాడ	పోక	14-12
12-40	పోక		రాక	14-00
19-10	రాక	మద్రాసు	పోక	08-15

క్లాసు : మెయిలు, ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్‌లాగా.
వసతి : మొదటి తరగతి, 2 వ తరగతి స్లీపరు, సీట్ల వసతి కలదు.

ప్రయాణంలో సౌలభ్యంకొరకు అన్ని బోగీలనూ కలుపుతూ ఒకదారి వుంటుంది మరియు కిచెన్‌కార ఒకటి ప్రత్యేకంగా ట్రైన్‌కు ఎటాచ్ చేసి వుంటుంది

ఇతర వివరాలు క్రింది వారివద్ద లభించును.
కలకత్తా : 1] ఆగ్నేయరైల్వే బుకింగ్-కం-రిజర్వేషన్ ఆఫీసు, ఎస్ప్లనేడుమాన్షన్స్, కలకత్తా.
2] హౌరా స్టేషన్.
ఇతర స్టేషన్లు : ఆయా స్టేషన్‌మాస్టర్లు.

ఈ ట్రైన్‌లు హౌరా-మద్రాసులమధ్య ఇపుడు మెయిల్‌ప్రయాణం చేస్తున్న 32 గంటల 35 నిముషములకు బదులుగా 25 గంటలు ప్రయాణం చేస్తాయి.

అన్ని వేళల మీ సేవలో
ఆగ్నేయ రైల్వే.

"ముత్యాలపల్లకి" లో నారాయణరావు, రోజారమణి

చిత్ర సమీక్ష

ముత్యాలపల్లకి

అమాయకుడైనా, అనాకుడైనా పురుషుడు గులాబీ లాంటి అమ్మాయిని కోరుకుంటాడు - కానీ ఎంత అందంవున్నా-ఐశ్వర్యంవున్నా ఆడది పువ్వులతోపాటు ముళ్ళను, కన్నీళ్ళను భరిస్తుంది అందుకే మురిపాలతీర్చే ముత్యాలపల్లకి ఎక్కేదాకా ఆడది ఎన్ని కలలుకన్నా, ఎప్పుడు ముళ్ళు గుచ్చుకుంటాయో-ఎప్పుడు కన్నీళ్ళెదురవుతాయో వూహించలేం

ఈ ముళ్ళు-కన్నీళ్ళు దాటి ముత్యాల పల్లకి కోసంమురిసిపోయే మురిపాల జంటల పదులాల పరవశం, మధుర ప్రణయ, స్నేహాల సంగమం కౌముదీ పిక్చర్స్ రంగుల 'ముత్యాల పల్లకి'.

'వికట కవి' నారాయణరావు లాంటి ఓ అమాయకపు కాలేజి అబ్బాయికి చక్రపాణిలాంటి ఓ షోకిల్లా ప్రేమపాఠాలు నేర్పే గురువు.

ఆ గురువు చెప్పినట్లు ఓ గులాబీ పువ్వు లాంటి జయసుధ అడుగుల్లో అడుగువేశాడు. కళ్ళల్లో కళ్ళు పెట్టి చూశాడు. చేయి చేయితో కలుపుదామని ధైర్యం చేసేసరికి బుసపిడులా ఆ అమ్మాయి వాళ్ళ పూజకు తుర్రుమంది.

గమ్మత్తేమంటే, ఆ అబ్బాయిది అపూర్వ- మళ్ళీ కన్నూ కన్నూ కలిపాడు ఆ అమాయకుణ్ణి ఆట పట్టించింది. కానీ ఇంకా గమ్మత్తేమంటే ఆ అబ్బాయి ఆ అమ్మాయికి బావకూడా. ఇంకేముంది సిగ్గుమొగ్గయిన ఆ అమ్మాయి జగ్గగిల్లాడు, చేయీ చేయీ కలిపాడు కానీ జగ్గయ్య కంచు కంఠం ఆ అబ్బాయి తండ్రిలా బంగారుమని అడ్డు పడింది. రక్త సంబంధం కన్నా, ప్రేమ బంధంకన్నా, మిన్నగా మంత్రుల, వాళ్ళ భజంత్రీల సంబంధం తెచ్చాడు కానీ అభిమానంతో చెల్లెలిని పెంచిన ఆ అమ్మాయి అన్న ఆడించాడు నాటకం. అసలే అమాయకుడు, ప్రేమపిచ్చోడు, నారాయణరావు తమాషాగా పిచ్చిగా నటించాడు. ఆ సంబంధం చెడింది. ఆ అబ్బాయి తండ్రి కళ్ళు తెరిచాడు ఆ జంట ఒళ్ళు మరిచి శివపాండవుల్లాఆడింది. కానీ భయంకరమైన సంఘటన జరిగింది.

ప్రేమ పాఠాలు నేర్పిన గురువు పెళ్ళి కాని యీ ప్రేమ బిచ్చగాడు ఆ సమయంలో తుల కిసకిసలు- పకపకలు చూశారు వృద్ధికంలో ఓ రోజా రమణి లాంటి ముద్దబంతి పువ్వుమీద తుమ్మెదై వాలాడు, ఆ రోజా ఎవరో కాదు. సొంత చెల్లెలికన్నా మిన్నగా చూసిన జయసుధ స్నేహితురాలు ఒకరి కోరకు త్యాగాలకు తారపిల్లాడు- అమాయకుడు మాత్రం ఆవేదనతో విలవిలాడు-చివరకు తనువిచ్చిన రోజాయే, మనవిచ్చిన జయసుధకే అమగవాణ్ణిచ్చి ముత్యాల పల్లకి చూపించి వెళ్ళిపోయింది. ఇదీకథ. సింపుల్- వెరీసింపుల్.

కానీ ఆ యిద్దరమ్మాయిల అల్లరి. ఆ అమాయకపు అబ్బాయి జయసుధ వెంట పడటం, జయసుధ లోలోన మురిసిపోవటం అడుగుల్లో అడుగువేస్తూ ఆ అబ్బాయి ఆ అమ్మాయికోసం ఆరాటపడ్డం. తర్వాత రోజాతో పొరపాటు పడటం, ఆ తర్వాత కన్నీళ్ళలో కరిగిపోయి, ఆ అమ్మాయి ప్రకృతిసౌందర్యంలో కలిసిపోయి, ముత్యాల పల్లకిలో కూర్చున్న ఆ జంటకు-పుట్టిన బిడ్డలో రోజాను చూసుకోవడం చాలా కొత్తగా గమ్మత్తుగా చిత్రీకరించారు. దర్శకుడు వి.వి ప్రసాద్. 'శ్రీరస్తు శుభమస్తు' అంటూ సాగే గానం - బాలమురళీకృష్ణ ఆలాపనలో ఆ జంట పరవశం - రావి కొండలరావు 'అబ్బారి' పద్యానికి కాలేజి అంతా కదిలిపోవటం చాలా సరదాగా, హాయిగా వుంటాయ్

ఇసుక తిన్నెలమీద, జలపాతాల అంచు మీద అరమరికలు లేని ప్రేమజంటగా నారాయణరావు, జయసుధ ఎంతో తీయగా, హాయిగా కనిపిస్తే అల్లరిచేస్తూ, అకిందాలా కన్నీళ్ళుకార్చి కరిగిపోయిన అల్లరిపిల్లగా రోజారమణి కదిలిస్తే దేవరాజ్ కెమెరా ప్రకృతి సౌందర్యాల్ని కవ్వించింది. రాజబాబు మరో రాజబాబుతో మాట్లాడుతూ గంభీరమైన నటనను చక్కగా పోషించారు.

ఇంకో జగ్గయ్య, మాడా, మమత, పండరీబాయిలతో పాటు నూతన నటుడు చక్రపాణి అతో సింపుల్గా-వెరీ సింపుల్గా పాత్రపోషణలు చేయించి, సత్యం సంగీత సారధ్యంలో మళ్ళీ ఓ మంచి చిత్రాన్ని నిర్మించిన యం. యస్ రెడ్డి అభిరుచి సన్నుతగిందిగానే వుంది. మల్లెపూల పరిమళంతో మధుర భావన సవంతిగా సాగిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో జగపతి వారు విడుదల చేశారు.

—వీరా.

సంగ్రామ్

శత్రుఘ్నసిన్హా, రీనారాయ్, దాసీ దెంజొంగపా పూర్ణిమ జాదీవ్, ఎంత్. నజీర్ హుస్సేన్, అరుణా ఇరానీ, లలితా పావర్ మున్నగువారు నటించిన ఆర్. యం. ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి ఈస్ట్మన్ కలర్ హిందీ చిత్రం, సప్పిన్స్ చిత్రం మగుణా ఫిలింస్ ద్వారా ఈ నెల 11 న ఆంధ్రలో విడుదల. బప్పీలాహిరీ సంగీతం దర్శకుడు.

"బలే బ్రహ్మచారి"

పెళ్ళంటే భయం - బ్రహ్మచారిగానే ఉండాలంటాడు కథానాయకుడు, మొగవాళ్ళగాలే తగలరాదంటుంది నాయిక —

ప్రేమించారు పెళ్ళి చేసుకోవాలను కున్నారు రవి - రమ. కాని కథా నాయకుని, కథా నాయకురాలిని ప్రేమించే పెళ్ళి చేసుకోవడానికి ఒప్పిస్తేనే, రవి - రమల వివాహం జరుగుతుందని లేకుంటే జీవితాంతం బ్రహ్మచారులుగానే వుండవలసి వుంటుందని ఆజ్ఞాపిస్తారు. పెద్దలు -

నాయకి నాయకులను కలపటానికి రవి - రమలు నానాఅవస్థలు పడతారు.

చివరకు నాయకీ నాయకులు ఏమవుతారు? రవి, రమల కృషి ఎంతవరకు ఫలిస్తుంది? రవి-రమలు బ్రహ్మచారులుగానే వుండిపోతారా...చివరకు ఎవరెవరు ఏమవుతారన్నది "బలే బ్రహ్మచారి" చిత్రంచూడాలి.

ఈ చిత్రంలో కథానాయకుడిగా శివకుమార్, కథానాయకిగా జయచిత్ర నటించుచున్నారు అదేవిధంగా రవి-రమలుగా కమల్ హాసన్ మరియు కీ॥ శే॥ రాణీచంద్ర (ఇటీవల బొంబాయి విమాన ప్రమాదంలో మరణించిన నటి, ప్రస్తుతం తమిళంలో విజయవంతంగా నడుచుచున్న "భద్రకాళి" చిత్ర కథానాయకి), వీరుగాక యీ చిత్రంలో చో, మనోరమ, తంగవేలు మొదలగువారు నటించుచున్నారు.

మాటలు వసంతకుమార్, డి.ఆర్.రెడ్డి, పాటలు రాజశ్రీ, సంగీతం వి కుమార్, నిర్మాత శ్రీమతి చంద్రారెడ్డి, దర్శకత్వం ఆర్. శంకర్.

వాణి-విజయం

స్త్రీశీలం అనాదినుండి అతిపవిత్రంగా అత్యున్నతమైన స్థానంలో నిలబెట్టిన సమాజమే, వెంటాడి వేధిస్తూ, జీవితాన్ని కబళిద్దామని ఎదురుచూస్తుంది. అనాథగా ఉన్నంత వరకు ఎటువంటి చిక్కులేదు. కానీ, అతివగా అందరి దృష్టిలో పడిననాడు తన జీవితాన్ని శీలాన్ని కాపాడుకునే బాధ్యత స్త్రీపైనే వుందని చాటిచెప్పే చిత్రం అవకాశ ఫిలిమ్స్ "వాణీ-విజయం"

శివాజీ నటనకు జగ్గయ్య గొంతుతోడైన ఈ చిత్రానికి రచన: అనిశెట్టి, సంగీతం: యార్లగడ్డ నిర్మాత: వై. రామచంద్రరావు.

"అలుమగలు" లో అక్కినేనితో నాగేశ్వరరావు

శ్రీ చరణ్ చిత్ర" ప్రొడక్షన్ నెం. 1"

"సింగర్ ఆఫ్ ది ఏజ్"గా పేర్గాంచిన బడుతున్న గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సహకారంతో చెన్నపురిలో వెలసిన నవ చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ చరణ్ చిత్ర నెల్లూరీయులు శ్రీయుతులు సి. గంగాధరరావు, డి రాజశేఖరరెడ్డి ఈ సంస్థ స్థాపకులు. తమ సంస్థ అందించే తొలి చిత్రం కుసుమాలికి ప్రముఖదర్శకుడు శ్రీ బాపయ్యను దర్శకుడిగా ఎన్నుకుని, ఇప్పటికి నాల్గు పాటలను రికార్డు చేయడంతో బాటు, ఒక షెడ్యూల్ షూటింగ్ కూడా పూర్తి చేశారు నిర్మాత ద్వయం.

మార్చి నెల 2 నుండి 6 వరకూ జరిగే రెండో షెడ్యూల్తో చిత్రం అరు రీళ్ల వస్తుంది. జయప్రద, ప్రభ, దీప చంద్రమోహన్, సత్యనారాయణ, రావు గోపాలరావు పాత్రలను పోషిస్తున్నారు.

బాలమురుగన్ కథ, పద్మావతీ గంగాధరరావు మాటలు, ఆత్రేయ, వేటూరి సుందరరామ్మూర్తి పాటలు, పి. భాస్కరరావు ఛాయ, చక్రవర్తి సంగీతం, జి. వి. సుబ్బారావు కళ, నరసింహారావు కూర్పు,

బి వెంకటరామయ్య, బి. సుబ్బారావు ప్రొడక్షన్ నిర్వహిస్తున్న యీ చిత్రం విజయా విడుదల.

సావాసగాళ్ళు విడుదల మరియు దిల్ దార్ (హిందీ సోగ్గాడు) ఔట్ డోర్ షూటింగ్ సందర్భంగా విజయవాడ హోటల్ మమతలో ఏర్పాటుచేసిన 'ఇష్టాగోష్ఠి' లో మాట్లాడుతున్న శ్రీ కాట్రగడ్డ నరసయ్య, జితేంద్ర, నజ్ నీనా, నిర్మాత రామానాయుడు, కృష్ణ.

సినిమా

దాన ధర్మాలు

సహజ వాతావరణంలో నిర్మించే చిత్రాలకు ప్రేక్షకులు యిస్తున్న ప్రోత్సాహాన్ని అనుసరించుకొని శ్రీ బాలాజీ శ్రీనివాస పిక్చర్స్ వారు "దాన ధర్మాలు" అనే కుటుంబ సమస్యలతో కూడిన చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహజత్వముతో వున్నదున్నట్లు అతి అందంగా, ముగ్ధమనోహరంగా చిత్రించాలని విజయవాడ పరిసర ప్రాంతాలను ఎన్నుకొని షూటింగ్ కార్యక్రమాలకు ఉపక్రమించారు. జనవరి ఇరవై నాలుగు ఉదయం ఆరు గంటలకు కనకదుర్గా గెస్టుహౌస్లో శాస్త్రోక్తముగా పూజ ప్రారంభించి మొదటి చిత్రీకరణ శ్రీ వెంకటేశ్వర స్వామిపై చిత్రీకరించారు మొదటిరోజున వల్లం నరసింహారావు, పుష్పకుమారి పాల్గొన్నపాట చిత్రీకరించారు.

ఎనికేపాడులో ఉన్న స్థిరచిత్ర వ్యాపారవేత్త అయిన మూర్తి అండ్ సన్స్ వారి బంగాళాలోను, కొండపల్లి పరిసర ప్రాంతాలలోను చిత్రీకరిస్తున్నారు. పూజకు ప్రముఖ నిర్మాత దర్శకుడు శ్రీ పి. బి రాజేంద్రప్రసాద్, ప్రముఖ ఛాయాగ్రాహక దర్శకుడు యస్. వెంకటరత్నం యమ్ యల్ ఏ శ్రీ కె. కోటయ్య, సర్దార్ అయిన వీరరాఘవరావు మారం శివరామకోటి, విజయవాడ పురప్రముఖులు, శ్రీ యోధిలాషులు చిన్న నిర్మాత, దర్శకుడు కొండిశెట్టి శ్రీ రాఘూరావుకు శుభాకాంక్షలు అందజేశారు.

షెడ్యూల్లో కొండిశెట్టి శ్రీ రామారావు, విజయలలిత, పుష్పకుమారి, వల్లం నరసింహారావు, కె. అమ్మాజీ, కె. చంద్రకళ, యమ్. ప్రమీల, కె. రత్నశ్రీ, జి. శ్రీమతి అరవిందబాబు, దాసరి గోవిందరావు యం. శ్రీనివాసరెడ్డి, యం. అరుణకుమార్ పాల్గొంటున్నారు. వీరుగాక యస్. వి. బ్రహ్మయ్య, యం, కరుణాకరరెడ్డి, యం. వి. రామారావు, యం. అనిల్ కుమార్, డాక్టర్ టి. వి. శరం, ఆర్. కోటేశ్వరరావు. పి.హెచ్. లక్ష్మణరావు కె. సూర్యనారాయణ, కె. నాగిరెడ్డి, సి లక్ష్మీనారాయణ, యస్. అబ్దుల్ సహాద్, ఆర్. హరి, వై. మోహన్, కె. విష్ణువర్ధన్ రాజు, యస్. టి. వి. ప్రసాద్, యస్. లక్ష్మీకుమారి, బేబీ ప్రేమ, బేబీ అముదా, యం ప్రకాష్ రావు, డి. గురుమూర్తి మొదలగువారు పాల్గొంటున్నారు.

సంగీతం మాష్టర్ వేణు, ఎడిటర్ సి హెచ్. వెంకటేశ్వరరావు, కెమెరా పి. బాబూరావు, సహదర్శకుడు డి. వి. తిలక్, కళ పి హెచ్. ప్రసాదరావు, మేకప్ డి యస్ పాండుడు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కె. యల్. యన్. శాస్త్రి పరిశ్రమలో అన్ని భాగాల్లోను నిపుణతగల్గి ఉత్తమదర్శకుల నిర్మాణ సారథ్యం వహించి మంచిపేరు గడించిన కొండిశెట్టి శ్రీ రామారావు కథ-స్క్రీన్ ప్లే, మాటలు, పాటలు, నిర్మాత, దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు.

"ఈనాటిబంధం - ఏనాటిదో"

పూలసెల్లర్ రత్తి రౌడీ రంగడిని ప్రేమించి మనసు యిచ్చింది రత్తిని పెండ్లాడి తన దాన్నిగా చేసుకోవాలని రంగడు ఆశించాడు కానీ రంగడు వడ్డీవ్యాపారి దయాసాగరం వలలో చిక్కి- అతడు ఆడించే నాటకంలో కీలుబొమ్మలాతయారై అతడు ఆడించినట్లల్లా ఆడి, చివరికి ఓ అందాలబొమ్మ సీతమెడలో తాళికట్టాడు.

దయాసాగరం కొవనరిక్కారానికి కట్టుబడిన రంగడు-తాళికట్టిన తన భార్యనుకూడా ముట్టుకోకుండా దూరందూరంగా తప్పుకుని తిరగసాగాడు పిచ్చివాడిలా.

అదను చూసి సీతను శంపాలని ప్రయత్నించిన దయాసాగరం కుయుక్తులు, ధనకాంక్షను పసిగట్టిన పిల్లిలాంటి రంగడు తన యజమానియైన దయాసాగరం మీదికి పులిలా ఎదురు తిరిగాడు:

తన ప్రియుడు రంగడు మరోదానితో కలిసివుండటం చూచిన రత్తి సహించలేక తెబ్బిలిలా రంగడిమీదికి విజృంభించింది.

కోళ్ళు అమ్ముకుని జీవించే కోళ్ళ వెంకయ్య కూతురు సీతను జమీందారి ఆస్తిని విల్లు ప్రకారం లాయరు అంపజేసిన సంగతి జమీందారిణికి, ఆమె తమ్ముడు ప్రసాద్కు తెలిసి ఉద్రేకంతో రెచ్చిపోయారు. పగబూనిన విషనాగుల్లా లాయర్ను, సీతను కాటు వేయాలని చూశారు:

ఇలా అనేక చిత్ర విచిత్ర మలుపులతో యీ చిత్ర కథ మలచబడింది, అనుక్షణం సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తుతూ, ఆహ్లాదపరుస్తూ పరుగులిడే సన్నివేశాల సృష్టితో రూపొందించబడిన రంగుల చిత్రం "ఈనాటి బంధం - ఏనాటిదో".

శ్రీ కె. ఎస్. ఆర్. దాసు దర్శకత్వంలో రంగుల్లో రమణీయంగా చిత్రీకరించబడిన ఈ చిత్రంలో కృష్ణ, బాలయ్య, అల్లురామలింగయ్య, నాగభూషణం, రావికొండలరావు సత్యేంద్రకుమార్, రాజారెడ్డి సాక్షిరంగారావు, జయప్రద, జయలక్ష్మి, పండరీబాయి, రాధాకుమారి ప్రభృతులు నటించారు. షూటింగు పూర్తయి, రీరికార్డింగ్ ముస్తాబుతో సిద్ధమవుతున్న ఈచిత్రాన్ని శ్రీఫిలింస్ వారు మార్చి మాసంలో విడుదల చేయమున్నారు. శ్రీ ఎం. బాలయ్య సమర్పించు ఈ చిత్రం అమృతా ఫిలింస్ పతాకం క్రింద నిర్మింపబడింది. నిర్మాతలు: అలవర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకటరావు, కథ బాలయ్య, మాటలు: అప్పలాచార్య, పాటలు: సి. నారాయణరెడ్డి, దేవులపల్లి, కొసరాజు; సంగీతం: ఎస్. రాజేశ్వరరావు, కెమెరా: ఎస్. ఎస్. లాల్, సహాయకార దర్శకత్వం: ఎం. రంగారావు, కూర్పు: వీరప్ప.

"తల్లి లేని పిల్ల" తో.... జయచిత్ర

చిత్ర సమీక్ష

తల్లిలేని పిల్ల

జంతువులను పెట్టి, వాటితో డీకొనగల 'హీరో'ను వెన్ను తట్టి వాళ్ళకు అందమైన హీరోయిన్లను జతపెట్టి. దానికి కాస్తంత సెంటిమెంటు కలియబెట్టి అదో ఆకర్షణగా చిత్రాలు తీసే దేవర్ ఓ పొగరుబోతు పోట్లగిత్తలాంటి అమ్మాయికి తల్లిలేని ఓ పిల్లతో బంధంవేసి కథ నడిపిన చిత్రం శ్రీ ఉమయాంబికై కంబైన్స్ "తల్లిలేని పిల్ల"

జయ భర్త జూదరి ఆ వ్యసనాల అందులో తగలేస్తున్నాడు - వాళ్ళకో చిరిపిమాటల చిన్నారి వుంది అమ్మంటే ఆ పిల్లకు ప్రాణం "ధర్మరాజు పెళ్ళాన్నే" పణంగా పెట్టిన జూదంలో ఆఫ్టార్ ఆస్తి పెడితే తప్పేంటని ఆ జయ భర్త అమూల్యాభిప్రాయం. అడ్డుపడిన జయను త్రోసివేశాడు. జయ చనిపోయింది. ఆ పసిపిల్ల తల్లిలేక తల్లడిల్లిపోతోంది తండ్రి డబ్బుతో వెళ్ళిపోయాడు. తాత దిక్కులేని స్థితిలో ఆ బిడ్డను బ్రతికించుకోటానికి ఆరాటపడుతున్నాడు.

రౌడీలు అయింట్లోకివచ్చారు. ఆ ముసలి వాణిబెదిరించారు అంతా కొన్నికొని వెళ్ళిచూశారు. ఆ పిల్లను ఒడిలో పెట్టుకుని ఓదార్చుకొంది తల్లి అందరూ ఆశ్చర్యపోయారు. రూపం జయదే. రౌడీలు వెనక్కి వెళ్ళారు విలం చెప్పి వెళ్ళబోయిన ఆమెను ప్రాధేయపడ్డారు ఆ పాప తాత. పొంచివున్న రౌడీలకు భయపడి ఆగింది ఆమె అసలుపేరు చిత్ర- పొగరుబోతు పోట్లగిత్త జమీందారు గారమ్మాయి.

విదేశాల్లో చదువుకొని, ఆ అలవాట్లురాగా పెంచుకొని తిరిగితన్ని, పొగరుబోతు పోట్లగిత్త కొమ్ములు విరిచిన ఓ మొనగాడిని ప్రేమించి- పెంచిన మేనమామను ఎదిరించి పారిపోయివచ్చి ఈ పిల్ల దగ్గర పడింది చీదరించుకుంది. చికాకు పడింది. వెళ్ళాలని ఆరాటపడింది. కానీ ఆమెలో తల్లిని చూస్తున్న ఆ పిల్ల అనురాగబంధం కట్టివేసింది. కదలలేకపోయింది. ప్రతిఫలంగా ఆ మొనగాడు ఆమె ప్రేమిబజ్జీ కరిచారు. రౌడీలు వెంటాడుతూనే వున్నారు. ఆ పిల్ల ఆమెను తల్లిగా చూసుకున్నా - ఆమె ప్రియుడు తండ్రిగా చూస్తుండా? లేదా? తల్లిలేని ఆ పిల్లకు తల్లిలేనిలోటు శాశ్వతంగా తీరుతుందా? ఏం జరుగుతుంది? చిత్రంచూస్తే - ఈ చిత్రంలో లారెల్, హార్డీల్లా కనిపించి, కవ్వించేన గేష్, అశోకన్ల మాటల్లో "మీరు ఏమైనా అంటారు? ఇంక ఏమైన చేస్తారు. వాళ్ళుమాత్రం గమ్మత్తుగానే నవ్విస్తారు.

పోట్లగిత్తకు - ఆ గిత్తలాంటి అమ్మాయికి ముకుతాడేసిన హీరోగా విజయకుమార్ ఇప్పుడిప్పుడే ఎద్దులతో పోరాడి సంతకన్నా గట్టిగానే అమ్మాయితో ప్రేమ కాగితాలకి కసరత్తు చేస్తుంది ఎందుకన్నో

ద్విపాత్రాభినయం చేసిన జయచిత్ర ఆ ఇప్పుడిప్పుడే వున్న విజయకుమార్ దగ్గర చురకత్తిలాగే దూసుకుపోయి నటిస్తుంది.

త్యాగరాజన్ దర్శకత్వంలో శంకర్ గణేశ్, సత్యం సంగీత సారధ్యంలో రాజశ్రీ మాటలు, పాటలలో ఆర్. ఎం. సుబ్రమణియన్ నిర్మించిన యీ యత్నాళ్ళ పందాలు పోట్లగిత్తతో పోరాటం ఆకర్షణీయంగా వున్న రంగుల చిత్రాన్ని ఆంధ్రలో విజయా వారు విడుదల చేశారు.

— వీరా.

"స్నేహం" లో రాజాకృష్ణ, సాయికుమార్

కళ్ళులేకపోయినా, కాళ్ళు కదలకపోయినా కష్టానికి విలువిచ్చే "స్నేహం"

గుడ్డివాడైన సీను, కుంటివాడైన కృష్ణ నేస్తాలు. కృష్ణకి చదువుకోవాలన్న కోరిక. అతన్ని చదివించాలని సీను కోరిక. ఒకాయన సాయం చేస్తాడన్న నమ్మకంతో కొండంత ఆశతో వెళ్ళారు. ఆయన ముష్టి వెధవలని బిచ్చం వేసినట్టు అయిదు రూపాయలు పడేశాడు. కృష్ణకి రోషం వచ్చింది. అయిదు రూపాయలు విసిరి కొట్టబోయాడు. అతని ఆవేశం గమనించిన సీను చెయ్యి పట్టుకుని ఆపేశాడు.

'కృష్ణా! వాళ్ళు పెద్దవాళ్ళు. మనలాగా ఎందరో వస్తారు డబ్బడుగుతారు. ఎందరికని యిస్తారు చెప్పు. కోపం ఆపేసి నవ్వవోయ్ అడిగితే అయి దిచ్చారు. పనిచేస్తే వస్తుంది. అంటూ 'పోనీరా పోనీరా పోతే పోనీ...రోయంది పొల్లు - మిగిలిందే చాలు...ఎంత ఏడిచ్చినా - ఎంత గుండె నొచ్చినా-నీరోవని ఉద్దేశం ఒకలాగే వుండాలి అని అనుకున్నది చెదిరిపోరాదని చెప్పాడు. ఇద్దరూ కలిసి చెయ్యగలిగిన పనులు చేసి డబ్బు సంపాయించటం మొదలుపెట్టారు. సీనుగా సాయి, కృష్ణగా రాజా నటించిన ఈ వర్ణ చిత్రానికి శ్రీ బాపు దర్శకుడు, శ్రీ ఇషాన్ ఆర్య కెమెరా, శ్రీ ఎమ్వీయల్ రచన. శ్రీ కె. వి. మహదేవ్ సంగీతం నిర్వహించారు. సాగరచిత్ర పతాకం క్రింద నిర్మాత శ్రీ వి. హెచ్. సీతారామరాజు నిర్మించిన ఈ 'స్నేహం' చిత్రం మార్చి మాసంలో విజయా వారి ద్వారా విడుదల కానున్నది నిర్మాత, నిర్వహణ: బి. పృథ్వీరాజ్.



"ఈనాటి బంధం ఏనాటిదో" లో కృష్ణ జయలక్ష్మి

పాప - చిలక

— శ్రీ దాట్ల రాజు —

నవ్వింది పాప
పువ్వును చూసికాదు
పాల బువ్వను చూసి కాదు
పచ్చ చిలుకను చూసి.
ఆడుకుంది పాప
అలుపు వచ్చేవరకు
పాడుకుంది పాప
పాట ఆగేవరకు
కమ్మని కలలతో
నిద్రపోయింది.
తెల్లవారింది
పంజరంలో రాచిల్క లేదు
ఏది నా చిలుకని వెర్రిగా
వెలికింది పాప.
చిలుక లేదు పలుకులేదు;
కన్నుల్లో కాంతి లేదు:
వెలికి వెలికి వేసారిన
పాపకు-అదిగో ఆ చివర్న!
"……………"
పచ్చని రెక్కలు
ఎంచక్కని ఎర్రముక్కు
ఏవి పాపా! ఏవి
ఎవరెత్తికెళ్ళారు? ఎవరు నీ
ఎదన చిచ్చు రగిల్చారు?
వెక్కెక్కి ఏడ్చింది పాప
వెర్రిగా పడివున్న 'చెలిమి'ని
చూసి

పాపకు తెలీదు
దాన్నెవరు చంపారో?
తెలిస్తే తపిస్తుంది
తపిస్తే కుటిల మార్గాలం
బ్రతుకు మరీ
దిగజారుతుంది.



చిన్నారి లోకం

నిర్వహణ గీతా సుబ్బారావ్

రష్యన్ జానపద కథ

రాజుగారు - పేదరైతు

పూర్వం రష్యాదేశాన్ని ఒక జారు చక్రవర్తి పరిపాలిస్తూ వుండేవాడు. ఆయనకు కథలంటే బోల్డుయిష్టం, కథలంటే చెవి కోసుకుంటాడు. ఎప్పుడూ కొత్త కథలు వినాలని తహతహ లాడుతూ వుండేవాడు. ఆస్థాన విదూషకులు తమకు తెలిసిన కథలన్నీ చెప్పేశారు ఇంక వాళ్ళదగ్గర కథలన్నీ అయిపోయాయి.

"ఇంతవరకూ నేను వినని కథ ఎవరైనా చెబితే వారికి నా కూతుర్ని యిచ్చి పెళ్ళిచేసి నా అర్ధరాజ్యం యిస్తాను" అని రాజుగారు చాటింపు వేయించాడు.

ఈ చాటింపు విని ఎంతో మంది రాజుగారికి కథలు చెప్పడానికి తయారయ్యారు. ఎన్నో వూళ్ళనుంచి దేశాలనుంచి వచ్చారు. కాని వాళ్ళు చెప్పబోయిన ప్రతి కథా రాజుగారువిన్నదే. ఏ కథ చెప్పబోయినా "ఆ కథ నాకు తెలుసు చెప్పక్కర్లేదు" అని రాజుగారు అరిచేవారు.

వచ్చిన వాళ్ళంతా తెల్లమొహాలు వేసుకుని వెళ్ళిపోయేవారు. అదేవూళ్ళో ఒక పేద రైతు నివసిస్తూ వుండేవాడు. వాడికి యిల్లు లేదు, ఎవరూ లేరు. ఏ చెట్టు కింద పడితే ఆ చెట్టు క్రింద నిద్రపోయేవాడు. అన్నం వున్నప్పుడు తినేవాడు. ఒకరోజు పూటకూళ్ళమ్మ యింటికి భోజనానికి వెళ్ళాడు.

'డబ్బుల్లేవు, భోజనంపెట్టు, తరువాత డబ్బులిస్తాను' అన్నాడు.

'హాయిగా రాజుగారి దగ్గరకువెళ్ళి మంచి కథలు ఎందుకు చెప్పకూడదు? బోల్డంత డబ్బు, అర్ధరాజ్యం, రాజకుమార్తె అన్నీ వస్తాయి" అంది పూటకూళ్ళమ్మ.

అవును. ఎందుకు చెప్పకూడదు? నాను ఎల్లాగూ రాజుగారికి అల్లుణ్ని కాబోను. కనీసం ఓ రెండు రోజులపాటు సుష్టుగా విందు భోజనాలు చేయ్యవచ్చు అనుకుని ఆ రైతు రాజుగారి కోటకు వెళ్ళాడు. భటులు ఆ రైతును రాజుగారి దగ్గిరకు తీసుకు వెళ్ళారు.

రాజుగారు రైతును చూసి ఎందుకు వచ్చావు అని అడిగారు. "మీకు ఒక కథ చెప్పడానికి వచ్చాను. ముందుగా నాకు తినడానికి, తాగడానికి ఏదైనా తెప్పించండి" అన్నాడు.

ఆ రైతు చింకి బట్టలు చూసి ఆహా నా కూతుర్ని పెళ్ళాడటానికి ఎలాంటివాడు వచ్చాడో అనుకున్నాడు రాజుగారు.

అయినా రైతు ఏం కథ చెప్తాడో వినాలని బాగా కుతూహలంగా వుంది రైతుకు కావలసినంత భోజనం, పిండి వంటలు తెప్పించాడు. రైతు కడుపు నిండా తిని త్రేవులు తేర్చిన తరువాత "ఇక యిప్పుడు కథ చెప్పు" అని రాజుగారు ఆజ్ఞాపించారు.

రైతు కథ యిలా ప్రారంభించాడు:

"కొన్నాళ్ళ క్రితం చనిపోయిన మా తండ్రి యీ దేశంలో అతిపెద్ద ధనికుల్లో ఒకడు. ఆయనకు దేవేంద్ర భవనం లాంటి ఇల్లు వుండేది. పావురాలు ఇంటి కప్పు మీదికి ఎగిరి నక్షత్రాలను ముక్కుతో పొడిచేవి మా భవనం చుట్టూ ఎంత పెద్ద తోట వుండేదంటే పక్షులు ఒకమూల నుండి మరో మూలకు ఒక రోజులో ఎగరలేక పోయేవి.

రాజుగారు, ఆస్థానంలోని యితర ఉద్యోగులు మాట్లాడకుండా రైతు చెప్పే కథ వింటున్నారు.

రైతు తన కథని అంతటితో ఆపేసి "ఇవాల్టికి యింతమటుకే, రేపు మళ్ళా వస్తాను, నాకు భోజనం పెట్టిన తరువాత మళ్ళా చెప్పటం మొదలు పెడతాను" అన్నాడు.

సరే మరునాటిరోజు రైతురాజుగారిదగ్గరకు వెళ్ళిందుభోజనంఆరగించిమళ్ళీకథచెప్పడం మొదలెట్టాడు: "మా భవనం పెరటిదొడ్డిలో ఒక ఎద్దు వుండేది, గొర్రెలకాసే ఇద్దరు కుర్రాళ్ళు యిద్దరూ ఆ ఎద్దు కొమ్ముల్లో తలొకదానిమీద కూచుని ఆడుకునేవాళ్ళు. పిల్లనగ్రోవి వూదేవాళ్ళు. కాని ఒకళ్ళమాట ఒకళ్ళకి వినపడేది కాదు. ఒకళ్ళ మొహం ఒకళ్ళకు కనపడేది కాదు, ఆ ఎద్దు అంత పెద్దది." అని చెప్పి "ఇవాల్టికి యింతమటుకే, మిగతాది రేపు చెపుతాను" అంటూ ఆ రైతు చిరునవ్వుతూ రాజుగారి వంటశాలకేసి నడిచాడు.

రాజుగారు తలపట్టుకొని దిగులుగా కూర్చున్నారు. "వీడు చెబుతున్న కథ నేనింత వరకు వినని మాట నిజమే కాని, వీడికి నా కూతురినిచ్చి ఎలా పెళ్ళిచేయమో? వీడ్ని ఎలా వదిలించుకోవాలో చెప్పండి" అని రాజుగారు ఆస్థాన పండితుల్ని అడిగారు

"మహా ప్రభూ, వాడు యింక ఏం చెప్పబోయినా, ఆ కథ ఎప్పుడో విన్నాను అనండి...... మేమంతా కూడా అవును, మేమూ విన్నాం అంటాం. కావాలంటే మీరు ఓ కాయితం మీద సంతకం పెట్టి యివ్వండి. మేమంతా కూడా సంతకాలు పెడతాం" అన్నారు.

సరే అంటే సరే అనుకున్నారు అంతా.

వీళ్ళంతా తనను తరిమేయడానికి ఏదో కూడ బలుక్కున్నారని రైతు పసిగట్టి ఎత్తుకు పైయెత్తు వేశాడు మరుసటి రోజు ఏమీ ఎరగనట్టుగా వచ్చి కథ ప్రారంభించాడు.

"మా తాతగారివద్ద ఒక గుర్రంవుండేది. అది మూడు రోజుల్లో భూమి చుట్టూతిరిగేది.

ఇంతలోనే రాజుగారు, యితరఉద్యోగులు కను సైగలు చేసుకున్నారు. అది చూడనట్టే నటిస్తూ, రైతు యిలా చెప్పసాగాడు

"మాయింట్లో భోషాణాలనిండా బంగారం, వెండివుండేవి. ఒకసారి మహారాజుగారు ఒక పెట్టెడు బంగారం మా దగ్గరనుంచి అరువు తీసుకున్నారు. ఇంతవరకూ యివ్వలేదు" అన్నాడు.

ఇంతలో రాజుగారు "అవును, అవును నాకు తెలుసు...నాకూ తెలుసు" అన్నారు.

"అవునవును...ఇది మేమూ విన్నాం... కావాలంటే సంతకం పెట్టిస్తాం" అంటూ వాళ్ళు ఒక కాయితంమీద సంతకాలుచేసి రైతు చేతిలో పెట్టారు.

"మీరంతా అవునని ఒప్పుకుని సంతకాలు కూడా పెట్టినప్పుడు, ఆ పెట్టెడు బంగారం వెంటనే యిప్పించండి మహారాజా: నేను వెళ్ళిపోతాను" అన్నాడు ఆ రైతు కొంటెగా.

అప్పటికిగాని, రాజుగారికి యితరులకి తాము చెప్పులో కాలు వేసిన సంగతి తెలియలేదు.

ఈ దొంగ వెధవ నన్ను భలే బోల్తా కొట్టించాడే అనుకుని యిచ్చిన మాట ప్రకారం రాజుగారు ఒక పెట్టెడు బంగారు నాణాలు ఆ రైతుకు యిచ్చారు.

ఆ బంగారంతో రైతు చీకూ చింతా లేకుండా హాయిగా కాలక్షేపంచేశాడు.

స్వేచ్ఛానువాదం: 'వసంత'

పాపలంటే

పాపలంటే పరమాత్ముని
ప్రతిరూపాలు
కన్నవారి కన్నులలో
మణిదీపాలు
పాపలంటే సప్తవర్ణ
సురచాపాలు
మురిపించును బ్రతుకులోని
పరితాపాలు
పాపలంటె ఉదయకాల
అరవిందాలు
మమతలున్న హృదయాలకు
మకరందాలు

— శ్రీ ఈదుపల్లి

'ఆర్థికసుస్థిరత సంరక్షణకై రాజకీయసుస్థిరత'

విజయవాడ, గుంటూరు సభలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 4

సాధించిన ఆర్థిక సుస్థిరతను సంరక్షించేందుకు రాజకీయ సుస్థిరత కావాలని, ఇందుకు తనకు తోడ్పడాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విజయవాడ, గుంటూరుల్లో పెద్దబహిరంగసభల్లో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితి ద్వారా బ్లాక్‌మార్కెట్ వాళ్లు, స్మగ్లర్లపై చర్య తీసుకున్నామని, ఇందువల్ల రు 900 కోట్లు విదేశాలకు తరలిపోకుండా నిలవగలిగామని అన్నారు

రాజకీయ సుస్థిరతను కేవలం కాంగ్రెసు మాత్రమే కల్పించగలదని ఆమె చెప్పుకున్నారు. ఈ రాజకీయ సుస్థిరతకు అంతరాయం కలిగించాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్నారు.

"ప్రతిపక్షాలు ఎంతో కాలంగా నన్ను పదవి నుండి తొలగించాలని ప్రయత్నించాయి. కాని సఫలం కాలేదు. ఇప్పుడు కలిసికట్టుగా వస్తున్నాయి అయితే వాటిస్వభావం, లక్ష్యం మారలేదు జనతాపార్టీ స్వభావం నార్తింజపండు లాంటిది. తోలు విప్పితే తొనలు వాటంతట అవే విడిపోతాయి.

జనతాపార్టీలోనికి మితవాద, అభివృద్ధి నిరోధక జనసంఘ్, వామపక్ష, ఉగ్రవాద మార్క్సిస్టుపార్టీ కలిసికట్టుగా వచ్చాయి అవి హింసకు అంకితమైనవి ప్రజాస్వామ్యంపై నమ్మకం వున్నదని చెప్పినా వాస్తవంగా వాటికి లేదు. జనతాపార్టీలోని యితర పార్టీలను, వృద్ధ నాయకులను అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు, ఉపయోగించుకొని ఆ తర్వాత వారిని బయటకు పంపాలని ఆ పార్టీ కార్యకర్తలు చెప్పుతున్నారు

"అత్యవసరపరిస్థితిని విధించక ముందు ప్రతిపక్షపార్టీలే దేశంలో అరాచకాన్ని సృష్టించాయి. ప్రజాస్వామ్యానికి హానికరంగా తయారయ్యాయి. అనాడు యివి ఎన్నికలు జరిగే వరకు ఆగకుండా ప్రభుత్వాన్ని తొలగించాలని ప్రయత్నించాయి. దేశ ఐక్యతను, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకొనవలసి వచ్చింది.

"ఈ ప్రతిపక్షాలకు దేశ అభివృద్ధిపై ఒక బ్లూ ప్రింట్‌గాని, ఒక స్పష్టమైన అవగాహనగాని లేదు ఈపార్టీలవ్యక్తిగత,నిరాధార, అబద్ధ ధోరణితో కూడిన విమర్శలు చేస్తున్నాయి. అస్థాయికి మేము దిగదలచలేదు

"అత్యవసర స్థితిలో అంతకుముందు ఎన్నో సంవత్సరాలలో సాధించలేని ఆర్థిక సుస్థిరత సాధించబడింది. పేదరికాన్ని తొలగించందే అసంతృప్తి తొలగిపోదు. ఆంధ్రప్రదేశ్‌లో బలహీన వర్గాలకై ఎంతో కృషి చేశాము. భూమిలేని 7 లక్షల మందికి భూములిచ్చాము. 6 లక్షల యిళ్ళ స్థలాలు ఇచ్చాం బలహీన వర్గాలవారికి రు 60 కోట్ల రుణాలు యిచ్చాం మైనారిటీల హక్కులను కాపాడుతున్నాం" అని ఆమె చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూవిజయవాడలో జనతా,మార్క్సిస్టు పార్టీలు ఒక్క సీటుపై రాజీకుదుర్చుకోలేనివారు అధికారంలోకి వస్తే ఏ విధంగా ఐక్యంగా వుండగలరని విమర్శించారు.

కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ యీ ఎన్నికలకు ఎంతో ప్రాముఖ్యత గలదన్నారు దేశ విదేశాలకుగల సంబంధాలను నిర్ణయించేదన్నారు. కొత్త తరకుల జనతాపార్టీపై మోజుపడకూడదని కోరారు.

కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రసంగిస్తూ "తన సంగతి ఎలావున్నా పైకి పోటీలసిన శ్రీ మురహరికి పదిఓట్లుఎక్కువ వేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని 42 సీట్లను తమ పార్టీ గెలవగలదన్న నమ్మకను పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కాదేపల్లి మునలయ్య ప్రకటించారు.

విజయవాడ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ కె. మురహరి ప్రసంగిస్తూ జనతాపార్టీ పుట్టగొడుగు లాంటిదని మార్క్సిస్టు పార్టీ మార్క్సిజం మరచిపోయిందని అన్నారు కమ్యూనిస్టుపార్టీ సందిగ్ధావస్థలో వున్నదని ఆరోపించారు.

మాజీ పార్లమెంటుసభ్యుడు శ్రీ కె. యల్. రావు శ్రీ మాగంటి అంకినీడు వేదిక నలంకరించారు. శ్రీ భాస్కరరావు ప్రధాని ప్రసంగాన్ని అనువదించారు.

గుంటూరులో

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, మార్చి 4

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో కలిసి కారులో మధ్యాహ్నం 3 గంటల 10 నిముషాలకు పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌కు అరుదెంచారు.

అంతకు ముందుగానే వచ్చిన కేంద్ర ప్రభుత్వ హోమ్ శాఖ మాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రాష్ట్ర ప్రభుత్వ రవాణాశాఖామాత్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రధానికి స్వాగతమిచ్చారు.

పోలీసు పెరేడ్ గ్రౌండ్, గుంటూరు ప్రకాశం జిల్లాల నుండి వచ్చిన ప్రజలతో కిటకిట లాడిపోయింది

వేదికపైన ప్రధాని శ్రీమతి గాంధీతో పాటు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కేంద్ర మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ కొత్త రఘురామయ్య రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య ఆసీనులయ్యారు.

వారితో పాటు తెనాలి నియోజక అభ్యర్థి శ్రీ మేడూరి నాగేశ్వరరావు బాపట్ల నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావులు కూడ వేదికపైన ఆసీనులైనవారిలో వున్నారు.

వివిధ ప్రాంతముల నుంచి వచ్చిన ప్రజలు మధ్యాహ్నం 1 గంట నుండే ప్రధాని రాకకు ఎర్రని ఎండలో వేచి వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభంలో ప్రసంగిస్తూ, మైనార్టీ వర్గాలవారు సన్నకారు, చిన్నకారు ప్రజలు దేశంలో సుస్థిర ప్రభుత్వాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన ఏర్పరచుటకు కాంగ్రెసుకు వోట్లు యిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వ హోం శాఖ మాత్యులు నరసరావుపేట నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగించుతూ 1971లో గ్రాండ్ అలయన్స్ పేరుతో వచ్చినపై పార్టీని ప్రజలు తిరస్కరించారని, తిరిగి వారే నేడు మారురూపంలో జనతాపార్టీ పేరుతో వచ్చారని, ప్రజలు వారిని తిరస్కరించాలి అని కోరారు.

గాలికబుర్లకు ప్రజలుతావివ్వరాదనిఅంటూ సోషలిజం సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన్ని, కాంగ్రెసు నాయకత్వాన్ని బలపరచాలని, అందుకు కాంగ్రెసును ఈ ఎన్నికలలో గెలిపించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

గుంటూరు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్త రఘురామయ్యగారిని ప్రజలు గెలిపించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా కోరారు

గుంటూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ, ఈ మధ్య కొన్ని దుష్ట శక్తులు, జనతాపార్టీ కాంగ్రెసుకు ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదని దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మరాదని అన్నారు.

ప్రజాస్వామ్య మనగడకు ప్రజలు కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ, తిరిగి శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాని కావడం తథ్యమని దృఢవిశ్వాసం ప్రకటించారు.

తెనాలి నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో పల్లెల్లో ప్రజలు కాంగ్రెసు విజయం తమ విజయంగా భావించి పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని, కాంగ్రెసు విజయం తథ్యమని అన్నారు.

బాపట్ల నియోజకఅభ్యర్థి శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుటకు సోషలిజం స్థాపించుటకు, వెనుకబడినవర్గాల రక్షణకు కాంగ్రెసు సంస్థ మనుగడ అవసరమని అంటూ, అందుకుగాను కాంగ్రెసు అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగిస్తూ సుస్థిర ప్రభుత్వం వుంటేనే ప్రగతిశీల పథకాలు అమలు జరుగుతాయని, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధికి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నిర్ణయాల అమలులో పొరపాట్ల దిద్దుబాటు

హైద్రాబాద్ సభలో ప్రధాని వెల్లడి

జనసంఘ్, ఆర్. ఎస్. ఎస్. పాత్రపై తీవ్ర విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 4

ప్రభుత్వం చేసిన నిర్ణయాలను అమలు జరపడంలోకొన్ని పొరపాట్లుజరిగివుండవచ్చు అమలు జరిపే కొంతమంది అధికార్లవల్ల లేక అధికారులలోకూడ కొందరు ప్రతిపక్షాలకు అనుకూలురై వుండటంవల్ల ఈ పొరపాట్లు జరిగివుండవచ్చునని శ్రీమతి ఇందిరా గాంధి నేటి సాయంత్రం, ఇక్కడ ఘోషామహల్ స్టేడియంలో జరిగిన పెద్ద ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

దీనితో రాష్ట్రంలో ఆమె ఒకరోజు పర్యటన ముగిసింది. మొత్తం ఆరు సభల్లో ప్రసంగించారు.

ప్రభుత్వ నిర్ణయాలు అమలు జరపవలసింది ముఖ్యమంత్రులు. మంత్రులు కాదు కదా, ఈ పని చెయ్యాల్సింది అధికారులు అయినందున, జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి మేము సిద్ధంగా వున్నామని శ్రీమతి గాంధీ ప్రకటించారు.

పొరపాట్లను మాత్రం, ప్రధాని తన 55 నిముషాల సుదీర్ఘప్రసంగంలో ఎక్కడా వుదహరించలేదు.

"నేను మీ ముందుకు ప్రధాన మంత్రిగా రాలేదు ప్రజా సేవకురాలిగా, నేను 'సేవిక'గా మీ సహోదరిగా మీ ముందు కొచ్చానని" శ్రీమతి గాంధీ తెలియచేస్తూ, ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తగా ఏర్పడిన జనతాపార్టీని శ్రీమతి గాంధీ తీవ్రంగా విమర్శిస్తూ. ఇందులో మా నుండి విడిపోయిన మిత్రులు, సోషలిస్టులు, బి. ఎల్. డి. పక్షాలు చేరినప్పటికీ, ముఖ్యపాత్రను జనసంఘం, ఆర్.ఎస్.ఎస్. నాయకులు నిర్వహిస్తున్నారని" వెల్లడించారు.

మహాత్మా గాంధీని హత్యచేసిన పార్టీ జనతాపార్టీలో విధానాలను రూపొందిస్తూంది. ఈ పార్టీ గాంధీ మార్గాన్ని అనుసరిస్తున్నామని చెప్పటాన్ని ఎలా నమ్మడమని ఆమె ప్రశ్నించారు.

గాంధీని ఎందుకు హత్య చెయ్యాల్సి వచ్చింది? వెనుకబడిన బలహీనవర్గాలవారిపట్ల గాంధీ అవలంబించిన విధానాలు సహించక హత్య చేసిన వీరి రాజ్యంలో వెనుకబడిన వర్గాలకు రక్షణ వుంటుందని చెప్పడం మోసపూరితమైన నిందలు తప్ప వాస్తవం లేదని శ్రీమతి గాంధి విమర్శించారు.

జనసంఘ్ పరిపాలనను మనము ఢిల్లీలో చవిచూశాము, కేరళ రాష్ట్రంలో బహుళ సంఖ్యలో ముస్లింలు, క్రిస్టియన్లు నివసిస్తున్నారు.కాని మతకల్లోలాలు సంభవించలేదు. జనసంఘ్ ఆర్. ఎస్. ఎస్. ఎక్కడ ఆఫీసును ప్రారంభిస్తే అక్కడ మత కల్లోలాలు సంభవిస్తాయని వెల్లడించారు.

భారత-సోవియట్ ఒప్పందం

తమ ప్రభుత్వం వస్తే భారత సోవియట్ ఒప్పందాన్ని రద్దు చేస్తామని జనతాపార్టీ నాయకులొకరు చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ పొరుగు దేశాలతో చివరికి అమెరికా, పాకిస్తాన్, చైనా లాంటి దేశాలతో కూడా స్నేహ సంబంధాలను పెంపొందించుకోడానికి ప్రయత్నిస్తున్న శాంతికాముకమైన మనదేశ విధానాలను కాదని, దేశంలోనే కాదు విదేశాలతో కూడా ఘర్షణలు పెట్టుకోవానికి జనతా పార్టీ తల పడుతుందని ప్రధాన మంత్రి హెచ్చరించారు.

పత్రికలలో వస్తున్న వార్తలను బట్టి జనతాపార్టీ నాయకులెవరూ ఎన్నికల ప్రణాళికల గూర్చి వివరిస్తున్నట్లులేదు వారి ప్రసంగాలు పూర్తిగా వ్యక్తులపై విమర్శలుగా కొనసాగుతున్నాయని శ్రీమతి ఇందిరాగాంధి వ్యాఖ్యానిస్తూ, కాంగ్రెసు పార్టీ హరిజన, వెనుకబడిన వర్గాల గూర్చి ఎన్నికల ప్రణాళికలో రూపొందించిన వివరాలను వెల్లడించారు

బాధ్యత ప్రతిపక్షాలకు లభించదు

ప్రతిపక్షాలు ఇప్పుడెంత గొప్పలు చెప్పుకొంటున్నప్పటికీ "బాధ్యత" తమ చేతిలోకి రాబోవడం లేదని వారికి తెలుసునని శ్రీమతి గాంధీ వక్కాణించారు.

తమ కార్యక్రమం అంటూ చెప్పకోడానికి ఏదీలేని జనతాపార్టీ నాయకులు కార్యకర్తలు దూషణలు, వదంతుల వ్యాప్తి చేస్తున్నారని . అన్నారు. వారేమి చెబుతున్నప్పటికీ "బాధ్యత" తమ చేతికి రాబోదంటని వారికి తెలుసునని ఆమె హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఎన్నికలలోప్రజాస్వామ్యం,నియంతృత్వాల మధ్య పోరాటంగా చిత్రీకరిస్తున్నారు. ప్రజాస్వామ్య మంటే ఏమిటి? లక్షలాది మంది ప్రజలు సేవకులుగా, అతి కొద్దిమంది శ్రీమంతులుగా కొనసాగటం ప్రజాస్వామ్యమవుతుందా, బానిసతనమే వుంటే ఎన్నికలను నిర్వహించే వారమా అని ఆమె ప్రశ్నించారు.

అత్యవసర పరిస్థితికి దారి తీసిన పరిస్థితులను ఆమెవివరిస్తూ సమ్మెలను, బంద్‌లను అరాచకాన్ని ప్రోత్సహించిన వారందరు అందుకుకారణమని శ్రీమతి గాంధీ అన్నారు.

జనతాపార్టీ కొత్త పార్టీ కాదు. రాత్రికి రాత్రి, అన్ని మార్పిపోయామని చెప్పే మాటల్లో వాస్తవం ఏ మాత్రం లేదు. కొందరు సర్వోదయులు కూడా యిందులో చేరారు. గాంధి సిద్ధాంతాలను నమ్మిన వీరికి గాంధీని హత్య చేసిన వారితో పొత్తెలా కుదిరిందని ఆమె ఆశ్చర్యాన్ని ప్రకటించారు

జనతాపార్టీ విధానాలని రూపొందిస్తున్న కాషాయ వస్త్రాల నాయకుల (జనసంఘ్, ఆర్. ఎస్. యస్.) గత చరిత్ర ప్రజలకు తెలియంది కాదు. నిషేధించబడిన ఆర్. యస్. యస్. పై నిషేధం తొలగింపుకు పూర్వం నాటి హోం మంత్రి సర్దార్ పటేల్ ముందు జాము సాంస్కృతిక సంస్థగా తప్ప, రాజకీయాల జోలికి పోమని వాగ్దానం చేశారు. కాని నేడు పలు పర్యాయాలు జనసంఘ్, ఆర్.ఎస్.ఎస్. ఒక్కటేనని జనసంఘ్ నాయకులు ప్రకటించిన ఘటనలు ప్రధాని ఉదహరించారు.

తనను 'ఫాసిస్టు' అని విమర్శిస్తున్న వారిని ప్రస్తావిస్తూ ఒకసారి కాంగ్రెస్‌నుండి తొలగించబడిన వ్యక్తి ఒకరు మహాత్మా గాంధీ ముందుకువచ్చి ఆయన్ని 'ఫాసిస్టువని' విమర్శించినప్పుడు "అదే అయి వుంటే నీ విక్కడ వుండేవాడివి కాదని" గాంధి చెప్పిన జవాబును ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

ప్రధాని ప్రసంగానికి ముందు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, జంట నగరాల కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ కె. ఎస్ నారాయణ, శ్రీ యం. యం. హాషిమ్ కూడా ప్రసంగించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాదేపల్లి మునలయ్య కూడా వేదికనలంకరించారు.

చండీఘర్‌లో ఎన్నికల ప్రచార సంరంభం

చండీఘర్, మార్చి 3

160 లక్షల ఓటర్లున్న చండీఘర్ కేంద్ర పాలితప్రాంత పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సంరంభం బాగా పుంజుకొంది. పంజాబ్, హర్యానాల సంయుక్త రాజధాని మాత్రమే కాకుండా అక్షరాస్యత శాతం ఎక్కువగా వున్న నగరం కూడా కావడంవల్ల యిక్కడ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు అద్భుతంగా కొనసాగుతున్నాయి.

ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి, శ్రీ సత్‌పాల్ కపూర్, జనతాపార్టీ అభ్యర్థి శ్రీ కృష్ణకాంత్‌లు యిరువురూ స్థానికులుకారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీమతి షీలా దీదీ మాత్రమే స్థానికురాలు, ఇక మిగిలిన రెండు వారాలలో కాంగ్రెస్ వ్యతిరేక గాలి ఏమీ మారకపోతే పోటీ ముఖ్యంగా శ్రీమతి షీలా దీదీ జనతా పార్టీ అభ్యర్థి మధ్య జరుగుతుంది.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సత్‌పాల్‌కపూర్ కూడా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన తన ప్రచారాన్ని ఎక్కువగా నగరం వెలుపలవున్న కొన్ని గ్రామాలలో, నగర శివార్లలో వున్న మురికివాడలలో కేంద్రీకరిస్తున్నారు. జనసంఘ్ కార్యకర్త అయిన జనతాపార్టీ ప్రచార కార్యకర్తలకు ఈ ప్రాంతాలలో ఎక్కువ పలుకుబడివుంది.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి షీలాదీదీకి గ్రామాలలో, పేదప్రజల కాలనీలలో పలుకుబడితో పాటుగా మధ్యతరగతి వుద్యోగులలో కూడా ఎక్కువ పలుకుబడివుంది. శ్రీమతి దీదీ ఎన్నికల ప్రచార యంత్రాంగానికి శాసనసభలో కమ్యూనిస్టు పక్ష కార్యదర్శి శ్రీ షంషేర్ సింగ్ జోష్ నాయకత్వం వహిస్తున్నారు.

ఈ నియోజకవర్గంలో గట్టి పోటీ నెదుర్కొంటున్న కాంగ్రెస్ అభ్యర్థి సత్‌పాల్ కపూర్‌కు మద్దతుగా బహిరంగసభలో ప్రసంగించడానికి పంజాబ్, హర్యానాల ముఖ్యమంత్రులు శ్రీ జైల్‌సింగ్, బి. డి. గుప్తాలకు యింతవరకూ సమయం దొరకలేదు

కాంగ్రెస్ సభలు యింతవరకూ సక్రమంగా జరగడం లేదు.

అత్యవసర పరిస్థితి కాలంలో "రాజ్యాంగేతర అధికార కేంద్రం" ద్వారా చేసిన తప్పులను బయట పెడుతున్న జనతాపార్టీ ప్రచారాన్ని ఎదుర్కొనడం శ్రీ సత్‌పాల్ కపూర్‌కు క్లిష్టతరంగా పరిణమించింది. కమ్యూనిస్టుపార్టీని విమర్శించడం ద్వారా తనకువున్న "ప్రగతిశీల భావాలను ఆయనే బయటపెట్టుకుంటున్నాడు అంతేకాక తన స్వంత నియోజకవర్గం పాటియాలాలో యిక్కడ కూడా తనకున్న రాజకీయ సంబంధాలను కోల్పోతున్నాడు. అయినప్పటికీ ఆయన గెలుస్తాడని కొన్ని ఆధారంలేని వాదనలున్నాయి. ఏదైనా ఎవరు గెలుస్తారన్నది నిర్ణయించాల్సింది ఓటర్లే.

కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ జనతాపార్టీలో చేరిక

అహ్మదాబాద్, మార్చి 4

గుజరాత్ శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు డాక్టర్ కంకాషాయ యం పటేల్ నిన్న కాంగ్రెసునుండి వైదొలగి జనతా పార్టీలో చేరారు.

దీనితో 182 మందిసభ్యులుగల గుజరాత్ శాసనసభలో కాంగ్రెసు బలం 93 తగ్గింది.

పంజాబు మంత్రి కాంగ్రెసుకు రాజీనామా

చండీఘర్, మార్చి 4

పంజాబు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ గురుచరణ్‌సింగ్ బిహార్‌సింగ్‌వాలా నేడు మంత్రిమండలికి, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

తన సహచరులు, తాను ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరినట్లు యిక్కడ ఒక పత్రికా సమావేశంలో ఆయన ప్రకటించారు.

శ్రీ బిహార్‌సింగ్‌వాలా ఫరీద్‌కోట్ జిల్లాలోని బాగపురానా అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

పార్టీనుండి బహిష్కరణ

శ్రీ బిహార్‌సింగ్‌వాలాను కాంగ్రెసుపార్టీ నుండి ఆరు సంవత్సరాలపాటు బహిష్కరిస్తున్నట్లు పంజాబు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మొహిందర్‌సింగ్‌గిల్ నేడుప్రకటించారు.

పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన గంట తరువాత ఈ ప్రకటన వెలువడింది.

ప్రతిపక్షాల అల్లర్లు

శ్రీ ఓంమెహతా విమర్శ

చండీఘర్, మార్చి 4

ఎన్నికల సభలలో అల్లర్లు జరగవని ప్రధానమంత్రికి హామీయిచ్చిన ప్రతిపక్ష నాయకులు, ఎన్నికల సభల్లో అల్లర్లు చేయకుండా తమ అనుయాయులకు ప్రతిపక్ష నాయకులు విజ్ఞప్తి చేయగలరనే ఆశాభావాన్ని హోంశాఖసహాయ మంత్రి శ్రీ ఓమ్‌మెహతా వ్యక్తం చేశారు.

కాంగ్రెసుపార్టీ సభలలో అల్లరి జరిగిన వార్తలొస్తే నిరహారదీక్ష చేస్తానని జనతా పార్టీ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ చేసిన ప్రకటన పట్ల హర్షం ప్రకటిస్తూ "ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సభలలో గొడవలు చేస్తున్నాయనే విషయాన్ని ఇది అంగీకరించడమే"నని శ్రీ మెహతా చెప్పారు.

మార్చి 7న హైద్రాబాద్‌కు శ్రీ జగ్‌జీవన్‌రామ్ రాక

హైదరాబాద్, మార్చి 4

ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకుగాను ప్రజాస్వామ్య కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ మార్చి 7 వ తేదీ ఉదయం ఇక్కడకు రానున్నట్లు ఆపార్టీరాష్ట్ర శాఖప్రధానకార్యదర్శి నేడిక్కడ తెలియజేశారు

ఇక్కడి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తారు.

బహిరంగసభకు ముందు విద్యార్థి, యువజనుల సమావేశంలోనూ, పత్రికాగోష్ఠిలోనూ ప్రసంగిస్తారు,

రాష్ట్ర ప్రజాస్వామ్య కాంగ్రెసు ఆఫీసు బేరర్లతో కూడా ఆయన చర్చలు జరుపుతారు.

శ్రీ గిరిప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ 24 గ్రామాలలో సైకిల్ ర్యాలీ

ఇల్లెందు, మార్చి 4

ఖమ్మం పార్లమెంటరీ నియోజక వర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నల్లమల గిరి ప్రసాదరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇల్లెందులో 20 మంది యువజన సమాఖ్య కార్యకర్తలు ఈనెల 1వ తేదీన సైకిల్‌ర్యాలీ జరిపారు

"సైకిళ్ళపై 24 గ్రామాలలో పర్యటించి కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్, కంకికొడవలి గుర్తుకే మన ఓటు కమ్యూనిస్టు అభ్యర్థికే మన ఓటు మొదలైన నినాదాలతో ప్రచారం జరిపారు.

సైకిల్‌ర్యాలీ ప్రచారదళానికి ప్రతి గ్రామంలో ప్రజలు డప్పులు వాయిద్యాలతో ఎదురేగి స్వాగతం చెప్పి పూరేగింపులు జరిపారు. ముఖ్యంగా కొమ్ముగూడెం, గాదిపాడు, కారెపల్లిలలో ప్రజలు ఆదరంగా స్వాగతం చెప్పి సైకిల్‌ర్యాలీ దళంతో కలిసి పూరేగింపులో పాల్గొన్నారు.

కారెపల్లిలో పూరేగింపు అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో శ్రీ కొండపల్లి గోపాలరావు, రాఘవరావు ప్రసంగించారు.

సైకిల్‌ర్యాలీకి శ్రీ ఎట్టి అక్కయ్య, రెడ్డి మల్లికుమార్; పోతుల పాపయ్యలు నాయకత్వం వహించారు.

ఈనెల 2 వ తేదీన ఇల్లెందు యువజన సమాఖ్య అధ్వర్యాన మరో 10 మంది కార్యకర్తలు సైకిల్ ర్యాలీ ద్వారా రొంపేడు, మామిడిగూడెం, ఇల్లెందులపాడు [illegible] కాలనీ, గాంధీనగర్, హరిజన బస్తీ తదితర గ్రామాలు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సైకిల్ ర్యాలీకి శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ కె. రామచందర్, జమీర్ నాయకత్వం వహించారు.

వాగ్దానాల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

తిరువూరు సభలో శ్రీ వేములపల్లి విమర్శ

జనతాపార్టీ అభివృద్ధి నిరోధక విధానాల ఖండన

తిరువూరు, మార్చి 4

ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను అమలు చేయుటంలో కాంగ్రెసు పార్టి విఫలమైందని శాసనసభ కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ విశదంగా విమర్శించారు రానున్న లోకసభ ఎన్నికలు దేశ భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయని, నూతన లోకసభలో కమ్యూనిస్టు, ప్రజాతంత్ర శక్తులు విస్తృత ప్రాతినిధ్యంపొందే విధంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న శ్రీ దాసరి నాగభూషణరావునుగెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 3 వ తేదీన గంపలగూడెం. తిరువూరులలో జరిగిన ఎన్నికల సభలలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా విజ్ఞప్తి చేశారు.

గంపలగూడెంలో జరిగిన బహిరంగసభకు శ్రీ మాకినేని గోపాలరావు అధ్యక్షత వహించారు. సభకు ఊటుకూరు, పెనుగొలను, దుందిరాలపోగు గ్రామాలనుండి అధిక సంఖ్యలో ప్రజలు దళ ప్రచారంచేస్తూ నినాదాలతో సభకు హాజరయ్యారు.

తిరువూరులో జరిగిన బహిరంగ సభకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మంకెన వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

పై బహిరంగసభల్లో శ్రీ కృష్ణ ప్రసంగిస్తూ ఇవాళ మితవాద, మతవాద శక్తులన్నీ సోషలిజం అనేస్తున్నారు. ఒకప్పుడు ఈ వర్గాలు సోషలిజ మన్నందుకు పండిట్ నెహ్రూను దుమ్మెత్తి పోశారని అన్నారు.సోషలిజమంటే నిర్వచనం ఏమిటని, వీరిని అడిగితే సమాధానం ఇవ్వరు.

భూస్వాముల కొమ్ము కాసేవారు గుత్త కోటీశ్వరులను కొలిచేవారు, విదేశీ శక్తులకు అంతర్గతంగా ప్రకటించే వారికి ఓటు ఇవ్వడం అంటే చివరకు దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వారెవరు వుంటారని అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన నిర్విరామ పోరాటాల ఫలితంగానే బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూసంస్కరణల అమలు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. ఈ చర్యలను శ్రీ మొరార్జీ దేశాయ్ వ్యతిరేకించారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మితవాద, మతవాద శక్తులు ప్రారంభించిన విచ్ఛిన్నకర వుద్యమాలను కమ్యూనిస్టుపార్టీ, యితర ప్రజాతంత్రశక్తులు ఐక్యంగా ప్రతిఘటించి ఓడించింది ఆయన వివరించారు.

సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో ఆనాటి ముఖ్యమంత్రిగావున్న మొరార్జీ ప్రజానీకాన్ని ఊచకోత కోశారు. ఇవాళ ఆ మొరార్జీ దేశాయ్ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని పాలికేక పెడితే మార్క్సిస్టులు జిందాబాద్ అంటున్నారు.

పీలూమోడీ కాను సి. ఐ. ఎ. ఏజంటునని మెడలో అట్టకట్టుకుని పార్లమెంటులోకి వచ్చి పార్లమెంటు గౌరవాన్ని మంటగలిపితే ఆ నాయకుడితో పొత్తుకు ఈ మార్క్సిస్టులు తహ తహ లాడుతున్నారు.

రానున్న ఎన్నికల అనంతరం ఏర్పడే నూతన లోకసభ అత్యంత కీలక మైనదని అందుచేత రాష్ట్రానికి, దేశానికి విపత్కర పరిస్థితి యేర్పడితే నోరు మెదపకుండావుండే అభ్యర్థులను ఎన్నుకోకుండా శ్రీదాసరిలాంటి ప్రజానాయకుడిన్ని ఎన్నుకోవలసిందిగా ఆయన కోరారు.

మార్క్సిస్టు సోదరులకు విజ్ఞప్తి

"రాష్ట్రంలో మీకు బలమున్న స్థానాల్లో మా పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టలేదు. కమ్యూనిస్టుపార్టీకి బలమున్న స్థానాల్లో మీరు పోటీకి దిగారు సర్దుబాట్లకు తీవ్రమయిన ప్రయత్నంచేస్తే మూర్ఖంగా మీనాయకులు వ్యతిరేకించారు, ఆఖరు క్షణంలో మితవాద మతవాద శక్తులతో మిలాఖత్ అయి ఆ అభ్యర్థుల గెలుపుకు తోడ్పడుతున్నారు. ఈ దివాళాకోరు విధానాన్ని మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు జాగ్రత్తగా ఆలోచించాలని" విజ్ఞప్తి చేస్తున్నా నన్నారు.

దాసరి ప్రసంగం

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ దాసరి ప్రసంగిస్తూ యివాళ ప్రధానమంత్రి మొదలుకొని చోటా నాయకుడి వరకు కాంగ్రెస్‌కు సుస్థిరత చేకూర్చమని గగ్గోలు పెడుతున్నారు. 1969 గిరి ఎన్నికనాటికి ఇందిరా కాంగ్రెస్ మైనారిటీలో ఉంది. 1971 లో ప్రజానీకం అత్యంత మెజారిటీ చేకూర్చారు. ఆరేండ్లు గడిచింది. మరి దేశంలో పేదరికాన్ని రూపుమాపడానికి ఇందిరా గాంధీకి బలం చాలలేదా? ఎవరు అడ్డుచెప్పారు. కమ్యూనిస్టు పార్టీయా? లేక అత్యవసర పరిస్థితి పేరుతో యిన్నాళ్ళు జైల్లో బంధింపబడ్డవారా? ఇది కాస్త జాగ్రత్తగా పరిశీలించాలి" అని అన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని పార్లమెంటులో కాదు వీధుల్లో తేల్చుకుంటాం అని ప్రకటించిన జె. పి. వాజ్‌పాయ్, చరణ్‌సింగ్‌లు ఈ నాడు ప్రజాస్వామ్యం కావాలా? నియంతృత్వం కావాలా? అని గావుకేకలు పెడుతున్నారు.

ఇవాళ విజయవాడసీటులో పోటీ "మేము గెలవాలని కాదు, కమ్యూనిస్టుపార్టీ గెలుపును ఎదుర్కొనడం కోసమే"నని"మార్క్సిస్టుపార్టీ నాయకులు చెపుతున్నారు. ఈ వైఖరి ఎవరికి తోడ్పడుతుందో మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు గుర్తించాలని కోరుతున్నాను.

తమ ఓటును సద్వినియోగ పరచుకోవాలని, కమ్యూనిస్టు పార్టీకి తమ ఓటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

సభానంతరం బోడేపూడి భాగవతార్ గారిచే రాజకీయ హరికథ చెప్పబడింది.

కూనపరాజు పర్వలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల కార్యాలయం

తిరువూరు, మార్చి 4

విజయవాడ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ దాసరి నాగభూషణరావు విజయానికి పని చేసేందుకు తిరువూరు తాలూకా కూనపరాజు పర్వ గ్రామంలో ఎన్నికల కార్యాలయం ప్రారంభించబడింది.

గ్రామ వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ గురజాల బాలకోటయ్య ఎర్రజెండా నెగురవేశారు.

గ్రామ కమ్యూనిస్టు నాయకులు. సర్పంచ్ శ్రీ పూల వెంకయ్య కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు.

సోవియట్‌చే చరిత్ర శిలల బహూకరణ

మాస్కో మార్చి

గత ఆగస్టులో లూనా.24 సేకరించిన చరిత్ర శిలలో కొన్నింటిని సోవియట్ యూనియన్ అకాడమీఆఫ్ సైన్సెస్ భారత్‌కు బహూమతిగా యిచ్చింది.

వీటిని అహ్మదాబాద్. బొంబాయి, కాన్పూర్‌లలోని ప్రయోగశాలలలో పరీక్షలు జరుపుతారు.

అలాగే భారత్‌లో లభించిన ఉల్కా నమూనాను భారత్ సోవియట్‌కు అధ్యయనానికై బహూకరించింది.

ఏజెంట్లు కావలెను
1978 బొమ్మల క్యాలెండర్లకు అర్డ
బుక్ చేయుటకు పెద్దఅర్డరు ఎక్కువకమిష
ఉచిత వివరాలకు వ్రాయండి :
LAKSHMI FINE PRINTE
P. B. 281 – SIVAKASI



హస్తప్రయోగం,అంగము
చిన్నదై అనసర కాలమునం
అసంతృప్తి,శుక్లనష్టము,
నపుంసకత్వము,హెర్నియ
చర్మవ్యాధులు,పోస్టుద్వారా
కూడా వైద్యంచేయబడును.
వరిబీజము(బుడ్డ),మూత్రవ్యాధులు ఆపరేష
లేకుండ.రండి.
డా॥ దేవర, షాప్ 551,
[illegible]
[illegible] మద్రాసు-17.

త్వరపడండి - సభ్యత్వం పరిమితం
ఈ అద్భుతావకాశం కోల్పోవకండి
నేడే మా బాలాజీ గ్రూప్‌లో చేరండి

రు. 23/- మొదటినెల రు 19/- వంతున తరువాత 21 నెలలు రు.10/- 23వ నెలలోను చెల్లించండి మీ మొత్తం పెట్టుబడి రు. 432/-. మీరు అంతాఒకసారే స్పెషల్‌బోనసు రు 30/- మినహాయించుకొని పంపవచ్చు.

మా బహుమతులు
ఒక బహుమతి రు. 2,00 000 – రెండు బహుమతులు రు. 1,00 000
ఒక బహుమతి రు. 50 000 – రెండు బహుమతులు రు. 25,000
రెండు బహుమతులు రు. 18,000 – ఇతర్వా రు. 61,000
అంతకు మించిన బహుమతులు.



పై ఫోటోలో కొందరు విజేతలను చూడవచ్చు.
ఇంకా ఇతర వివరాలకు, ఉచిత వివరాలకు
ఆంధ్రాబ్యాంకు, ఏ బ్రాంచినైనా లేదా ఏ ఏజెంట్లనైనా లేదా

గుజరాత్ సేవింగ్స్
(ఏ. పి.) విజయవాడ ప్రాంతం బ్రాంచీలు :
★ మెయిన్: కోటవారిబిల్డింగ్. బీసెంట్‌రోడ్డు.
గాంధీనగర్, విజయవాడ-3. ఫోన్: 72152
బ్రాంచీలు :
★45.22 5, స్టేషన్‌రోడ్, విశాఖపట్నం-530004 ★ డాక్టర్ సుబేదార్స్ క్లినిక్‌పైన గాంధీచౌక్, నిజామాబాద్ ★ 3-8-27, షాదనగర్. మహబూబ్‌నగర్. ★ 1-6-51, మార్కెట్‌రోడ్డు, క్లాక్‌టవర్ దగ్గర, జగిత్యాల్, కరీంనగర్ జిల్లా. ★ అనంత్ లాడ్జిబిల్డింగ్స్, హనుమకొండ చౌరాస్తా, వరంగల్ జిల్లా. ★ గుజరాత్ సేవింగ్స్ (మేడపైన) పెంటా రామచంద్రరావు బిల్డింగ్, మెయిన్‌రోడ్, కాకినాడ (తూ.గో. జిల్లా).

ఏజన్సీలు : జయప్రద ఏజన్సీ, మెయిన్‌రోడ్, రాజమండ్రి 3. ★ మెసర్స్ దయాళ్ అండ్‌కో., ఏలూరు. ★ మెసర్స్ చక్రవర్తి, అర్. టి. సి బస్సుడిపో వెనక, ఖమ్మం. ★ భవానీ ట్రేడర్స్, ట్రంకు రోడ్, నెల్లూరు. ★ గుజరాత్ సేవింగ్, శ్రీ వెంకటేశ్వరా లాడ్జి, ట్రంక్‌రోడ్, కడప. ★ గుజరాత్ సేవింగ్స్ కన్యకాపరమేశ్వరి గుడిఎదుట, అజాద్ రోడ్, మచిలీపట్నం. ★ శ్రీ పి. వి. సుబ్బారావు, న్యూబిల్డింగ్స్, బాగలమ్మరి కర్నూలుజిల్లా. ★ నింవిహార్ లాడ్జి, కడప. ★ మెస్సర్స్ రవి ఏజన్సీస్ హోటల్ కిన్నెరఎదుట, ఖమ్మం. ★ శ్రీ కె. వి. రామాచారి, తాతగుడి సెంటర్ వద్ద, భద్రాచలం. ఖమ్మం జిల్లా ఎ.పి. ★ శ్రీ డి. వి. రమణ గోపాలపురం పోస్టు. కేరాఫ్ వై. రామచంద్రరావు, మోహన్‌నగర్, మిర్యాలగూడ ★ శ్రీ వి. తవుడు కేరాఫ్ కో-ఆపరేటివ్ వీవర్స్ కాలనీ పలాస, శ్రీకాకుళం జిల్లా, ఎ. పి. ★ శ్రీ జి. వి. రాఘవులు, పాలకొల్లు పోస్టు. ★ గుజరాత్ సేవింగ్స్, అంజుమన్ బిల్డింగ్, లాలాపేట, గుంటూరు. ★ శ్రీ డి. వెంకటేశ్వరరావు,టి ఎస్. ఏజన్సీ ఆఫీసు కంకరగుంటపోస్టు గుంటూరుజిల్లా. ఎ.పి. ★ రంగా నరసయ్య, అర్.టి.సి. బుక్‌స్టాల్ మిర్యాలగూడ పోస్టు. ★ ఎం. ఏ. వహీద్, కేరాఫ్ ఎం. ఏ. గని, ఎడ్వొకేట్స్ మిర్యాలగూడ పి.ఒ. ★ మెస్సర్స్ గుజరాత్ ఏజన్సీస్, యం. కొండారెడ్డి కాలేజీరోడ్, అర్ టి.పి. బస్‌స్టాండు ఎదుట, అనంతపూర్. ★ మెస్సర్స్ సారథి ఎంటర్ ప్రైజెస్, సుభాష్‌రోడ్, అనంతపూర్. ★ డాక్టర్ రెడిమో, బ్రాహ్మణ వీధి, పత్తికొండ పోస్టు. ★ శ్రీ గద్దం నారయ్య సన్ అఫ్ భోగేశ్వరరావు. లేళ్ళ పోస్టు. బీమవరం తాలూకా. ★ శ్రీ పల్లూరి రామారావు. అల్లాల్ క్యాంపు. సింధనూర్ తాలూకా. రాయచూరి జిల్లా. ★ శ్రీ పి సాంబశివరెడ్డి, పాలూరు పోస్టు, కడప జిల్లా. ★ శ్రీ జి.కాంతారావు, 4/142. 3వ రోడ్. అనంతపూర్. ★ శ్రీ వి. సూర్యనారాయణమూర్తి, జీవితభీమా ఏజంటు, భీమవరం, పశ్చి గో. జిల్లా.

అంతర్ ఏజంట్లు : [1] బి. వాసుదేవరావు స్టేషన్‌రోడ్, అన్నపూర్ణ కేఫ్ వరంగల్. [2] కె అర్. ప్రసాదరావు, తండ్రి కె అర్. నాయుడు, మహబూబ్‌నగర్. [3] ఏ. వెంకటరెడ్డి, మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్. [4] కె. నరసింహులు, పందోలు బీడీ ఏజంటు సుత్తుగడ్డ మహబూబ్‌నగర్.

హెచ్.ఒ. : 518, కల్బాదేవిరోడ్. బొంబాయి-400002.
టెలిఫోన్లు : 310005, 310533.

ఇండియా అంతటా బ్రాంచీలు గలవు.



ఉత్తర ఐర్లాండ్ మాజీ ప్రధాని మృతి

బెల్‌ఫాస్టు, మార్చి 4

ఉత్తర ఐర్‌లాండ్ మాజీ ప్రధాని లార్డ్ ఫాక్‌నర్ నిన్న గుర్రపుస్వారీలో కిందపడి మరణించారు.

దేశంలో దారుణ రక్తపాతం జరిగిన కాలంలో ఆయన ప్రధానిగా ఉన్నారు. గత ఏడాది రిటైర్ అయ్యారు రిపబ్లికన్ ఉద్యమాన్ని అణచివేయడానికి ఆయన నిర్దమనశాసనాలు చేశారు

స్త్రీకి భర్తని మించిన దైవం... బిడ్డను మించిన సంపద...లేవు! అని ఋజువు చేసిన ఒక ఇల్లాలిగాథ!
లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్
చక్రధారి
కలర్
పూర్ణా రిలీజ్

బార్‌లో ఉధృత ప్రచారం

బార్ (బీహార్) మార్చి 5

పాట్నా జిల్లా రెండు సబ్ డివిజన్‌లలో ఒకటైన బార్‌లో ఎన్నికల ప్రచారం ఊపు అందుకుంటోంది

పాట్నాకు 65 కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ నియోజకవర్గం ప్రధానంగా గ్రామీణ ప్రాంతం. పెద్దగా ఎవరికీ తెలియని ది. 1971 లో సిండికేట్ నాయకురాలు తారకేశ్వరీసిన్హాను యువజన కాంగ్రెస్ నాయకుడు ముఖాముఖి పోటీలో ఓడించినపుడు బార్ పేరు వార్తలకెక్కింది.

కేంద్ర సమాచార ప్రసారశాఖ డిప్యూటీ మంత్రి ప్రస్తుతం పోటీ చేస్తున్నారు. ఆయన ఎదుర్కొంటున్న పదిమంది అభ్యర్థులలో ప్రధానమైనవారు జనతా అభ్యర్థి శ్రీ శ్యామ సుందరగుప్తా ఆయన కలకత్తా మాజీ మేయర్.

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 6 908 79 నగర నాగరికం ప్రభావంలేని ఈ గ్రామీణ ఓటర్లలో ప్రధానంగా మధ్య తరగతుల ఆధిపత్యం ఉంది వారు కుర్మీలు యాదవులు, రాజపుత్రులు, భూమిహార్‌లు, హరిజనులు.

వెనకబడిన తరగతులవారైన కుర్మీ ఓటర్ల సంఖ్య 1 30 లక్షలు. 90 వేల రాజపుత్రుల ఓట్లు 75 వేల భూమిహారులఓట్లు ఉన్నాయి.

నియోజకవర్గంలోని 9 బ్లాకులలో 7 లక్షల ప్రజానీకానికి ప్రచారం చేయగల కాంగ్రెస్ ఎన్నికల కమిటీలను బ్లాకులవారీ ఏర్పరచారని సమాచార కథనం. కాంగ్రెస్ ప్రచారకుల ఎన్నికల సభ జనతా అభ్యర్థి గ్రామంలోనే జరగగా పదివేలమంది హాజరయ్యారని కాంగ్రెస్ ప్రతినిధి చెప్పారు.

స్వచ్ఛందంగానే కుటుంబ నియంత్రణ

శ్రీ త్రిపాఠి ప్రకటన

లక్నో, మార్చి 4

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని నిర్బంధ పద్ధతుల ద్వారా అమలుజరపమని కేంద్ర ప్రభుత్వం గాని లేదా ఏ రాష్ట్ర ప్రభుత్వంగాని ఎన్నడూ అధికారులను ఆదేశించలేదని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్న యిక్కడ చెప్పారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమం ఎల్లప్పుడు స్వచ్ఛందంగానే అమలు జరుపబడిందని, భవిష్యత్తులో కూడా అలాగే జరుగుతుందని యిక్కడ ఒక పత్రికా గోష్టిలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

కాంగ్రెస్‌పై ప్రతిపక్షాలు అనేక పుకార్లు వ్యాప్తిచేస్తున్నాయి. రాజకీయ విజ్ఞత గలిగిన ప్రజలు కాంగ్రెస్ మాత్రమే సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగలదన్న విషయాన్ని అర్థం చేసుకోగలరనన్నారు.

పరశురామనాయుడు జనతాపార్టీలో చేరిక

హైదరాబాద్, మార్చి 5

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రోగ్రెసివ్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ చీకటి పరశురామానాయుడు జనతాపార్టీలో చేరినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు

శాసనసభలో జనతా పార్టీ సభ్యునిగా స్థానాన్ని కేటాయించాలనికోరుతూ స్పీకర్‌కు ఒక లేఖ వ్రాశారు.

శాసనసభలో ప్రోగ్రెసివ్ డెమొక్రాట్స్ గ్రూపు రద్దుఅవుతుందని అయన ప్రకటించారు. జనతాపార్టీలో చేరినట్టు తెలుపుతూ స్పీకర్‌కు వ్రాసిన లేఖను అయన నిన్న యిక్కడ విడుదల చేశారు

కాంగ్రెస్ ఎం ఎల్.ఎ.లకు జైల్‌సింగ్ బెదిరింపు

చండీఘర్, మార్చి 5

పంజాబ్‌లో లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయిన నియోజకవర్గాలలోని కాంగ్రెసు శాసన సభ్యులకు వచ్చే శాసనసభఎన్నికలలో పార్టీ టిక్కెట్లు తిరస్కరించ వచ్చని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ నిన్న యిక్కడ చెప్పారు.

ఒక పత్రికా గోష్టిలో మాట్లాడుతూ ఈ నియోజకవర్గాల నుండి కాంగ్రెసు శాసన సభ్యులు విజయం సాధించగలిగినప్పుడులోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఎందుకు గెలవరు అని ఆయన ప్రశ్నించారు.

రేడియో

సోమవారం . మార్చి 7
శక 1898 .•. ఫాల్గుణ 16

హైదరాబాద్-ఏ

ప్రసారము I

6.00 వందేమాతరం, 6 55 హైదరాబాదు జిల్లా సమాచార లేఖ: 7.15 చైతన్యరథం: 7 30 చిత్రసీమ: 9.00 ప్రసారసమాప్తి.

ప్రసారము II

11 45 ఉన్నత పాఠశాలలకు: 12 05 ప్రాథమిక పాఠశాలలకు 12 20 హిందీ పాఠం: 1.00 చిత్రసీమ: 2 10 ఉన్నత పాఠశాలలకు: 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 ఎస్. మీనాక్షి: వయొలిన్ 8 00 మళ్లీ పందాం: 9 30 దోమాడ చిట్టి అబ్బాయి నాదస్వరం: 10 30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం. 6 55 జిల్లా సమాచార లేఖ: 7 15 చైతన్య రథం; 7 30 సంగీత శిక్షణ ([illegible]) 8 30 ఎ. సునందాశాస్త్రి గానం: 9 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11 45 ఉన్నత పాఠశాలలకు: 1-00 హిందీ పాఠం: 2 00 ఉన్నత పాఠశాలలకు 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 15 యువవాణి 6 30 బుర్రకథ: 8.15 [illegible]: 9 30 దోమాడ చిట్టి అబ్బాయి నాదస్వరం: 10 30 ప్రసార సమాప్తి.

అందరికి గిలిగింతలుపెట్టే పాటలు!....
'తొక్కుడు బండబ్బీ!
ఓలబ్బరు బండబ్బీ!
చక్రాల్లో గాలుందా...
పట్టి చూడు!
బెల్లు చక్కంగా
మోగుతుందా.....
కొట్టి చూడు!'
చూడండి!
విజయసురేష్ కంబైన్స్
సావాసగాళ్లు
ఫ్యూజికలర్
దర్శకత్వం బోయిన సుబ్బారావు
నిర్మాత డి.రామానాయుడు
నవయుగ



తూర్పు గోదావరి : భాస్కర మోటాం ట్రేడింగ్ & ఫైనాన్స్ కార్పొరేషన్, కాకినాడ. ★ పశ్చిమ గోదావరి : లక్ష్మీ & ఫణి ఫిలింస్, నర్సాపూర్. ★ నెల్లూరు : T V S ఫిలింస్, నెల్లూరు. ★ సీడెడ్ : సురేష్ ఫిలిం ఎక్స్ఛేంజ్, గుంతకల్. ★ నైజాం : పి.ఎస్.ఆర్. పిక్చర్స్, సికింద్రాబాదు.
మైసూర్ : అజంతా మూవీస్, బెంగుళూరు. ★ ఒరిస్సా : శ్రీరామా ఫిలింస్, బరంపురం. — వివరములకు : P. S. R. పిక్చర్స్, 7 వలోని రోడ్, టి.నగర్, మద్రాసు-17. — ఫోన్ : 444233.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : ఏ. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R.No. 311/57